


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

సంపుటి 18 | సంచిక 272

బుధవారం | 23 జూలై 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ పక్షం చతుర్దశి రా.2.30 వరకు, ఆరుద్ర సా.6.38 వరకు వర్జ్యం లేదు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.37 నుంచి 12.29 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



- ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు
- అమెరికా టారిఫ్‌ల ఒత్తిడి
- 13 పాయింట్ల తగ్గిన సెన్సెక్స్
- 29 పాయింట్లు క్షీణించిన నిఫ్టీ

6 లో

## భారత ఆర్థిక వ్యవస్థ అంతు చూస్తాం

- రష్యా చమురు కొనడంపై యూఎస్ సెనెటర్ ఆగ్రహం
- భారత్, చైనా, బ్రెజిల్‌లకు వార్నింగ్

వివరాలు-6లో



## నీతీశ్‌ను సాగనంపేందుకు కుట్ర

### రాష్ట్రీయ జనతాదళ్ ఆరోపణలు

బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్‌ను అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే మార్చేందుకు వీలుగా ధన్‌ఖడ్‌తో భాజపా రాజీనామా చేయించిందని ప్రతిపక్ష ఆర్జేడీ (రాష్ట్రీయజనతాదళ్) ఆరోపిచింది. నీతీశ్‌ను తప్పించి సొంత పార్టీ వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేయాలని భాజపా ఎదురు చూస్తోందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.



6 లో



6 లో

# ఉపరాష్ట్రపతి రాజీనామా

## ఆరోగ్య కారణాలతో నిర్ణయమని జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటన

## ధన్‌ఖడ్ రాజీనామాపై విపక్షాల అనుమానాలు

- రాజీనామా ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మరో రెండేళ్లు జగదీప్ ధన్‌ఖడ్ పదవీకాలం
- త్వరగా కోలుకోవాలంటూ ప్రధాని మోదీ ట్వీట్లు
- అభిశంసన ఎదుర్కొన్న మొదటి ఉపరాష్ట్రపతి
- రాజీనామాకు ముందు కీలక వ్యాఖ్యలు చేసిన ధన్‌ఖడ్
- అనారోగ్య కారణాలు నమ్మలేం అంటూ, రాజీనామా పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసిన కాంగ్రెస్
- పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజునే రాజీనామా వెనుక ఏదో జరిగిందని ఆగ్రహం

## నిరసనలతో దద్దరిల్లిన

# పార్లమెంట్

- నేటికి ఉభయ సభలు వాయిదా
- ఓటర్ల జాబితాను సవరణలపై విపక్షాల ఆందోళన
- చర్చకు సిద్ధమని అధికార పక్షం చెప్పినా నిరసన వదలని విపక్ష సభ్యులు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా రెండో రోజు కూడా ఎలాంటి చర్చలు జరగకుండా రద్దయిపోయాయి. బిహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితాను సవరించడం పై ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళనలు కొనసాగిస్తున్నాయి. లోక్‌సభలో,రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు.



6 లో

## దేశానికి ధన్‌ఖడ్ సేవలు ఎనలేనివి

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. తక్షణమే అమల్లోకి వస్తుందని రాజ్యసభలో ఘన్‌శ్యామ్ తివారీ ప్రకటన చేశారు. ఉపరాష్ట్రపతి రాజీనామాపై హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఏడాది కాలంలోనే రూ.110 కోట్లతో

# రోడ్ల నిర్మాణం

- అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ కూటమి ప్రభుత్వం
- స్కాముల వైసీపీ... చేసేవన్నీ దుష్ప్రచారాలే
- ప్రజల్లో చెడ్డ పేరుతో చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



2 లో

## మామిడి రైతులకు కేంద్ర, రాష్ట్ర

# ప్రభుత్వాలు అండ



3 లో

- క్వింటాకు రూ.1,490 ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- 50:50 నిష్పత్తిలో మద్దతు ధర చెల్లింపుకు కేంద్రం, ఏపీ ప్రభుత్వాలు నిర్ణయం
- నేరుగా రైతుల ఖాతాల్లో జమ కానున్న నగదు
- ఫలించిన సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు కృషి

## పంటల వివరాలపై సమగ్రంగా

# శాటిలైట్ సర్వే

- ల్యాండ్ రీసర్వే తర్వాత వ్యవసాయ రికార్డుల నవీకరణ
- 47 లక్షలకు పైగా అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల ఈకేవైసీ పూర్తి
- త్వరలో సాగునీటి సంఘాలతో నేరుగా వర్చువల్ సమావేశాలు
- యాప్ ద్వారా మత్స్యకారులకు సముద్ర మత్స్యసంపద వివరాలు
- వ్యవసాయం-అనుబంధ రంగాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- 4 గంటలకు పైగా లోతైన చర్చ - రైతులకు మేలు చేసేలా సూచనలు
- నీటి నిర్వహణపై జలవనరుల శాఖ అధికారులతోనూ సమీక్ష



3 లో

## అంతా ఇంతే!




నువ్వేం టెన్షన్ పడకు అది ప్రధాని విమానం కాదులే!

## తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్

# నిర్మాణానికి కమిటీ



2 లో

- ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో నిరంతరాయంగా అన్నప్రసాదాలు
- వెనుకబడిన ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణ వ్యయంరూ.10 నుండి 20 లక్షలకు పెంపు
- టీటీడీలో 142 కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వానికి సిఫారస్సు
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

## మానవ నిర్మిత మహా సాగరం

# అంతా అగమ్య గోచరం

- స్పిల్ వేకి పొంచి ఉన్న ముప్పు
- ప్రతి ఏటా పెరుగుతున్న వరద నీటితాకిడి
- శ్రీశైలం డ్యాం నుంచి వరద నీరు వచ్చే అవకాశం
- ఆగస్టులో సాగర్ డ్యాంకు పూర్తిస్థాయిలో వరద నీరు వచ్చే అవకాశం
- సాగర్ గేట్ల సామర్థ్యం 23 లక్షల క్యూసెక్కులే

మానవ నిర్మిత మహాసాగరంగా బాసిల్లుతున్న నాగార్జునసాగర్ స్పిల్ వే తరచూ వస్తున్న వరద నీటి తాకిడికి దెబ్బ తింటోందని సాగర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు అంచనా వేస్తున్నారు. సాగర్ గేట్ల సామర్థ్యం సుమారు 23 లక్షల క్యూసెక్కుల నీరు కాగా ఈ సామర్థ్యాన్ని మించి నీటి తాకిడి ప్రతి ఏటా సాగర్ గేట్లు ఎత్తినప్పుడు పెరుగుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



2 లో

# ఇంటింటికీ జనసేన

- రాష్ట్ర రాజకీయాల్లో కీలక సమీకరణలు
- పార్టీ నిర్మాణంపై పవన్ ఫోకస్
- జనసేన సిద్ధాంతాలను ఇంటింటికి తీసుకెళ్లాలి
- జనసేన నేతలకు కీలక దిశా నిర్దేశం చేయనున్న పవన్

రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. చాలా రోజుల తరువాత పార్టీ పైన పవన్ ఫోకస్ చేసారు. ఎన్నికల్లో 21 స్థానాలు గెలిచిన తరువాత పార్టీ ప్లీనరీ మినహా కీలక సమావేశాలు జరగలేదు. ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు పూర్తి కావటంతో క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై సర్వే నివేదికలు తెప్పించుకున్నారు. పరిస్థితి అర్థం చేసుకున్నారు.



2 లో



# తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గం

● అధ్యక్షులుగా కలిదిండి విశ్వనాథరాజు ● కార్యనిర్వాహక అధ్యక్షులుగా కాసాని వీరేష్ ముదిరాజ్ ● ప్రధాన కార్యదర్శిగా చంద్రహాస్ ఇప్పలపల్లి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గాన్ని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ రాంపప్రసాద్ ప్రకటించారు. అధ్యక్షులుగా కలిదిండి విశ్వనాథరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కాసాని వీరేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా విద్య వెంకట్, యోగేష్ ప్రభు, ప్రధాన కార్యదర్శిగా చంద్రహాస్ ఇప్పలపల్లి, సంయుక్త కార్యదర్శిగా మంకర రాజు (ప్రజ్ఞ రాజు), కోశాధికారిగా సుధీర్ కాలనాథభట్ల, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మధుసూదన రాజు, కార్యదర్శులుగా శైలజ మిత్ర, కార్యదర్శులు ఇందుకూరి సూర్యప్రభ, ఆముంచి నాగ పరిమళ, వనజ వేణి వరుకూరం, ప్రచార కార్యదర్శులుగా నల్లవెల్లి వెంకట సాయి, ప్రచార కార్యదర్శులుగా యులుసాని మోహన్ కుమార్, డాక్టర్ వి వి ఆర్ మూర్తి, కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, నారు (కార్టూనిస్ట్), వారణాసి రాంపప్రసాద్, సముద్రాల కిరణ్, గౌరవ సలహాదారులుగా హేమ సుందర రావు మంగళావురవు(సీనియర్ జర్నలిస్ట్), దుర్గం రవీందర్ (జర్నలిస్ట్), పొత్తూరి శ్యామల రాజు, కమలావురవు విఠల్ రావు తదితరులు నియమితులయ్యారు.

# పంటల వివరాలపై సమగ్రంగా శాటిలైట్ సర్వే

● ల్యాండ్ రీసర్వే తర్వాత వ్యవసాయ రికార్డుల నవీకరణ ● 47 లక్షలకుపైగా అన్నదాత సుఖీభవ లబ్దిదారుల ఈ కేవైసీ పూర్తి ● త్వరలో సాగునీటి సంఘాలతో నేరుగా వర్చువల్ సమావేశాలు ● యాప్ ద్వారా మత్స్యకారులకు సముద్ర మత్స్యసంపద వివరాలు ● వ్యవసాయం-అనుబంధ రంగాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ● 4 గంటలకుపైగా లోతైన చర్చ - రైతులకు మేలు చేసేలా సూచనలు ● కాలువలు అన్నింటికీ నీటిని వదలాలని ఆదేశం ● నీటి నిర్వహణపై జలవనరుల శాఖ అధికారులతోనూ సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రమంతటా ఏ సర్వే నెంబర్ భూమిలో ఏ పంటలు పండిస్తున్నారనే పంటల వివరాలు శాటిలైట్ సర్వే ద్వారా సేకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం భలభద్రావురంలో చేపట్టిన శాటిలైట్ సర్వేతో సమగ్ర సమాచారం వెల్లడైందన్నారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన సమాచారం, శాటిలైట్ సర్వే సమాచారం సరిపోల్చాలని స్పష్టం చేశారు. ఒక ప్రాంతంలో ఒకే తరహా పంటలు వేసేలా రైతులకు దిశా నిర్దేశం చేయాలని చెప్పారు. రైతు సేవా కేంద్రం నుంచి ఈ మేరకు నిరంతరం సూచనలు, సహకారం వారికి అందించాలన్నారు. రీసర్వే అనంతరం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన జరిగిన తర్వాత వ్యవసాయ రికార్డులు కూడా నవీకరించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. నాలుగు గంటలకు పైగా వ్యవసాయం-అనుబంధ రంగాలపై లోతైన చర్చ జరిపి... రైతులకు మేలు చేసేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, జలవనరుల శాఖ అధికారులతోనూ సమీక్ష నిర్వహించి నీటి నిర్వహణపై మార్గదర్శకాలు జారీ చేశారు.

**రైతులకు సహకారానికి ఏఐ చాట్ బోట్ :**
పంటల ప్రణాళిక, ఉత్పత్తులకు విలువ జోడింపు, రైతులకు సహకారం అందించేందుకు ఏఐ చాట్ బోట్ వినియోగంపై సమీక్షలో చర్చించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రైతులకు అవసరమైన సమాచారాన్ని వారికి అందేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఇప్పటి వరకూ 47,41,792 మంది రైతుల వివరాలతో అన్నదాత సుఖీభవ పథకం కింద ఈకేవైసీ పూర్తయిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇ-పంట ద్వారా అర్హులను గుర్తించాలని, రాష్ట్రంలోని ప్రతీ రైతుకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు.

**సాగునీటి సంఘాలతో నేరుగా మాట్లాడతా :**
వ్యవసాయరంగం అభివృద్ధికి తాను అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని... త్వరలో సాగునీటి సంఘాలతో వర్చువల్ సమావేశాలు సైతం నిర్వహించి వారితో నేరుగా మాట్లాడతానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఖరీఫ్ సీజన్‌లో దక్షిణ కోస్తాలోని కొన్ని జిల్లాలు మినహా రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదైనట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కృష్ణా, గోదావరి, వంశధార బేసిన్‌లలో ప్రధాన ప్రాజెక్టులు నిండుగా ఉన్నాయని.. సమృద్ధిగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం కూడా పెరిగిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌లో రాష్ట్రంలో 9.90 లక్షల హెక్టార్లలో వివిధ పంటల సాగు జరుగుతోందని చెప్పారు. అయితే, వర్షాధారంగానే పంటలు పండించేలా పంట కాలాన్ని ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనిని సంబంధించి అవసరమైతే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు రైతులతో సంప్రదింపులు జరిపి... అవగాహన కల్పించాలన్నారు. సీజన్ కాలాన్ని ముందుకు తీసుకురాగలిగితే తుపాన్లు, భారీ వర్షాల నుంచి రైతులు పంట నష్టపోకుండా జాగ్రత్త పడొచ్చని, అదే సమయంలో మరో పంటకు అవకాశం ఉంటుందని చెప్పారు. కరవు అనే మాట ఉండకూడదని, సమృద్ధిగా కురుస్తున్న వర్షపునీటి సద్వినియోగం ద్వారా ప్రాజెక్టుల నుంచి అతి తక్కువ నీటిని వాడుకునేలా ప్రణాళికలు ఉండాలన్నారు.

**ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గాలి :**
రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందులను అవసరానికి మించి వినియోగిస్తున్నారని... ఈ కారణంగా భూసారం తగ్గిపోతోందని... ఎరువులు, పురుగు మందులు ఏమేరకు వాడాలో రైతులకు వివరించి... వాటిని అధికంగా వినియోగించకుండా నియంత్రించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి సేద్యం దిశగా ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 36.71 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, అంతకుముందు ఏడాదితో 12 శాతం మేర తగ్గిందని అధికారులు వెల్లడించారు. అలాగే, 2024-25లో 1,733 మెట్రిక్ టన్నుల పురుగుమందులు రాష్ట్రంలో వినియోగం జరిగిందని తెలిపారు. అయితే, ఆర్గానిక్-బయో ఫెర్టిలైజర్ల వినియోగంపై అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను చీడపీడల నుంచి రక్షించేలా ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్ సిస్టం తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. సాంకేతికతను వినియోగించుకుని పురుగు మందుల విస్తృతికి అడ్డుకట్ట వేయొచ్చని చెప్పారు. విత్తనాలు, ఎరువుల విక్రయం పై చిట్టచివరి వరకూ ట్రాకింగ్ జరగాలన్నారు. వరిలో కలుపు మొక్కల నివారణలో ప్రమాదకరమైన కెమికల్స్ వాడకంతో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని అధికారులు తెలుపగా, ఎక్కడెక్కడ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయో సమాచారాన్ని సేకరించాలని... కేసులు ఎక్కువ నమోదవుతున్న చోట్ల రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ఆర్గానిక్ సర్టిఫికేషన్‌తో అధిక ఆదాయం :**
పురుగుమందులు, ఎరువులు వినియోగించకుండా పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇస్తే ఆయా ఉత్పత్తులకు అధిక డిమాండ్ ఉంటుందన్నారు. తద్వారా రైతులకు అధిక ఆదాయం వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తుల సర్టిఫికేషన్‌కు సంబంధించి టాటాతో త్వరలో ఒప్పందం చేసుకునేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. ఎన్‌పీఓపీ సర్టిఫికేషన్లతో జపాన్, తైవాన్ లాంటి దేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయవచ్చన్నారు. ఇండి గ్యాప్ సర్టిఫికేషన్‌తో పండ్లను 130 దేశాలకు ఎగుమతి చేసే అవకాశం లభిస్తుందన్నారు. విలువ జోడింపు ద్వారా వ్యవసాయ, ఉద్యాన పంటల ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయాలని సీఎం సూచించారు. చిత్తూరు జిల్లాలో మామిడి, మిర్చి లాంటి ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చూడాలన్నారు. దేశీయంగా డిమాండ్ లేని ఉత్పత్తులను సర్టిఫికేషన్ ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

**నిరంతరం క్రాప్ హెల్త్ మోనిటరింగ్ :**
రాష్ట్రంలో క్రాప్ హెల్త్ మోనిటరింగ్ నిరంతరం జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకోసం 42 ప్రమాణాలను అనుసరించాలని సూచించారు. నీటి సంరక్షణ నిర్మాణాల ద్వారా భూగర్భజలాలు పెరిగేలా చూడాలని, 1000 టీఎంసీల మేర భూగర్భజలాలు ఉండాలనేది మన లక్ష్యమని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే కాలువలను పూడిక తీయించి అంతరాయం లేకుండా ప్రవాహాలు వెళ్లేలా చూడాలన్నారు. వ్యవసాయం - జలవనరుల శాఖ సమన్వయంతో పనిచేయాలని... అప్పుడే రైతులకు ఫలితాలు వస్తాయన్నారు. నీటి పంపిణీపై సాగునీటి సంఘాలతో కలిసి కసరత్తు చేయాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్లను విస్తృతంగా వినియోగించేలా చూడాలని, ప్రస్తుతం వ్యవసాయంతో పాటు 15 రంగాల్లో డ్రోన్లను వినియోగించేందుకు అవకాశం ఉందని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. డ్రోన్లతో సాగు సులభం అవుతుందన్నారు.

**పొగాకు, మామిడి కొనుగోళ్లపై కలెక్టర్లకు ఆదేశాలు :**
ఈ సీజన్‌లో వ్యవసాయ అధికారులను ఇతర వ్యవసాయేతర విధులకు వినియోగించొద్దని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. హెచ్డీ బర్లీ, మ్యాంగో రైతులకు చెల్లింపులపైనా సీఎం మాట్లాడారు. మార్క్ ఫెడ్ నుంచి రెండు విడతల్లో బకాయిలు చెల్లించాలని సూచించారు. ఆగస్టు 20 లోగా హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తోతాపురి మామిడి కొనుగోళ్లపై ఆయా జిల్లా కలెక్టర్లతో మాట్లాడిన ముఖ్యమంత్రి ఆగస్టు 15 లోగా మామిడి రైతులకు కూడా డబ్బులు చెల్లించాలని చెప్పారు. విలువ జోడింపులో భాగంగా కవర్ బ్యాగుల్లో పండించిన తోతాపురి మామిడి పళ్ల నాణ్యతను సీఎం పరిశీలించారు. టేబుల్ వెరైటీ పండించడం ద్వారా దేశీయంగా, పల్ప్ లాంటి ఉత్పత్తులతో విదేశాలకు ఉత్పత్తులు పంపేందుకు కార్యాచరణ చేపట్టాలన్నారు. రైతుల నుంచి కొనుగోళ్లు జరపని కంపెనీలపైనా కఠినంగా వ్యవహరించాలని చెప్పారు.

**సూక్ష్మ సేద్యమే గేమ్ చేంజర్ :**
ఉద్యాన పంటలకు సూక్ష్మ సేద్యం గేమ్ చేంజర్ అవుతుందని... ప్రస్తుతం 16.17 లక్షల హెక్టార్లలో దీని కింద సాగవుతుందని... మరింత విస్తరించేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. నీళ్లు లేని చోట మైక్రో ఇరిగేషన్, నీటి వనరుల లభ్యత అధికంగా ఉన్న చోట్ల ఫ్లడ్ ఇరిగేషన్ అమలుకు అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమలో సూక్ష్మ సేద్యంతో పాటు కాలువల ద్వారా నీరిస్తే రైతులకు మరింత లాభదాయకంగా మారుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని కాలువల ద్వారా నీటిని విడుదల చేసి చిట్టచివరి ఆయకట్టువరకు నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా గుంటూరు ప్రాంతానికి సాగునీరు అందించాలన్నారు.

**అపార్ట్‌మెంట్ల చెంతకు మొబైల్ రైతుబజార్లు :**
వ్యవసాయం-అనుబంధ ఉత్పత్తులు నగరాల్లో ఇంటి ముంగిటకు తీసుకువెళ్లి నేరుగా రైతులే విక్రయించేలా చూడాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ముఖ్యంగా అపార్ట్‌మెంట్లు, గృహ సముదాయాల దగ్గర విక్రయాలకు అవకాశం కల్పించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరగక్కుండా, తగ్గిపోకుండా ఈ ప్రక్రియ ఉపకరిస్తుందన్నారు. అలాగే అన్ని నియోజకవర్గ కేంద్రాలు, ముఖ్యమైన ప్రాంతాల్లో మొబైల్ రైతు బజార్లు ప్రవేశ పెట్టాలని చెప్పారు. 30 రోజుల్లోగా దీనిపై కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు

**నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే సబ్సిడీ :**
మెరుగైన ఆదాయం వచ్చే వాణిజ్య పంటలను రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత విషయంలో రాజీ లేదని... ఉత్పత్తుల నాణ్యత అంతర్జాతీయ ఎగుమతులకు తగ్గట్టు ఉండాలన్నారు. చికెన్ వ్యర్థాలను ఫీడ్‌గా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించే ఆక్వా రైతులకే సబ్సిడీ విద్యుత్ అందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. సముద్రంలో మత్స్య సంపద ఏ ప్రాంతంలో ఎక్కువ లభిస్తుందో మత్స్యకారులకు యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. సముద్రంలో ఉత్పత్తయ్యే సీవీడ్ ఎక్కువ మంది సాగు చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు.

## ఏడాది కాలంలోనే రూ.110 కోట్లతో

# రోడ్ల నిర్మాణం



అద్దంకి: అద్దంకి నియోజకవర్గ పరిధిలో రూ.110 కోట్లతో రహదారులు నిర్మించినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు కనీసం మరమత్తులకు కూడా నోచుకోలేదని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కనీసం తట్ట మట్టి వేసిన పాపాన కూడా పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. రూ.5.10 కోట్లతో నిర్మించనున్న వెంపరాల - మైలవరం బీటీ రోడ్డుతో పాటు రూ.55 లక్షల జల్ జీవన్ మిషన్ కు ముందుగా మంత్రి శంకుస్థాపన చేశారు. వెంపరాల-మైలవరం తారు రోడ్డును ఐదు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. పంచాయితీరాజ్, నాబార్డ్, ఆర్ అండ్ బీ నిధులతో ఈ రోడ్లను నిర్మించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కిలోమీటర్ రోడ్డును కూడా వేయలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. రోడ్ల వ్యవస్థను కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ చర్యలతో ప్రస్తుతం రోడ్లు వేయాలన్నా కష్టంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. పట్టణాలు, నగరాలతో సమానంగా గ్రామాలు, మారుమూల పల్లెలకూ మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వైసీపీ నాయకులు లిక్కర్ స్కామ్ తో పాటు అన్ని రకాల స్కాముల్లో ఇరుక్కుని కొట్టుమిట్టాడుతున్నారని మంత్రి గొట్టిపాటి వివరించారు. స్కాముల పేరుతో ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకున్న వైసీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై బురద జల్లే కార్యక్రమం చేపట్టారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. దొంగ కార్యక్రమాలు పెట్టి ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. ప్రజలకు మంచి చేసిన వారిని, ఏ విధమైనా మంచీ చెయ్యని వారిని ప్రజలు ఒకే విధంగా చూడకూడదన్నారు. వైసీపీ విధ్వంసకర చర్యలను ప్రజలు కూడా ఖండించాలన్నారు. మోసం పేరుతో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు తమ ఉనికిని కాపాడుకునేందుకు డ్రామాలాడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. సుమారు 65 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ఏడాదికి రూ.33 వేల కోట్లను పింఛన్లుగా అందిస్తున్నామని, తల్లికి వందనం ద్వారా ఒకే రోజు రూ.10,000 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. వీటితో పాటు ఉచిత గ్యాస్ అందిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిందన్నారు. వైసీపీ చర్యలతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందిస్తున్నామని ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణానికి కమిటీ

● ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో నిరంతరాయంగా అన్నప్రసాదాలు ● వెనుకబడిన ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణ వ్యయం రూ.10 నుండి 20 లక్షలకు పెంపు ● టీటీడీలో 142 కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వానికి సిఫారసు ● టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ జులై 22 : ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామివారి ఆలయానికి విచ్చేసే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందించేందుకు రూ.4.35 కోట్లు కేటాయించినట్లు టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్, ఈవో జె.శ్యామలరావుతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, టీటీడీ ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయాలను వివరించారు. తిరుమలలో రోజురోజుకు పెరుగుతున్న శ్రీవారి భక్తుల రద్దీకి అనుగుణంగా భవిష్యత్ అవసరాల దృష్ట్యా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మించేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయం తీసుకుంటున్నమన్నారు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల్లో అన్ని వసతులతో విశ్రాంతి కేంద్రాలు (లాంజ్ లు) ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని సూచించారు. అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా మౌలిక వసతులు, లైటింగ్, భద్రత, ఆధ్యాత్మిక ఆహ్లాదకర వాతవరణం పెంపొందించేందుకు చర్యలు చేపట్టారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి వైభ వాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు, వివిధ దేశాల్లో శ్రీవారి ఆల యాల నిర్మాణానికి నిపుణుల కమిటీ నివేదిక సమర్పించింది. దీనిపై టీటీడీ ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేసి సదరు కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీవారిసేవను మరింత విస్తృత పరిచి భక్తులకు స్వచ్ఛంద సేవను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు 4 కోఆర్డినేటర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపాదికన భర్తీ చేసేందుకు ఆమోదం తెలిపారు. శ్రీవారి భక్తులు సైబర్ మోసాలకు గురికాకుండా నియంత్రించేందుకు సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. తిరుమలలోని కళ్యాణకట్టలో భక్తులు తలనీలాలు సమర్పించేందుకు మరింత మెరుగైన సౌకర్యాలతో పాటు పారిశుద్ధ్యం, భద్రతను పెంపొందించేందుకు నిపు ణులను సంప్రదించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలో పరిపాలన సౌలభ్యం కోసం అన్ని విభాగాలు ఒకచోట కేంద్రీకృతమయ్యేలా నూతన పరిపాలన భవనం నిర్మాణానికి ఆమోదం. అదేవిధంగా తిరుమలలో పాత బడిన హెచ్వీడీసీలోని ఆరు బ్లాకులు, బాలాజీ విశ్రాంతి గృహం, ఆంప్రో గెస్ట్ హౌస్, అన్నపూర్ణ క్యాంటీన్, కళ్యాణి సత్రాలను ఐఐటీ నిపుణుల సూచన మేరకు తొలగించాలన్నారు. పదకవితా పితామహుడు అన్నమయ్య జన్మించిన తాళ్లపాకలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం నిపుణులతో కార్యాచరణ ప్రణాళిక రూపొందిచాలని నిర్ణయం, సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నిర్మించిన 320 ఆలయాలకు రూ.79.82 లక్షలతో మైక్ సెట్లను ఉచితంగా అందించాలని నిర్ణయం.

రాష్ట్ర దేవాదాయ శాఖ సూచనల మేరకు శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించే శ్రీవారి ఆలయాలు, భజన మందిరాలకు నిధులు చెల్లించేందుకు మూడు కేటగిరీలుగా విభజన. మూడు కేటగిరీల్లో రూ.10 లక్షలు, రూ.15 లక్షలు, రూ.20 లక్షలుగా నిర్ణయం తీసుకున్నాం.

ఇప్పటి వరకు ఒకే కేటగిరీ కింద రూ.10 లక్షలు చెల్లించే విధానంలో మార్పు తీసుకువచ్చారు. ఏపీ హైకోర్టు తీర్పు మేరకు టీటీడీలో కాంట్రాక్ట్ డ్రైవర్లుగా పని చేస్తున్న 142 మందిని క్రమబద్ధీకరించేందుకు ఆమోదిస్తూ ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయం.

# ఇక ఇంటింటికీ జనసేన



● రాష్ట్ర రాజకీయాల్లో కీలక సమీకరణలు ● పార్టీ నిర్మాణంపై పవన్ ఫోకస్ ● జనసేన సిద్ధాంతాలను ఇంటింటికి తీసుకెళ్లాలి ● జనసేన నేతలకు కీలక దిశా నిర్దేశం చేయనున్న పవన్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. చాలా రోజుల తరువాత పార్టీ పైన పవన్ ఫోకస్ చేసారు. ఎన్నికల్లో 21 స్థానాలు గెలిచిన తరువాత పార్టీ ప్లీనరీ మినహా కీలక సమావేశాలు జరగలేదు. ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు పూర్తి కావటంతో క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై సర్వే నివేదికలు తెప్పించుకున్నారు. పరిస్థితి అర్దం చేసుకున్నారు. దీంతో, ఒక నిర్ణయానికి పవన్ వచ్చారు. అందులో భాగంగా కొత్త కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ఈ నిర్ణయం ఇప్పుడు కూటమి లో కీలక మలుపుగా మారనుంది.

**పవన్ నిర్ణయంతో :** డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 2024 ఎన్నికల్లో కూటమిలో భాగస్వామిగా 21 సీట్లకే జనసేన పరిమితం అయింది. పోటీ చేసిన రెండు ఎంపీ, 21 అసెంబ్లీ స్థానాల్లోనూ పార్టీ విజయం సాధించింది. పవన్ తో సహా మరో ఇద్దరు మంత్రులు అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 13 నెలలు పూర్తయింది. మరి కొద్ది నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల దిశగా కసరత్తు జరుగుతోంది. అటు బీజేపీ ఏపీ కేంద్రంగా తమ బలం పెంచుకునే వ్యూహాలను అమలు చేస్తోంది. టీడీపీ ఇప్పటికే ఏడాది పాలన లో తమ సక్సెస్ వివరిస్తూ తొలి అడుగు పేరుతో తమ పార్టీ నేతల ను ప్రతీ ఇంటికి పంపిస్తోంది. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన దూరంగా ఉంటున్నాయి. మరో 15 ఏళ్లు కూటమి కొనసాగుతుందని చెబుతున్న పవన్ ఇప్పుడు ఆసక్తి కర అడుగులు వేస్తున్నారు.

**ఇంటింటికీ జనసేన :** పవన్ ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేసుకొని.. ఇక పూర్తిగా పార్టీ కోసమే సమయం కేటాయించాలని నిర్ణయించారు. ఎన్నికలు పూర్తయిన తరువాత పవన్ పార్టీ కోసం అంతగా సమ యం కేటాయించలేదు. క్షేత్ర స్థాయిలో ఏడాది పాలన.. తన పార్టీ ఎమ్మెల్యేల పని తీరు.. ప్రజా భిప్రాయం పైన పవన్ సర్వే నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం. అదే సమయంలో కూటమి పార్టీల సమన్వయం పైన ఆరా తీసారు. వీటిని పరిగణలోకి తీసుకున్న పవన్ ఇక ఇప్పటి నుంచే పార్టీ బలోపేతం కోసం చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సెప్టెంబర్ నుంచి పూర్తిగా పార్టీపై దృష్టి సారించాలని పవన్ డిసైడ్ అయ్యారు. కూటమిలో కొనసాగుతూనే తమ పార్టీ బలం పెంచుకోవటం పైన వ్యూహాలు సిద్దం చేస్తున్నారు.

**భవిష్యత్ లెక్కలు :** రాజకీయంగా భవిష్యత్ లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నా.. తన బలం నిరూపించుకునే విధంగా పవన్ ఆలోచన చేస్తున్నారు. అందులో భాగంగా ప్రస్తుతం గెలిచిన 21 నియోజకవర్గాలతో పాటు మరో 60 నియోజకవర్గాల్లో సర్వే చేయించిన పవన్.. వాటిల్లో 45 స్థానాల్లో బలం ఉన్నట్లు గా గుర్తించినట్లు సమాచారం. దీంతో, త్వరలోనే జిల్లాల వారీగా పార్టీ అధ్యక్షుల నియామకంతో పాటు గా క్షేత్ర స్థాయిలో మరింత బలం పెంచుకునేలా కొత్త కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ఇక, జనసేన ప్రతీ ఇంటికి వెళ్లేలా షెడ్యూల్ ఖరారు చేయనున్నారు.

# మానవ నిర్మిత మహా సాగరం - అంతా అగమ్య గోచరం

● స్పిల్ వేకి పొంచి ఉన్న ముప్పు ● ప్రతి ఏటా పెరుగుతున్న వరద నీది తాకిడి ● శ్రీశైలం డ్యాం నుంచి వరద నీరు వచ్చే అవకాశం ● ఆగస్టులో సాగర్ డ్యాంకు పూర్తిస్థాయిలో వరద నీరు వచ్చే అవకాశం ● సాగర్ గేట్ల సామర్థ్యం 23 లక్షల క్యూసెక్కులే

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మానవ నిర్మిత మహాసాగరంగా బాసిల్లుతున్న నాగార్జునసాగర్ స్పిల్ వే తరచూ వస్తున్న వరద నీటి తాకిడికి దెబ్బ తింటోందని సాగర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు అంచనా వేస్తున్నారు. సాగర్ గేట్ల సామర్థ్యం సుమారు 23 లక్షల క్యూసెక్కుల నీరు కాగా ఈ సామర్థ్యాన్ని మించి నీటి తాకిడి ప్రతి ఏటా సాగర్ గేట్లు ఎత్తినప్పుడు పెరుగుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఏడాది జూలై నెల 20వ తేదీ వచ్చినా ఇంతవరకు నాగార్జునసాగర్ పూర్తిస్థాయిలో నిండ అయితే ఎగువన కురిసిన వర్షాల దాటికి వరద నీరు చేరి సుమారు 180 టీఎంసీల వరకు నీరు చేరినట్లు అధికారుల అంచనా.ఎగువ నుంచి శ్రీశైలం డ్యాం ద్వారా వస్తున్న వరద నీటి వల్ల సాగర్ కు. కొంత నీరు విడుదల చేశారు. మరి కొన్ని రోజులు ఇప్పుడున్న ఫ్లో పెరిగితే సాగర్ లో కూడా నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. సాగర్. ను రైతులు ఆధునిక దేవాలయంగా. భావిస్తారు. ఉమ్మడి గుంటూరు, నల్గొండ, కృష్ణ, ప్రకాశం జిల్లాలో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తూ సిరులు చిందే పంటలను రైతులకు అందిస్తోంది. ఇప్పటికే పాలకుల నిర్లక్ష్యం వల్ల నాగార్జునసాగర్ లో పూడిక పెరిగిపోయి నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోతున్నట్లు అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర ఇంజనీరింగ్ విభాగం నిపుణులు అంచనా వేస్తున్నారు. ముందు ముందు ఈ ఏడాది కూడా ఆగస్టు నెలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సాగర్ నిండితే క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్ నుంచి నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉంటుంది. ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న వరదతో తెలుగు రాష్ట్రాల వరప్రదాయిని అయిన నాగార్జునసాగర్ జలాశయం నిండుతుంది. . దీంతో క్రస్ట్ గేట్ల ద్వారా అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో స్పిల్‌వే దెబ్బతింటోంది.రెండు తెలుగు రాష్ట్రాల వరప్రదాయిని, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే ఆధునిక దేవాలయం అయిన నాగార్జునసాగర్ జలాశయం పూర్తిగా నిందితే వీటిని దిగకు విడుదల చేస్తారు. ఇప్పటికిప్పుడు సాగర్ పూర్తిగా నిండే అవకాశం లేదు.న నాగార్జునసాగర్ పూర్తిగా నిండితే. దీంతో క్రస్ట్ గేట్ల ద్వారా అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తారు. గత మూడేళ్ల నుండి నాగార్జునసాగర్ స్పిల్ వే దెబ్బతింటోంది నాగార్జునసాగర్ ప్రాజెక్టును 1967లో జాతికి అంకితం చేయగా, 58ఏళ్లుగా స్పిల్‌వే నుంచి నీటి విడుదల చేస్తున్నారు. 2009లో ఉప్పెనలా వచ్చిన తాకిడికి సాగర్ గేట్లు దెబ్బ తినడం ప్రారంభించాయి. ఎన్నో వేలమంది ప్రాణ త్యాగం ఫలితంగా రూపుదిద్దుకున్న సాగర్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజానీకంపై ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లా, కృష్ణా, ప్రకాశం జిల్లాలో లక్షలాది ఎకరాల కు సాగునీరు అందిస్తూ ఆధునిక దేవాలయం గా బాసిల్లుతున్న నాగార్జున సాగర్ డ్యాం నిర్లక్ష్యానికి గురవుతోంది. ఈ మానవ నిర్మిత మహా సాగరం క్రస్ట్ గేట్లు దెబ్బతిని ముప్పు వాటిల్ల బోతోందని ఇంజనీరింగ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోల్చుకుంటే ఈ నాలుగేళ్ల నుండి శ్రీశైలం డ్యామ్ నుంచి సాగర్ లోకి వస్తున్న వరద నీటి వల్ల స్పిల్ వే గేట్లు. క్రమంగా దెబ్బతింటున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఆగస్టు నాటికి శ్రీశైలం నుండి భారీ వరద నీరు నాగార్జునసాగర్ లోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యాం స్పిల్ వే మరమ్మతులు 1975 నుంచే నిర్వహిస్తున్నారు. ఈ జలశయానికి గత కొన్ని సంవత్సరాల నుండి పెద్ద ఎత్తున వరదనీరు వచ్చి చేరుతోంది. భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే నీటి అలల తాపిడికి దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థ్యం 23లక్షల క్యూసెక్కులు కాగా, దీనిని మించి ప్రతి ఏటా మీరు సాగర్ లోకి వస్తోంది.అయితే భారీ



వరదలతో దెబ్బతిన్న చోట్ల గతంలో కొన్నిచోట్ల గేట్లకు అక్కడక్కడ మరమ్మతులు చేసి అధికారులు మమ అనిపించుకున్నారు.. గత 16 ఏళ్ల క్రితం అంటే 2009లో వర్షాల వల్ల వచ్చిన భారీ వరద నీటితో సాగర్ అతలాకుతలమైంది. నీరు పోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతిన్నది. దీంతో 2010-12 లో రూ.46 కోట్లతో మరమ్మతులు చేశారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ(ఎన్ఏసీ) సూచించిన మేరకు కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం ఎం60 గ్రేడ్ సిలికా ఫ్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఒక క్యూబిక్ మీటరు పరిధిలోని గుంతలను పూడ్చేందుకు స్టీల్‌వైర్ ఫైబర్ 40 కిలోలు వినియోగించారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒక చోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. తిరిగి కొత్త ప్రాంతాల్లో గోతులు పడిన చోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్ భద్రంగా , పటిష్టవంతంగా ఉంటుందని ఇంజనీరింగ్ అధికారులు సూచిస్తున్నారు. 2012లో స్పిల్‌వే భారీగా దెబ్బతిన్నది. డ్యాం స్పిల్‌వేకు ఎం60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30మీటర్ల లోవు భారీగుంతలు ఏర్పడ్డాయి.




# పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి నిర్వాసితులకు న్యాయం

● ఇద్దరి పిటిషన్లతో తుని మండలంలోని బాధితులందరికీ సాయం ● రెండు పిటిషన్లు వేసిన ఇరివురి పిటిషన్ దారులకు రూ.6.36 లక్షల సాయం ● తుని మండలంలోని బాధితులందరికీ రూ.9.50 కోట్ల సాయం - కీలకపాత్ర వహించిన లోకాయుక్త

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి** పోలవరం ప్రాజెక్టు పునః నిర్మాణ ప్యాకేజీ కింది నిర్వాసితులకు సరైన పరిహారం అందజేయడం ద్వారా పౌరుల హక్కులను పరిరక్షించడంలో లోకాయుక్త, ఉప-లోకాయుక్త సంస్థ మరోసారి కీలక పాత్ర వహించింది.పోలవరం ప్రాజెక్టు క్రింద ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రయోజనాల నుండి తమను మినహా ఇంచటంపై నల్లాల వెంకట రమణమ్మ, నల్లాల శేషగిరిలు 2019లో పిటిషన్ దాఖలు చేశారు.
తమ నివాసాలు పోలవరం ప్రాజెక్టు ప్రభావిత ముంపు ప్రాంతంలో ఉన్నప్పటికీ లబ్దిదారుల జాబితాలో చేర్చకపోవడంతో వారు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. సంస్థ జోక్యం తరువాత ప్రాజెక్టు నిర్వాహకుడు, జాయింట్ కలెక్టర్ ఫిర్యాదిదారులకు ఇంటిస్థలం కేటాయింపుతో పాటు రూ.6,36,000/- లు, రూ.25,000/- ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద చెల్లించారు. దీని వలన కుమ్మరిలోవ గ్రామం (తుని మండలం)లోని అన్ని ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల ప్రయోజనం కోసం ప్రభుత్వం రూ.9.50 కోట్లు మంజూరు చేసింది. ఈ ఫిర్యాదు వలన ఫిర్యాదిదారులతో పాటు ఇతర ప్రభావిత కుటుంబాలకు కూడా లబ్ది చేకూరింది. ఫిర్యాదిదారుల సమస్య పరిష్కరించడంలో లోకాయుక్త క్రియాశీలకంగా వ్యవహరించింది.
రాష్ట్రంలో బలహీన వర్గాల హక్కులను కాపాడటంలో, పునరావాస విధానాల పారదర్శకతను అధికారులు అమలు చేయటంలో లోకాయుక్త మరియు ఉప-లోకాయుక్త సంస్థ కీలక ప్రభావాన్ని ఈ కేసు స్పష్టం చేస్తుంది.

# తోతాపూరి మామిడి రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండ

● ంక్వింటాకు రూ.1,490 ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ● ం50:50 నిష్పత్తిలో మద్దతు ధర చెల్లింపుకు కేంద్రం, ఏపీ ప్రభుత్వాలు నిర్ణయం
● నేరుగా రైతుల ఖాతాల్లో జమ కానున్న నగదు ● ంఫలించిన సీఎం చంద్రబాబు,మంత్రి అచ్చెన్నాయుడు కృషి ● కృతజ్ఞతలు తెలిపిన మామిడి రైతులు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో తోతాపూరి మామిడి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం అత్యధిక దిగుబడి రావడంతో మామిడి ధర తగ్గుముఖం పట్టింది. ఈ విషయాన్ని ముందే గ్రహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చిత్తూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి రైతులతో, పల్ప్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరించారు. దిగుబడి ఎక్కువ ఉండటంతో మామిడి పంటను పల్ప్ ఫ్యాక్టరీలు తక్కువ ధరకు అడుగుతున్నారని తెలుసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు వెంటనే ఈ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీ మామిడిని 8 రూ కొనాలని, 4 రూ సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. కేజీ 12 రూ చొప్పున రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఢీల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మం త్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలసి తోతాపూరి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి సబ్సిడీ నగదులో 50:50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదును చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

**ంమామిడి రైతులకు అండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు :**
మంత్రి అచ్చెన్నాయుడు అభ్యర్ధనని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం మంగళవారం తోతాపూరి మామిడి క్వింటాకు రూ.1,490 ను కేంద్రం ప్రకటించింది. 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్రం మద్దతు ధరను చెల్లించనున్నాయి. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కానుంది. ఈ విషయం పట్ల తోతాపూరి మామిడి రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడు కి, మంత్రి అచ్చెన్నాయుడు కి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

**ంహర్షం వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు :** తోతాపూరి మామిడి క్వింటాకు రూ.1,490 ను కేంద్రం ప్రకటించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మామిడి రైతుల నష్టం రాకూడదని ముందుగానే గ్రహించి కేజీ మామిడిని 12 రూ లకు కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేజీ మామిడికి 4 రూ సబ్సిడీ ని అందచేశామని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలిస్తే మెరుగైన ధరను మామిడి రైతులకు ఏపీ ప్రభుత్వం అందచేసిందని తెలిపారు. మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన సీఎం చంద్రబాబునాయుడు , కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# విశాఖపట్నం స్టీల్ ప్లాంట్

## సందర్శించిన మంత్రి టీజీ భరత్

## ప్లాంట్ ను నష్టాల నుండి లాభాల్లోకి తీసుకువచ్చేందుకు అధికారులతో సమీక్ష



విశాఖపట్నం బ్యూరో ప్రతినిధిః ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ మంగళవారం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను సందర్శించారు. ఆయన ఆర్ఐఎన్ డైరెక్టర్లు మరియు సీనియర్ అధికారులతో వివరణాత్మక చర్చలు జరిపారు.ప్లాంట్ పరిణామం, ఇటీవలి మైలురాళ్ళు మరియు భవిష్యత్తు రోడ్ మ్యాప్ ను వివరిస్తూ అధికారులు.. మంత్రికి సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యకలాపాలను పునరుద్ధరించడంలో మరియు ప్లాంట్ ను పునరుద్ధరణ దిశగా నడిపించడంలో ఆర్ఐఎన్ ఎల్ ఉద్యోగులు మరియు వాటాదారుల కృషిని మంత్రి టీజీ భరత్ ప్రశంసించారు. సెప్టెంబర్ 2024 నుండి ఆర్ఐఎన్ ఎల్ ఉత్పత్తిని గణనీయంగా పెంచిందని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. జూలై 2025 నాటికి సింగిల్ నుండి మూడు బ్లాస్ట్ ఫర్నేసులు పనిచేస్తున్నాయి. బ్లాస్ట్ ఫర్నేస్-3 స్థిరీకరణతో, ప్లాంట్ 100% సామర్థ్య వినియోగాన్ని సాధించడానికి మరియు ఉక్కు రంగంలో తన నాయకత్వాన్ని తిరిగి పొందే మార్గంలో ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్లాంట్ ను నష్టాలనుండి లాభాల్లోకి తీసుకొచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మోడల్ రూమ్ మరియు కీలక ఉత్పత్తి యూనిట్లను సందర్శించారు. ఉత్పత్తికి సంబంధించి అధికారులు ఉద్యోగులతో మాట్లాడారు.

## తిరుమలలో నూతన శ్రీవాణి దర్శన

# టికెట్ల కేంద్రం ప్రారంభం



తిరుమల: తిరుమలలో నూతన శ్రీవాణి దర్శన టికెట్ల జారీ కేంద్రం ప్రారంభమైంది. అన్నమయ్య భవనం ఎదురుగా టికెట్ల కేంద్రాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె.శ్యామలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడారు. శ్రీవాణి దర్శన టికెట్ల కోసం భక్తులు ఉదయం 5 గంటల నుంచే క్యూలైన్లలో నిలబడుతున్నారని బీఆర్ నాయుడు అన్నారు. ఈ నేపథ్యంలో సులభతరంగా టికెట్లు జారీ చేసేందుకు అత్యాధునిక మౌలిక సదుపాయాలతో రూ.60లక్షల వ్యయంతో నూతన కౌంటర్లను నిర్మించినట్లు చెప్పారు

**CHANGE OF SURNAME**
I YERRA ARUNA (old name) w/o YARRA SRINIVAS resident of Flat no 304, Anitha Avenue apartments, Prathuru, Tadepalle, guntur, Andrapradesh. I have changed my surname as YARRA( new surname). So hereafter my name is known as YARRA ARUNA (new) w/o YARRA SRINIVAS

**BRANCH SHIFTING**
మా విలువైన కష్టమర్ల కోసం, మా **VISAKHAPATNAM – AKKAYYAPALEM** బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **23.10.2025** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
**Muthoot Finance Ltd**
Ground Floor, D.No:49-34-12/4,
Opp. Sub Registrar Office, Aishwarya Function Hall, Akkayyapalem,
Visakhapatnam District,
Andhra Pradesh State, Pin - 530016
Phone No - 08912591510,
09188904261, 09633253451.
Email id - mgakk1489@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**
Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427
దిగువ శాఖలనుండి Up to 30.09.2024 & MSGL, SPL 16, One Plus, Guide prepaid, Super value, ADGL and all other 6 months tenure gold loans upto 31.12.2024 and MSGB, SME Suvarna & EMI due upto 30.06.2025. Also those gold loans where interest is due and not paid up to 30.06.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 14-08-2025 & 16-08-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.
**Auction Date: 14-08-2025 - VISAKHAPATNAM DISTRICT - ATCHUTAPURAM-VISAKHAPATNAM:** 1987000679, 1987000745, 1987000746, 1987000870, 1987001123, 1987001124, 1987001128, 1987001149, 1987001157, 1987001183, 1987001276, 1987001287, 1987001294, 1987001308, 1987001342, 1987001349, 1987001350, 1987001355, 1987001367, 1987001370, 1987001371, 1987001380, 1987001385, 1987001394, 1987001395, 1987001401, 1987001402, 1987001405, 1987001407, 1987001412, 1987001415, 1987001421, 1987001433, 1987001449, 1987001453, 1987001458, 1987001459, 1987001462, 1987001486, 1987001491, 1987001494, 1987001499, 1987001501, [illegible] ... 1987001622, 1987001628, 1987001631, 1987001636, 1987001637, 1987001642, 1987001646, [illegible] ... 3178001708, 3178001723, 3178001734, 3178001742, 3178001743, 3178001744, 3178001763, 3178001766, 3178001767, 3178001770, 3178001796, 3178001798, 317802070, 317802112, 317802205, 317802285, 317802398, 317802410, 317802411, 317802414, 317802421, 317802429, 317802430, 317802432, 317802435, 317802437, 317802439, 317802440, 317802442, 317802447. **VISAKHAPATNAM-JAGADAMBA JUNCTION:** 3209000073, 3209000084, 3209000094, 3209000096, 3209000102, 3209000111, 3209000114, 3209000128, 3209000139, 3209000141, 3209000142, 3209000167, 3209000169, 3209000174, 3209000177, 3209000186, 3209000187, 3209000192, 3209000195, 3209000201, 3209000205, 3209000224, 3209000229, 3209000233, 3209000237, 3209000264, 3209000304, 3209000322, 3209000331, 3209000337, 3209000338, 3209000347, 3209000363, 3209000366, 320901069, 320901070, 320901144, 320901235, 320901403, 320901404, 320901410, 320901411, 320901413, 320901416, 320901418. **VISHAKHAPATNAM 1:** 0417000028, 0417000050, 0417000105, 0417000110, 0417000137, 0417000165, 0417000181, 0417000186, 0417000220, 0417000221, 0417000226, 0417000234, 0417000238, 0417000260, 0417000266, 0417000267, 0417000268, 0417000296, 0417000309, 0417000326, 0417000334, 0417000337, 0417000338, 0417000342, 0417000361, 0417000368, 0417000373, 0417000376, 0417000379, 0417000394, 0417000395, 0417000398, 0417000401, 0417000413, 0417000426, 0417000486, 0417000488, 0417000520, 0417000533, 0417000546, 0417000548, 0417000559, 0417000561, 0417000582, 0417000594, 041702304, 041702348, 041702350, 041702354, 041702355, 041702356, 041702357. **VISHAKHAPATNAM 2:** 0373000084, 0373000198, 0373000203, 0373000224, 0373000275, 0373000283, 0373000293, 0373000312, 0373000313, 0373000322, 0373000324, 0373000325, 0373000326, 0373000372, 0373000377, 0373000380, 0373000381, 0373000385, 0373000387, 0373000401, 0373000412, 0373000418, 0373000423, 0373000426, 0373000428, 0373000433, 0373000439, 0373000449, 0373000451, 0373000452, 0373000453, 0373000454, 0373000460, 0373000464, 0373000472, 0373000537, 0373000539, 0373000544, 0373000549, 0373000550, 0373000557, 0373000574, 0373000577, 0373000598, 0373000600, 0373000609, 0373000616, 0373000619, 0373000621, 0373000622, 0373000636, 037301323, 037301430, 037301454, 037301657, 037301661, 037301665, 037301666, 037301671, 037301675, 037301676, 037301680, 037301681. **VISHAKHAPATNAM 3:** 0471000251, 0471000837, 0471001052, 0471001141, 0471001146, 0471001176, 0471001188, 0471001189, 0471001195, 0471001201, 0471001204, 0471001207, 0471001227, 0471001228, 0471001268, 0471001275, 0471001278, 0471001290, 0471001294, 0471001299, 0471001350, 0471001353, 0471001359, 0471001364, 0471001388, 0471001430, 0471001448, 0471001455, F31742.
వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 28-08-2025 & 29-08-2025 ఉ.10.00 గం.లకు **Akkayyapalem-Visakhapatnam:** First Floor, H S R Enclave, 49-34-4, Ground Floor, Plot No: 9, N G O S Colony, Abid Nagar, Akkayyapalem, Abid Nagar, Opposite Andhra Bank, Visakhapatnam, Andhra Pradesh, 530016. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.
ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

# స్టాక్ మార్కెట్ - యువతకి కొత్త భవిష్యత్తా ?



**తేజస్వి**
**హైదరాబాద్**

■ పెట్టుబడుల అంశంలో యువతలో మారుతున్న ధోరణులు ■ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఇటీవల విడుదల చేసిన నివేదికలో సుస్పష్టం ■ గణనీయ స్థాయిలో పెరిగిన మహిళల పెట్టుబడులు ■ పోర్ట్ఫోలియో డైవర్సిఫికేషన్, మార్కెట్ అధ్యయనం ద్వారా రిస్క్ తగ్గింపు ■ స్టార్ట్స్, ఫ్రీలాన్సింగ్, స్థిర ఆదాయ మార్గాలపై అందరిలో ఆసక్తి

ప్రస్తుతం భారతీయ యువతలో పెట్టుబడుల ధోరణులు మారుతున్నాయి. గతంలో పెద్ద పొదుపుదారులు మాత్రమే వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతారని భావించేవారు, కానీ ఇప్పుడు స్టాక్ మార్కెట్ యువతలో ఒక ప్రధాన పెట్టుబడి ఆప్షన్గా మారింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ సంస్థ ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేసే విధంగా ఇటీవల ఒక నివేదిక విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం, మొత్తం యువతలో 39 శాతం మంది స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. తెలంగాణా నుండి 1.4% ,ఆంధ్రా నుండి 4.6 % యువత ఉన్నారు. మహిళలు కూడా గణనీయ స్థాయిలో స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెడుతున్నారని కూడా స్పష్టమైంది.

ఈ రోజుల్లో భారతీయ యువతలో పెట్టుబడులపై అభిరుచి, అవగాహన భారీగా పెరిగిపోతోంది. గతంలో ఎక్కువగా పెద్దవారు, పరిశ్రమనేతలు మాత్రమే స్టాక్ మార్కెట్ లో పాల్గొంటారని భావించేవారు. అయితే, ఈ వేదిక ఇప్పుడు యువతకూ మహిళలకు అందుబాటులోకి వచ్చింది. నూతన ఆర్థిక అవకాశాల కోసం యువత స్టాక్ మార్కెట్ వైపు ఆకర్షితులైపోతున్నారు. ఇలాంటి మార్పు బ్యాంకింగ్, ఆర్థిక రంగంలోనూ, సాంకేతికతలోనూ చోటుచేసుకున్న విప్లవాల వలన సులభం అయింది. మొబైల్ ఫోన్లు, ఆన్లైన్ ట్రేడింగ్ యాప్స్ ద్వారా ఎవరైనా ఎక్కడున్నా స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టగలుగుతారు. ఈ సౌలభ్యం యువతకు ఎంతో ఆసక్తికరంగా మారింది.

ఇంకో ముఖ్యమైన కారణం సోషల్ మీడియా. యూట్యూబ్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి ప్లాట్ఫార్మ్ లలో ఫైనాన్షియల్ ఇన్ఫ్లుయెన్సర్లు, ట్రేడింగ్ నిపుణులు తమ జ్ఞానాన్ని యువతతో పంచుకుంటున్నారు. వారు షేర్ల గురించి, పెట్టుబడుల రిస్క్ గురించి వివరించటం వలన యువతలో పెట్టుబడులపై నమ్మకం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు కూడా యువతను స్టాక్ మార్కెట్ వైపు తిప్పుతున్నాయి. బ్యాంకుల్లో వడ్డీ రేట్లు చాలా తక్కువగా ఉన్నప్పుడు, సాధారణ పొదుపు పద్ధతులు తక్కువ లాభదాయకంగా మారాయి. ఖర్చులు పెరిగిన నేపథ్యంలో, యువత తమ డబ్బును ఎక్కువగా పెంచుకునేందుకు స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెడుతున్నారు.

స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు రిస్క్ కలిగినవి అయినప్పటికీ, యువత పోర్ట్ఫోలియో డైవర్సిఫికేషన్, మార్కెట్ అధ్యయనం ద్వారా రిస్క్ తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నారు. పెట్టుబడులపై అవగాహన పెరిగినందున యువత మెల్లగా, సరైన దిశలో ముందుకు పోతున్నారు. మహిళల పాల్గొనటం కూడా ఆకర్షణీయమైన అంశం. ఆర్థిక స్వావలంబన కోసం మహిళలు స్టాక్ మార్కెట్ లో తమ స్థానం గట్టిపెడుతున్నారు. ఇది సమాజంలో మహిళల సాధికారతకు కొత్త మార్గాలు తెరుస్తోంది. ఇంతకు ముందు కాలాల్లో స్టాక్ మార్కెట్ను చాలా మంది ప్రమాదకరమైన అంశంగా భావించేవారు. రిజల్ట్ గమనించలేము, డబ్బు పోతుందనే భయం ఉండేది. కానీ నేటి యువత ఆ దృక్పథాన్ని పూర్తిగా మార్చేశారు. వీళ్లు మార్కెట్ను సరైన గమనికలు, విశ్లేషణలతో అర్థం చేసుకుంటున్నారు. రిస్క్ ఉన్నా, అది ఎంతవరకు లాభాన్ని తీసుకురాగలదో తెలుసుకునే స్థాయికి ఎదిగారు. "హై రిస్క్ %-% హై రిటర్న్" అనే భావనపై నమ్మకంతో ముందుకు వెళుతున్నారు.

ఈ కొత్త తరానికి శ్రమ, దూరదృష్టి ఉన్నప్పటికీ, పొదుపు అలవాటు మాత్రం తగ్గిపోతోంది. జీతం వచ్చిన వెంటనే ఖర్చు చేయడం, లేదా ఇన్స్టంట్ రివార్డ్ కోసం పెట్టుబడుల వైపు మొగ్గుచూపడం ఎక్కువైంది. ఈ తత్వం వారిని స్టాక్ మార్కెట్ వైపు తీసుకెళ్తోంది. అటు రియల్ ఎస్టేట్, గోల్డ్ వంటి సంప్రదాయ పెట్టుబడుల కంటే మార్కెట్ ఎక్కువ లభ్యం కలిగిస్తుందని భావిస్తున్నారు.

మరొక ఆశ్చర్యకరమైన మార్పు ఏమిటంటే, ఇప్పటి మార్కెట్లో మహిళల పాత్ర విస్తరిస్తోంది. గతంలో ఆర్థిక విషయాల్లో వెనుకబడ్డ మహిళలు ఇప్పుడు స్వయంగా ట్రేడింగ్కి దిగి, అనుభవం పెంచుకుంటున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ వాతావరణం, డిజిటల్ లెర్నింగ్ వల్ల వారు కూడా స్టాక్ మార్కెట్ను అర్థం చేసుకుంటున్నారు. ముఖ్యంగా యువతిలో ఆర్థిక స్వాతంత్ర్యం పట్ల వచ్చిన అవగాహన, పెట్టుబడులు పెడుతూ భవిష్యత్ భద్రత కోసం ముందడుగు వేస్తున్నారు.

మరోవైపు, యాప్లు, ఫిన్టెక్ కంపెనీలు కూడా ఈ మార్పును వేగవంతం చేశాయి. గ్రో,జెరోదా, ఏంజెల్ వన్ వంటి యాప్లు ట్రేడింగ్ను నిమిషాల వ్యవధిలో ప్రారంభించేందుకు అవకాశం ఇస్తున్నాయి. నేరుగా బ్యాంక్ లింక్ చేసుకుని, ట్రేడింగ్ ప్రారంభించగలిగే సౌలభ్యం వలన ఎవరు అయినా ప్రారంభించగలగుతున్నారు. ఉచిత డెమాట్ అకౌంట్లు, స్టాక్ సూచనల తో ఈ యాప్లు యువతను మరింతగా ఆకర్షిస్తున్నాయి. అంతేకాదు, యువత చాలా మందికి ఉద్యోగ భద్రత లేని కాలంలో జీవిస్తున్నారు. స్టార్ట్స్ సంస్కృతి, ఫ్రీలాన్సింగ్ వృత్తులు పెరిగిన వేళ, స్థిర ఆదాయ మార్గాలపై ఆసక్తి పెరిగింది. అందుకే స్టాక్ మార్కెట్ ఒక ప్రత్యామ్నాయ ఆదాయ మార్గంగా మారింది.

ఇంకా చెప్పాలంటే, ఈ రోజుల్లో ఫైనాన్షియల్ లిటరసీ పాఠశాల స్థాయి నుంచే ప్రారంభమవుతోంది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, పాఠశాలలు ఫైనాన్షియల్ అవగాహన పాఠ్యాంశాలను అందిస్తున్నాయి. దీనివల్ల యువతకు చిన్న వయస్సులోనే పెట్టుబడి సంబంధిత జ్ఞానం పెరుగుతోంది. ఇది భారత ఆర్థిక భవిష్యత్తుకి మంచిదే అని చెప్పవచ్చు.

ప్రస్తుతం యువత పెట్టుబడులు పెడుతున్న ప్రధాన రంగాలు టెక్నాలజీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఫైనాన్స్, ఎఫ్ఎంసిజి వంటి ప్రాధాన్య రంగాలవైపు మొగ్గు చూపుతున్నారు. ప్రముఖ కంపెనీలు, స్టార్టప్ ఆధారిత వృద్ధి, గ్లోబల్ ట్రెండ్స్ వంటి అంశాల ఆధారంగా స్టాక్స్ను ఎంపిక చేస్తున్నారు. వారు గత ట్రేడింగ్ డేటా, కంపెనీ నికర లాభాలు, క్వార్టర్ రిజల్ట్స్ వంటి అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటున్నారు. ముఖ్యంగా టెక్ రంగం యువతకు అత్యంత ఆకర్షణీయంగా మారింది. ఇన్ఫోసిస్ ,టిసియస్ ,విప్రో వంటి దిగ్గజ కంపెనీలతో పాటు, కొత్తగా వచ్చిన కంపెనీలను కూడా వారు గమనిస్తున్నారు. ప్రపంచం అంతటా టెక్ ఆధారిత మార్కెట్ పెరుగుతుండటం వల్ల దీన్ని భవిష్యత్తులో మంచి అవకాశంగా చూస్తున్నారు. ఇదే తరుణంలో ఫార్మా రంగం కూడా యువతను ఆకర్షిస్తోంది. కరోనా తరువాత ఔషధ రంగానికి పెరిగిన డిమాండ్, మౌలిక సదుపాయాలు పెరగడం వంటి అంశాల వలన ఈ రంగానికి పెట్టుబడిదారుల ఆకర్షణ ఎక్కువైంది. సిప్లా, డాక్టర్ రెడ్డీస్ వంటి కంపెనీలు యువ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అంతేకాకుండా, గ్రీన్ ఎనర్జీ రంగం యువతలో పెరుగుతున్న చైతన్యాన్ని సూచిస్తుంది. భవిష్యత్తు దృష్ట్యా సౌరశక్తి, పవనశక్తి వంటి పునరుత్పాదక శక్తులపై ప్రభుత్వాలు ప్రోత్సాహం చూపుతున్నాయి. ఈ రంగాల్లో పెట్టుబడి పెడితే అది దీర్ఘకాలిక లాభాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. ఇంకొన్ని సందర్భాల్లో, స్టాక్ మార్కెట్తో పాటు మ్యూచువల్ ఫండ్స్, సిప్ ,ఈ టి ఎఫ్ లాంటి ఆప్షన్లను యువత అనుసరిస్తున్నారు. కారణం , వీటిలో గణనీయమైన రిస్క్ కంట్రోల్ ఉండటం, డైవర్సిఫికేషన్ అవకాశాలు ఉండటం. ఈ మార్గాల్లో పెట్టుబడులు పెడుతూ వారు మెల్లగా మార్కెట్కి అలవాటు పడుతున్నారు.

ఇక వ్యూహాల విషయానికొస్తే, యువత ఎక్కువగా "బై అండ్ హోల్డ్ " లేదా "స్వింగ్ ట్రేడింగ్ " వంటి వ్యూహాలను అనుసరిస్తున్నారు. కొంతమంది "ఇంట్రా డే " ట్రేడింగ్ వైపు కూడా వెళుతున్నారు కానీ ఎక్కువ మంది దీర్ఘకాలిక పెట్టుబడులపైనే దృష్టి పెట్టారు. ఈ దృష్టిలో వారు ముఖ్యంగా కంపెనీ యొక్క ఆదాయ వృద్ధి, లాభాల స్థిరత, భవిష్యత్ ప్రణాళికలు వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. దీంతో పాటు, యువత యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ఫిన్టెక్ ఇన్ఫ్లుయెన్సర్లు ద్వారా సలహాలు తీసుకుంటూ స్టాక్ మార్కెట్ మీద అవగాహన పెంచుకుంటున్నారు. కొంతమంది ఈ విషయాన్ని శ్రద్ధగా అర్థం చేసుకుంటూ జాగ్రత్తగా పెట్టుబడులు పెడతారు, మరికొంతమంది మాత్రం హడావుడిగా పెట్టుబడి పెట్టి నష్టపోతున్నారు. దీని వల్ల వారికి మరింత జాగ్రత్తగా ఉండే అవసరం ఉంటుంది.

ఇప్పటి తరం యువతకు ముందు తరాలకంటే భిన్నమైన ఆలోచనా విధానం ఉంది. గతంలో పెట్టుబడిని అంటే భూములు, బంగారం లేదా ఫిక్స్ డిపాజిట్లు మాత్రమే అని భావించేవారు. కానీ నేటి యువత ఆర్థిక స్వేచ్ఛ కోసం, తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం పొందే మార్గంగా స్టాక్ మార్కెట్ను చూస్తున్నారు. ఇది కేవలం డబ్బు సంపాదన కోసం కాదు, వారు తమ ఆర్థిక భద్రతను స్వయంగా నిర్మించుకోవాలనే తపనకూడా. సాధారణంగా మార్కెట్లో పెట్టుబడి అంటే ఒక రకమైన రిస్క్ అనిపిస్తుంది. కానీ ఈ రోజు యువత ఆ "రిస్క్" అనే పదాన్ని ఒక అవకాశంగా చూస్తోంది. వారిలో ఒక భావన ఏర్పడింది. "జీవితం అంతా సేఫ్ ప్లే చేస్తే అభివృద్ధి ఉండదు." అన్న అభిప్రాయం కూడా నేటి యువతలో ఉంది. అందుకే చాలామంది స్టాక్ మార్కెట్ను ఫైనాన్షియల్ అడ్వెంచర్గా తీసుకుంటున్నారు. దీనికి తోడు సోషల్ మీడియా, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్లో ఫైనాన్స్ కంటెంట్ క్రియేటర్లు (ఇన్ఫ్లుయెన్సర్లు) సైతం మార్కెట్ పట్ల ఆసక్తిని పెంచుతున్నారు. ఈ ధోరణికి ఇంకొక కారణం, జాబ్ భద్రతలో లేకపోవడం. చాలామంది యువత ఉద్యోగాలు చేసుకుంటూ కూడా 'ప్యాసివ్ ఇన్కమ్' కోసం మార్గాల్ని వెతుకుతున్నారు. ముఖ్యంగా కరోనాకాలం తరువాత ఉద్యోగాలపై ఉన్న అస్థిరతను గమనించిన యువత, స్టాక్ మార్కెట్ను ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా అభివృద్ధి చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఇంకొంతమంది యువత "ఎఫ్ ఓ ఎం ఓ " (ఫియర్ ఆఫ్ మిస్సింగ్ అవుట్ ) భావనతోనూ మార్కెట్లోకి వస్తున్నారు. అంటే, "నాకు తెలిసిన వాళ్లు అందరూ పెట్టుబడి పెడుతున్నారు, వాళ్లందరికీ లాభాలు వస్తున్నాయట%"% నేనేమో చూస్తూ ఉండాలి?" అనే భావన. ఇది కొన్నిసార్లు ఆత్మవిశ్వాసంతో కూడిన ఆరంభం కావచ్చు కానీ కొన్ని సందర్భాల్లో అవివేకమైన నిర్ణయాలకూ దారి తీస్తోంది. అయితే ప్రతి పెట్టుబడి విజయవంతం కాదు. లాభం వచ్చినంత వేగంగా నష్టం వచ్చే అవకాశమూ ఉంది. కానీ యువత ఈ రిస్క్ని ఓ ధైర్యంగా ఎదురు చూస్తోంది. ఇది ఒక పరిపక్వ ఆలోచనకు సంకేతం. మార్కెట్లో నష్టాలను కూడా ఒక "లెసన్"గా తీసుకుంటూ, మళ్లీ మళ్ళీ నేర్చుకుంటూ ముందుకెళుతున్నారు. సమాజంలో ఈ మార్పు వల్ల వస్తున్న ప్రభావాలు విశేషమైనవే. యువత ఆర్థికంగా స్వతంత్రంగా మారుతున్నది. తల్లిదండ్రుల మీద ఆధారపడకుండా స్వయంగా ఆదాయ మార్గాలు నిర్మించుకుంటున్నారు. మానసిక ంగా వారు మరింత శక్తివంతంగా మారుతున్నారు. ఇది కుటుంబాల్లోనూ ఒక మార్పును తీసుకువస్తోంది. ఇప్పటి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల స్టాక్ మార్కెట్ మక్కువను అర్థం చేసుకోవడమేకాక, కొందరు కలిసి పెట్టుబడి పెట్టే స్థితికి చేరారు.

ఇప్పటి యువతలో స్టాక్ మార్కెట్ పట్ల పెరుగుతున్న ఆసక్తి ఒక్క ఆర్థిక ప్రయోజనాల కోసమే కాకుండా, వారు స్వయం ఆధారితంగా మారాలన్న ఆవేశంతో కూడి ఉంది. గతంలో రిస్క్గా భావించబడిన ఈ రంగం, ఇప్పుడు యువతలో ఒక సాధారణ ఆర్థిక సాధనంగా మారింది. దీని వెనుక గల ప్రధాన కారణాలు డిజిటల్ యాప్ల సౌలభ్యం, సోషల్ మీడియా ప్రభావం, పెరుగుతున్న ఆర్థిక అవగాహన, ప్యాసివ్ ఆదాయ అవసరం, ఉద్యోగ భద్రతలపై అనిశ్చితి, మరియు "సేఫ్ ప్లే" కంటే త్వరిత ఆర్థిక అభివృద్ధి పట్ల ఆకాంక్ష, అన్నీ కలిసి ఉన్నాయి. ఇకపోతే, మహిళలు సైతం ఇప్పుడు ఈ రంగంలో అధిక సంఖ్యలో పాల్గొంటుండటం, సమాజంలో వస్తున్న ఆర్థిక స్వాతంత్ర్య దిశలో పెద్ద అడుగుగా పరిగణించాలి. గ్రామీణ యువత కూడ మార్కెట్కు దగ్గరవడమంటే, ఆర్థిక వ్యవస్థపై ఒక సుస్థిరమైన ప్రభావం పడుతోంది. అయితే ఇది సానుకూల మార్పు అయినప్పటికీ, సరైన మార్గనిర్దేశం, ఆర్థిక విద్య, నియమిత పెట్టుబడి పద్ధతులు, మరియు అప్రమత్తత అత్యవసరం.

స్టాక్ మార్కెట్ ఇప్పుడు యువత చేతుల్లో ఉన్న ఒక శక్తివంతమైన ఆయుధంలా మారింది. దీన్ని సరైన దిశగా ఉపయోగిస్తే వారి భవిష్యత్తు మాత్రమే కాకుండా, దేశ ఆర్థిక భద్రతకూ మెరుగైన మార్గం ఏర్పడుతుంది. అయితే, త్వరిత లాభాల పట్ల ఆకర్షితులై అజాగ్రత్తగా వ్యవహరిస్తే, అది హానికరమైన మార్గంగా కూడా మారవచ్చు. కనుక యువత ఆత్మవిశ్వాసంతో పాటు ఆచితూచి అడుగులు వేస్తూ, మార్కెట్ను నేర్చుకుంటూ ముందుకెళ్తే, అది వ్యక్తిగత అభివృద్ధికి తోడుగా, దేశ అభివృద్ధికి బలమైన ఆర్థిక కౌశలం అవుతుంది.

## జలయుద్ధంలో చైనాకి భారత్ చెక్ పెట్టగలదా?

చైనా భౌగోళిక పరంగా గొప్ప దేశమే కాకుండా, వ్యూహాత్మకంగా నీటిని ఆయుధంగా ఉపయోగించడంలోనూ ముందుంటోంది. గత కొన్ని దశాబ్దాలుగా చైనా తన సరిహద్దుల్లో ఉన్న నదులపై భారీ డ్యామ్లను నిర్మిస్తూ, వాటిని రాజకీయ ఒత్తిడి సాధనంగా మార్చుకునే పనిలో ఉంది. ఈ వ్యూహం ద్వారా చైనా దిగువ దేశాలైన భారత్, బంగ్లాదేశ్, వియత్నాం, లావోస్, కంబోడియా లపై నేరుగా లేదా పరోక్షంగా ప్రభావం చూపుతోంది.ఇది కేవలం విద్యుత్ ఉత్పత్తి కోసం చేస్తున్నదేం కాదు,నదుల ప్రవాహాన్ని నియంత్రిస్తూ, అవసరమైతే దిగువ దేశాలకు నీటి కొరత ఉండేలా చేసి, వాటిపై ఒత్తిడిని పెంచే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే విధానాన్ని ఇప్పుడు బ్రహ్మపుత్ర నది మీద ప్రయోగించేందుకు చైనా సిద్ధమవుతోంది ఇది భారత్కు భవిష్యత్తులో పెను ముప్పుగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా చైనా టిబెట్ ప్రాంతంలో ప్రారంభించిన బ్రహ్మపుత్ర నదిపై భారీ డ్యామ్ నిర్మాణం భారతదేశానికి గణనీయమైన ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఈ డ్యామ్ నిర్మాణం భారత దేశ జల భద్రతపై ముప్పుగా పరిణమించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బ్రహ్మపుత్ర నది టిబెట్ ప్రాంతంలోని యర్లుంగ్ జాంగ్పో గా ప్రారంభమై, అనంతరం అరుణాచల్ ప్రదేశ్, అస్సాం రాష్ట్రాల మీదుగా బంగ్లాదేశ్కు చేరుతుంది. ఈ నది ప్రవాహంలో జలవనరులపై ఆధిపత్యం సాధించడానికి చైనా ఇటువంటి భారీ ప్రాజెక్టులను నిర్మిస్తోంది.

చైనా ప్రకటించిన ప్రకారం, నింగ్చీ ప్రాంతంలో ఈ కొత్త డ్యామ్ నిర్మాణానికి దాదాపు 1.2 ట్రిలియన్ యువాన్ ఖర్చు చేయనున్నది. ఇది సుమారు 167 బిలియన్ డాలర్లకు సమానం. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టుల్లో ఒకటిగా భావించబడుతోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తరువాత ప్రతి సంవత్సరం దాదాపు 300 బిలియన్ కిలోవాట్ గంటల విద్యుత్ ఉత్పత్తి చేయగలదని అంచనా. దీనివల్ల చైనా తూర్పు టిబెట్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచగలదని చెబుతున్నారు. కానీ ఇదంతా ఆర్థిక అభివృద్ధి పేరుతో చైనా తన జలాధికారం స్థిరపరచడానికి తీసుకున్న వ్యూహాత్మక చర్య అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశానికి అత్యంత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే, చైనా అవసరమైతే ముందస్తు హెచ్చరికలు లేకుండా డ్యామ్లో నిల్వ ఉన్న నీటిని వదిలిపెట్టి దిగువ ప్రాంతాల్లో పెను వరదలను సృష్టించగలదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది ముఖ్యంగా భారతదేశంలోని అస్సాం మరియు అరుణాచల్ప్రదేశ్ రాష్ట్రాలపై తీవ్రమైన ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఆ ప్రాంతాల్లో లక్షలాది ప్రజల జీవనోపాధి ఈ నదిపై ఆధార పడి ఉంటుంది. సకాలంలో నీటి విడుదల లేకపోతే, అనేక సమస్యలు తలెత్త వచ్చు. ఒకవేళ అకస్మాత్తుగా ఎక్కువగా వదిలితే విపత్తుగా మారే అవకాశముంది. ఇంకా, ఈ డ్యామ్ నిర్మాణం వల్ల నది ప్రవాహం మారడం, సిల్ట్ మూలంగా నేల భూసారత తగ్గిపోవడం వంటి పర్యావరణ సమస్యలు కలుగుతాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇది ఆ ప్రాంతంలో ఉన్న జీవ వైవిధ్యానికి పెద్దముప్పుగా మారుతుంది. అస్సాం మరియు అరుణాచల్ ప్రాంతాల్లో సున్నితమైన పర్యావరణ వ్యవస్థలు ఉన్నాయి. ఈ ప్రవాహ మార్పులు అక్కడి వృక్షజాలం, జంతువుల జీవన స్థితిగతులపై తీవ్ర ప్రభావం చూపగలవు. అంతేగాక, భవిష్యత్తులో ఈ నీటి ప్రాజెక్టులను చైనా భారతదేశంపై రాజకీయ ఒత్తిడిగా ఉపయోగించే అవకాశం కూడా లేకపోలేదు.

భారత ప్రభుత్వం ఇప్పటికే ఈ విషయాన్ని తీవ్రమైన జల భద్రతా ప్రమాదంగా భావిస్తూ, తమ ఆందోళనను చైనా ముందు రాజకీయ చర్చల ద్వారా వ్యక్తం చేసింది. అయితే చైనా ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదు. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టు అంతర్గత అభివృద్ధి ప్రయోజనాల కోసం మాత్రమేనని చెబుతోంది. కానీ చైనాకు పూర్వంలో కూడా బ్రహ్మపుత్ర వంటి అంతర్జాతీయ నదులపై తమ ఆధిపత్యం కోసం ఇటువంటి ప్రయత్నాలు చేసిన చరిత్ర ఉంది. ఈ పరిస్థితుల్లో భారత్ బలమైన వ్యూహాలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. మొదటిగా, ఈ సమస్యను అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తి చైనా చర్యలపై బాధ్యత వహించేలా చేయాలి. రెండవది, దక్షిణాసియా దేశాలతో కలసి జలవనరుల పరిరక్షణ కోసం ఒక సాధారణ మోడల్ రూపుదిద్దుకోవాలి. మూడవది, శాస్త్రీయ అధ్యయనాల ద్వారా భారతభాగంలోని బ్రహ్మపుత్ర నది ప్రవాహాన్ని జాగ్రత్తగా అంచనా వేస్తూ ముందస్తు హెచ్చరికలు అందించే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలి.

ఈ పరిణామాలను చూస్తే ఒకటి మాత్రం స్పష్టమవుతుంది. చైనా ప్రస్తుతం కేవ లం సైనిక శక్తి ద్వారానే కాదు, జలవనరుల ఆధారంగా కూడా కొత్త రకం వ్యూహ యుద్ధానికి సిద్ధమవుతోంది. ఇది భౌగోళిక రాజకీయాల ఆధునిక రూపమే. ఇలాంటి పరిణామాల్లో భారత్ కేవలం రక్షణాత్మకంగా కాదు, వ్యూహాత్మక దిశగా కూడా ముందుకు సాగాలి. చైనా చేసే ప్రతి అడుగును గమనిస్తూ, భారత్ తన ప్రయోజనాలను రక్షించడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం ఇది. చైనా బ్రహ్మపుత్ర నదిపై నిర్మిస్తున్న భారీ డ్యామ్ వల్ల మనకే కాదు, పొరుగుదేశాలకి కూడా తీవ్రమైన సమస్యలు తలెత్తాయి. భారతదేశం, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ వంటి దేశాలు కలిసి ఈ సమస్యపై ఐక్యంగా నిలబడటం చాలా అవసరం. ఒంటరిగా మనం దీనిని ఎదుర్కోవడం చాలా కష్టం. అందుకే పక్క దేశాలతో కలిసి, పరస్పర సహకారం పెంచుకొని చైనా జల వ్యూహాలకు గట్టి ప్రతిఘటన ఇవ్వాలి. ప్రపంచ వేదికలపై కలిసి చైనా చర్యలను వ్యతిరేకించి, అంతర్జాతీయ నీటి నిబంధనలు, ఒప్పందాలు అమలు చేయించేందుకు ఒత్తిడి చేయాలి. ఇలాగే మాత్రమే మన జల వనరుల భద్రతను కాపాడుకోవచ్చు. మన దేశం, పొరుగువారితో కలిసి ఉంటేనే జలయుద్ధం వంటి ప్రమాదాలను నివారించగలం. ఐక్యంగా వ్యవహరించడం వల్ల భవిష్యత్తులో శాంతి, అభివృద్ధిని సాధించగలం. నీరు దేశానికి ,నాగరికతల అభివృద్ధికి, జనానికి ముఖ్యమైన వనరు. ఆ నీటిని ఎవరైనా ఆయుధంగా ఉపయోగిస్తే అది పెద్ద ముప్పుగా మారుతుంది. చైనా చేస్తున్న డ్యామ్ నిర్మాణం మన భవిష్యత్తుకే సవాలు. అందుకే మనం ఐక్యంగా నిలబడాలి. అంతర్జాతీయంగా, ప్రాంతీయంగా కలిసి చైనా నీటి నియంత్రణ ప్రయత్నాలను ఆపేందుకు కృషి చేయాలి. నీటిని కాపాడటం మన దేశ భద్రతకు, అభివృద్ధికి కీలకం.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ... మళ్లీ చక్కెర పరిమళిస్తుందా?

**మన్నారం నాగరాజు**
**95508 44433**

■ దేశ పురాతన చక్కెర కర్మాగారంగా ప్రసిద్ధి ■ వేలాది మంది రైతులకు బాసటగా నిలచిన నాటి నిజాం సర్కారు ■ "షుగర్ బౌల్ ఆఫ్ తెలంగాణ"గా బోడన్ మారటానికి కారకం ■ నిర్వహణ లోపాలతో పాటు రాజకీయ ప్రేరణతో ప్రయివేటు పరం ■ ప్రైవేటీకరణ ఒప్పం రద్దుచేసి ప్రభుత్వం నిర్వహిస్తామన్న కాంగ్రెస్ హామీ గాలికి ■ కార్మిక వర్గాల ఆందోళనలు పట్టించుకోని ప్రభుత్వాల అధినేతలు

నిజాం షుగర్ ఫ్యాక్టరీ భారతదేశంలో పురాతనమైన మరియు ప్రసిద్ధి చెందిన చక్కెర కర్మాగారాల్లో ఒకటి. ఇది 1937లో అప్పటి నిజాం ప్రభుత్వ హయాంలో నిర్మించబడింది. నిజాం మిర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ కర్మాగారం నిజాంసాగర్ ప్రాజెక్ట్ సమీపంలోని బోడన్ వద్ద, నిజామాబాద్ జిల్లాలో స్థాపించబడింది. ఫ్యాక్టరీ స్థాపనతో బోడన్ పట్టణం "షుగర్ బౌల్ ఆఫ్ తెలంగాణ"గా ప్రసిద్ధి చెందింది. ఈ ఫ్యాక్టరీ మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతా లకు ఎంతో ఉపయుక్తంగా ఉండి, వేలాది రైతులకు ఉపాధిని కల్పించింది. స్థానిక చెరుకు రైతులకు ఇది ప్రధాన ఆదాయ వనరుగా మారింది. 1980ల వరకూ ఈ సంస్థ అభివృద్ధి చెందుతూ, దేశంలోనే అత్యుత్తమ పబ్లిక్ సెక్టార్ షుగర్ ఫ్యాక్టరీగా గుర్తింపు పొందింది. 1990ల తర్వాత ప్రభుత్వం నిర్వహణ లోపాలతో పాటు రాజకీయ ప్రేరణతో దీని పనితీరు క్షీణించింది. 2002లో అది బహిరంగ రంగం నుండి ప్రైవేటు రంగానికి బదలాయించబడింది. అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీను పీచన్ కంపెనీకి విక్రయించిం ది. అప్పటి నుంచీ కార్మికులు, రైతులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. ప్రభుత్వ హస్త లేకపోవడం వల్ల పరిశ్రమ నశించిపోయింది.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ చరిత్ర అంటే రైతుల కలల చరిత్ర, ఉద్యోగుల ఆశల చరిత్ర. ఇది ఓ పరిశ్రమ కేవలం ఉత్పత్తి కేంద్రం మాత్రమే కాకుండా, ఒక ప్రాంత ఆర్థికాభివృద్ధికి నాంది అయిన అస్తిత్వం. తెలంగాణలోని బోడన్లో ఉన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎప్పుడు రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో ప్రత్యేక స్థానం దక్కించుకుంది. నిజాం హయాంలో స్థాపితమైన ఈ ఫ్యాక్టరీ దశాబ్దాల పాటు వేలాది మంది రైతులకు, కార్మికులకు జీవనాధారంగా నిలిచింది. కానీ 2000 తర్వాత ఈ ఫ్యాక్టరీ మూతబడటం, ఆ తర్వాత ప్రైవేటీకరణ ప్రయత్నాలు, కార్మి కుల నిరసనలు, రైతుల ఆందోళనలుఇవన్నీ దీనిని ఒక రాజకీయ ఎజెండాగా మార్చేశాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో NSF పునరుద్ధరణ ముఖ్యమైన డిమాండ్గా వచ్చింది. KCR సైతం ఉద్యమంలో భాగంగా "నిజాం షుగర్ను ప్రభుత్వ యాజమాన్యంలోకి తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత BRS ప్రభుత్వం ఈ హామీని నెరవేర్చలేకపోయింది. ఫ్యాక్టరీ యాజమాన్యం విషయంలో స్పష్టత లేకపోవడం, నష్టాలు, అప్పులు, రాజకీయ ఒత్తిళ్లు ఇవన్నీ దీనిని మరింత క్లిష్టం చేశాయి. నిజాం షుగర్స్ ఫ్యాక్టరీల అంశం గత ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ప్రచారాస్త్రంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాన ప్రతి పక్షపార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు తాము అధికారంలో కి వస్తే వంద రోజుల్లో మూత పడ్డ



నిజాం షుగర్స్ఫ్యా క్టరీలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిపిస్తామని హామీలు ఇస్తున్నాయి. కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని విమర్శిస్తున్నాయి. అయితే బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఈ విషయంలో నోరు విప్పడం లేదు. రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా బోధన్ సమీపంలోని శక్కర్ నగర్, జగిత్యాల జిల్లా మెట్పల్లి, మెదక్ జిల్లా మెదక్ మండలం మంబోజిపల్లిలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ లు 2002 సంవత్సరం వరకు బాగానే నడిచాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో టీడీపీ ప్రభుత్వం నష్టాల సాకుతో 2002లో ఫ్యాక్టరీలను ప్రైవేటీకరించింది. జాయింట్ వెంచర్గా ఫ్యాక్టరీలను నిర్వహించేందుకుడెల్టా పేపర్ మిల్ యాజమాన్యానికి అప్పగించిం ది. 2004 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శాసనసభా సంఘం ఫీల్డ్ విజిట్ చేసింది. ఫ్యాక్టరీల స్థితిగతులు పరిశీలించి, చెరుకు రైతులు, కార్మికు లతోమాట్లాడిం ది. ప్రైవేటీకరణ ఒప్పందాన్ని రద్దుచేసి ఫ్యాక్టరీలను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని 2008లో నివేదిక సమర్పించింది. అయితే ఇది అమలుకు నో చుకోలేదు.

**వంద రోజుల్లోనే స్వాధీనం చేస్కుంటమన్న కేసీఆర్ :** తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2014 అసెంబ్లీ ఎన్నిక లప్పుడు టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే వంద రోజుల్లో ఫ్యాక్టరీలను ప్రభుత్వ స్వాధీనం చేసుకొని పూర్వవైభవం తీసుకువస్తామని ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ప్రకటించారు. ఎన్నికల్లో విజయం సాధించి టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2015 ఆరంభంలో ఫ్యాక్టరీల స్వాధీన ప్రక్రియ చేపట్టాలని సీఎం అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఫ్యాక్టరీల స్వాధీనానికి చర్యలుమొదలుపెట్టినా అడుగు ముందుకు పడలేదు. తుప్పుపట్టినమెషినరీ..కార్మికుల వలసబాట ముడిసరుకు, నీటి కొరతతో ఫ్యాక్టరీలు నడపలేని పరిస్థితి ఉందని నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్ (ఎన్డీఎస్ఎల్) మేనేజ్ మెంట్ బోర్డు 2015 డిసెంబర్ 23న లే ఆఫ్ ప్రకటించింది. దీంతో మెట్పల్లి, శక్కర్ నగర్, మంబోజిపల్లి ఫ్యాక్టరీ యూనిట్లు మూతపడ్డా యి. ఫ్యాక్టరీలను అమ్మి బ్యాంకు అప్పులు, కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్) తీర్పు ఇచ్చినప్పటికీ అమలు కాలేదు. మూతపడి 10 ఏండ్లవుతుండడంతో వినియోగంలో లేక ఫ్యాక్టరీల్లోని మెషినరీ తుప్పుపట్టి పా డైపోయింది. పెద్ద పెద్ద గోడౌన్లు వృథాగా మిగిలాయి. ఉద్యోగులు, కార్మికులు నివసించేందుకు నిర్మించిన బంగ్లాలు, క్వార్టర్లు, గెస్ట్ హౌజ్ లు శిథిలమవుతున్నా యి. ఫ్యాక్టరీ ఆవరణల్లో తుమ్మచెట్లు మొలిచి చిన్నపా టి అడవులను తలపిస్తున్నాయి. సుమారు రూ.500 కోట్లకు పైగా విలువైన వందలాది ఎకరాల భూములు ఎందుకు పనికి రాకుండా పోయాయి. ఫ్యాక్టరీలు మూతపడడంతో ఉద్యోగాలు పోయి, ఉపా ధి దొరక్క ఎంతోమంది కార్మికులు చెట్టుకొకరు పుట్టకొకరు అన్నట్టు బతుకు దెరువుకోసం వలస బాట పట్టారు. మనోవేదనతో కొందరు కార్మికులు గుండెపోటుతో, మరికొందరు అనారోగ్యంతో కన్నుమూశారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ NSF పునరుద్ధరణ చర్చల్లోకి వచ్చింది. మంత్రి సీతక్క సహా పలువురు నేతలు ఈ ఫ్యాక్టరీను తిరిగి ప్రారంభించాలని కోరుతున్నారు. రైతులు కూడా తమ పంటకు గిట్టుబాటు ధర రావాలంటే ఫ్యాక్ట రీ తిరిగి పనిచేయాల్సిందేనని అభిప్రాయపడుతున్నారు. కానీ దీనికోసం మౌలిక సదుపాయాల మరమ్మతులు, పాత అప్పుల పరిష్కారం, సాంకేతిక మౌలిక వనరుల సమీకరణ అవసరం. ఇకతెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి పునః ప్రారంభంపై అనేక ఆశలు, ఆందోళనలు ముసురుకున్న ఒక పరిశ్రమ ఏ నిజాం షుగర్ ఫ్యాక్టరీ. ఇది ఒక ఫ్యాక్టరీ కాదు, ఎందరో కార్మికులకు జీవనాధారం.

(మిగతా రేపటి సంచికలో)

# టెక్నాలజీకి భక్తి బలి కాకూడదు

తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం అనేది కోట్లాది మంది హిందూ భక్తుల జీవిత లక్ష్యంగా మారిన పవిత్రతతో కూడిన ఆధ్యాత్మిక యాత్ర. ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ శ్రద్ధతో, నమ్మకంతో పాల్గొంటారు. దేశమంతటా మరియు ప్రపంచవ్యాప్తంగా అనేక భక్తులు తిరుమలకు వచ్చి శ్రీవారి కృపను పొందాలనుకుంటారు. ఈ ఆధ్యాత్మిక యాత్రను సులభతరం చేయడం, భక్తులకు ఏ విధంగానైనా ఇబ్బందులు కలగకుండా చూడడం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రధాన బాధ్యత. ఈ క్రమంలో ఒకప్పుడు ప్రారంభించిన 'ఈ-దర్శన్' కేంద్రాలు ఎంతో కాలం పాటు భక్తులకు సహాయకరంగా నిలిచాయి. కానీ గత ఏడు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా 100కు పైగా ముఖ్య ప్రాంతాల్లో ఉన్న ఈ కేంద్రాలను పూర్తిగా మూసివేయడం వల్ల లక్షలాది సామాన్య భక్తులకు అనేక అడ్డంకులు ఏర్పడ్డాయి. భక్తుల ప్రయాణం ఆధ్యాత్మిక పథంగా కాకుండా ఒక నిరాశాజనకమైన సమస్యల యాత్రగా మారుతోంది.

'ఈ-దర్శన్' కేంద్రాల మూసివేత అనేది సాధారణమైన పరిపాలనా చర్య కాదు. ఇది లక్షలాది మంది సామాన్య ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష ప్రభావాన్ని చూపే నిర్ణయం. గతంలో ఈ కేంద్రాల ద్వారా భక్తులు స్వయంగా తమ పట్టణ , జిల్లా కేంద్రాల ద్వారా దర్శన టికెట్లు, ఆర్జిత సేవల టికెట్లు మరియు వసతి గదుల బుకింగ్ చేసుకునే సదుపాయం కలిగి ఉండేవారు. అంతేకాదు, ఇందులో పని చేసే టీటీడీ సిబ్బంది భక్తులకు సహాయంగా ఉండి అవసరమైన సమాచారం అందించేవారు. పెద్దవారికి, వికలాంగులకు, టెక్నాలజీపై అవగాహనలేని వారికి ఇది ఒక దైవ ప్రసాదంగా భావించవచ్చు. అయితే ప్రస్తుతం టీటీడీ టికెట్లను పూర్తిగా ఆన్లైన్ విధానంలో మాత్రమే అందిస్తోంది. అంటే భక్తులు తిరుమల దర్శనానికి ముందు మూడు నెలల పాటు వేచి ఉండి, ఆన్లైన్లో టికెట్ పొందాల్సిన అవసరం ఏర్పడింది. ఇది సాంకేతికంగా అందరికీ సాధ్యపడే పని కాదు. స్మార్ట్ఫోన్లులేని వారు, ఇంటర్నెట్ బాగా వాడలేని వారు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారు, లేదా చదువురాని వృద్ధులు %- వీరంతా తిరుమల దర్శనం పొందేందుకు ఇప్పుడు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితిలో, చాలా మంది భక్తులు స్థానికంగా ఉన్న ఇంటర్నెట్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. కానీ అక్కడ వారు అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మరికొంతమంది మధ్యం మార్గాల్లో మోసపోతున్నారు. దర్శనానికి ఉచితంగా లేదా తక్కువ ధరకు లభించాల్సిన టికెట్ల కోసం వేల రూపాయలు చెల్లించే పరిస్థితులు కనబడుతున్నాయి. వీటితో పాటు వికలాంగులు, వృద్ధులు, గర్భిణులు వంటి ప్రత్యేక వర్గాల భక్తులకు కూడా టికెట్లను పూర్తిగా ఆన్లైన్ ద్వారా మాత్రమే అందించడం వల్ల వారు ప్రత్యక్షంగా తిరుమల కొండపైకి వచ్చి టికెట్ల కోసం వేచి ఉండాల్సి వస్తోంది. ఇది వారి ఆరోగ్యానికే కాకుండా భక్తి భావనకూ ఎదురుదెబ్బలాంటిదే. టీటీడీ తమ సేవలన్నింటిని ఆన్లైన్లోకి మార్చడం ఒక ఆధునికీకరణ చర్యగా భావించవచ్చు. కానీ ప్రతి ఆధునికతను ప్రజల అవసరాలకు అనుగుణంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. అన్ని వర్గాల ప్రజలు ఒకే స్థాయిలో డిజిటల్ ప్రపంచాన్ని వాడలేరు. భక్తులలో చాలా మంది పేదలు, గ్రామీణ ప్రాంతాలవారు, వృద్ధులు, నిరక్షరాస్యులు ఉంటారు. వీరందరికీ ఆన్లైన్ టికెట్ల ప్రక్రియ పూర్తి చేయడం చాలా కష్టంగా మారుతుంది. వారు అవసరమైన సమాచారం పొందడానికే కాదు, సరైన విధంగా గది బుకింగ్ చేసుకోవడానికి కూడా ఇతరులపై ఆధారపడుతున్నారు. ఇది వారిని ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. భక్తుల ఈ పరిస్థితిని గుర్తించి, తిరిగి ప్రత్యక్ష సేవల విధానాన్ని అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో, ఒక ప్రత్యేకమైన పథకాన్ని రూపొందించి, భక్తులందరికీ టికెట్లను పునరుద్ధరించిన 'ఈ-దర్శన్' కేంద్రాల ద్వారా అందించే విధంగా టీటీడీ కార్యాచరణ రూపొందించాలి. ప్రతి జిల్లాలో కనీసం ఒకటి, ప్రధాన పట్టణాల్లో మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా భక్తుల సమస్యలకు పరిష్కారం చూపవచ్చు. తిరుమల యాత్ర అనేది ఒక ఆధ్యాత్మిక యాత్ర. భక్తులు తమ మనోభావాలను, శ్రద్ధను తీసుకొని స్వామివారి సన్నిధికి చేరుకుంటారు. అలాంటి యాత్రను ఆధునిక సాంకేతికత పేరుతో ఒక 'టెక్నికల్ కాంప్లికేషన్'గా మార్చకూడదు. ప్రతి భక్తుడూ సమానంగా స్వామివారి దర్శనం పొందే హక్కు కలిగి ఉన్నాడు. ప్రత్యక్ష టికెట్ల విక్రయ కేంద్రాలు లేకుండా, భక్తులను ఆన్లైన్కు పరిమితం చేయడం వల్ల, వారి ఆధ్యాత్మిక యాత్ర అర్థరహితంగా మారుతోంది. కొన్ని నిమిషాల్లోనే అన్ని టికెట్లు బుక్ అయిపోవడం, సర్వర్లు డౌన్ కావడం, ఫోన్లో రాకపోవడం వంటి సమస్యలు ప్రతి రోజు ఎదురవుతున్నాయి. అలాంటి సమయంలో భక్తులు స్వామిని దర్శించాలన్న ఆకాంక్షను వదులుకుంటున్నారు. ఇది అత్యంత బాధాకరమైన స్థితి. ఈ పరిస్థితి మారాలంటే తిరిగి ప్రత్యక్ష సేవల అందుబాటు రావాలి. 'ఈ-దర్శన్' కేంద్రాలను తిరిగి తెరవడం ఒక ముఖ్యమైన పరిష్కార మార్గం.

**- అప్పన్న గౌనప9, 9440733620**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## కియా కారెన్స్ క్లావిస్ ఇవి బుకింగ్‌లను ప్రారంభించింది



కియా ఇండియా తన మొట్టమొదటి మేడ్-ఇన్-ఇండియా 7-సీటర్ ఎలక్ట్రిక్ వాహనం అయిన కారెన్స్ క్లావిస్ ఇవి కోసం బుకింగ్‌లను ప్రారంభించింది, దీని ధరలు ₹17.99 లక్షల నుండి ప్రారంభమవుతాయి. వినియోగదారులు కియా అధికారిక వెబ్‌సైట్‌లో లేదా డీలర్‌షిప్‌లలో ₹25,000 చెల్లించి ఇవిని బుక్ చేసుకోవచ్చు. కారెన్స్ క్లావిస్ ఇవి రెండు బ్యాటరీ ఎంపికలతో వస్తుంది 42%ఎౌష్ట్ర% యూనిట్ 404 కిమీ పరిధిని అందిస్తుంది మరియు 51.4కిలోవాట్ యూనిట్ 490 కిమీ పరిధిని అందిస్తుంది (ఏఆర్ఏఐ-సర్టిఫైడ్,ఎంఐడిసి సైకిల్). ఇది ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుంది (39 నిమిషాల్లో 10%-%80%), మరియు 4 వేరియంట్‌లు మరియు 6 రంగు ఎంపికలలో లభిస్తుంది.అదాస్ లెవల్ 2 (20 అటానమస్ ఫీచర్లు), 18 హై-సేఫ్టీ ఫీచర్లు మరియు 90-ఫీచర్ కనెక్ట్ చేయబడిన కార్ సూట్‌తో, కారెన్స్ క్లావిస్ ఇవి హై-టెక్, సురక్షితమైన డ్రైవింగ్ అనుభవం కోసం రూపొందించబడింది. లోపల, ఇది 26.62" డ్యూయల్ పనోరమిక్ డిస్ప్లే, యాంబియంట్ లైటింగ్, బాస్ మోడ్, డ్యూయల్-పేన్ సన్‌రూఫ్ మరియు వన్-టచ్ ఎలక్ట్రిక్ టంబుల్ సీట్లను అదనపు సౌలభ్యం మరియు లగ్జరీ కోసం కలిగి ఉంది.క్లావిస్ఇవి కియా యొక్క పెరుగుతున్న ఇవి పర్యావరణ వ్యవస్థ ద్వారా మద్దతు ఇవ్వబడింది, వీటిలో 250ం ఇవి-రెడీ వర్క్‌షాప్‌లు మరియు డిసి ఫాస్ట్ ఛార్జర్‌లతో కూడిన 100ం డీలర్‌షిప్‌లు ఉన్నాయి. అధునాతన సాంకేతికతను అందుబాటులో ఉన్న ఇవి సమర్పణలో మిళితం చేస్తుంది.

### టాటా స్టీల్ ఆశియానా 3.0: ఇంటి నిర్మాణంలో సాంకేతిక మార్పు

టాటా స్టీల్ జూలై 22, 2025న "ఆశియానా 3.0" అనే దేశంలోనే తొలి కంటెంట్-టు-కామర్స్ హోంబిల్డింగ్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించింది. ఇది వ్యక్తిగత గృహ నిర్మాణదారులకు (ఐహెచ్‌బిలు) తక్కువ అనిశ్చితి, మెరుగైన నియంత్రణతో వారి ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేయడంలో సహాయం చేస్తుంది. ఈ నూతన ప్లాట్‌ఫామ్ ఇంటి నిర్మాణ ప్రయాణం మొత్తం అయిదు దశల్లో 31 విభాగాలపై కాటుక పరిమాణంలో సమాచారాన్ని వ్యాసాలు, వీడియోలు, కామిక్ స్ట్రిప్స్, ఇన్ఫోగ్రాఫిక్స్, దృశ్యాల రూపంలో అందిస్తుంది.

ఆశియానా 3.0 ద్వారా వినియోగదారులకు టాటా స్టీల్ గ్రూపు ఉత్పత్తుల సరళమైన యాక్సెస్ మాత్రమే కాకుండా, నిపుణుల అభిప్రాయాలు, మీరే చేయండి ట్యూటోరియల్స్, ప్రాడక్ట్ వీడియోలు కూడా అందుబాటులో ఉంటాయి. ఇంటిని నిర్మించడంలో తగిన వ్యయంతో సమర్థంగా ప్రణాళిక చేయడంలో సహాయపడే స్వయం సహాయక పరికరాలు ఇందులో ఉన్నాయి. వినియోగదారుల శైలి అభిరుచులకు అనుగుణంగా శిల్పవాస్తు ప్రణాళికలు, డిజైన్ క్విజ్‌లు, విజువల్ టూల్స్ ద్వారా ప్రేరణనిచ్చే ఐడియా బోర్డులు కూడా ఈ వెబ్‌సైట్‌లో కలిగి ఉన్నాయి.

ఈ వేదిక వినియోగదారులను మరింతగా ఆకట్టుకునే గేమిఫైడ్ కంటెంట్, ఇంటరాక్టివ్ అనుభవం ద్వారా వారిని దీర్ఘకాలికంగా ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానిస్తుంది. ఈ విధానంతో వినియోగదారుల వ్యయాన్ని తగ్గించడం, బ్రాండ్ విశ్వాసాన్ని పెంపొందించడం మరియు మరింత ఎక్కువ జిఎంవి (గ్రాస్ మెర్చండైజ్ వాల్యూను) సాధించడం లక్ష్యంగా ఉంది. ఇంటి నిర్మాణానికి ప్రేరణ, మార్గనిర్దేశం, ఉత్పత్తుల ఎంపిక మొదలైన వాటన్నింటినీ ఒకే చోట అందించడంతో ఆశియానా 3.0 గృహనిర్మాణదారులకు నమ్మకమైన మిత్రుడిగా మారుతోంది.

### భారతదేశంలో అత్యాకర్షణీయ ఉద్యోగదాతగా టాటా గ్రూప్

టాటా గ్రూప్ 2025లో భారతదేశంలో అత్యాకర్షణీయ ఉద్యోగ బ్రాండ్‌గా నిలిచింది, రాండ్‌స్టాడ్ ఎంప్లాయర్ బ్రాండ్ రీసెర్చ్ నివేదిక ప్రకారం. ఈ సంస్థకు ఉన్న ఆర్థిక స్థిరత్వం, కెరీర్ అభివృద్ధి అవకాశాలు మరియు మంచి ఖ్యాతి ఈ గౌరవానికి కారణంగా ఉన్నాయి. గూగుల్ ఇండియా మరియు ఇన్ఫోసిస్ వరుసగా రెండో, మూడో స్థానాల్లో నిలిచాయి. ఈ సంవత్సరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తొలిసారిగా టాప్ 10లో ప్రవేశించింది, ఇది భారతదేశం నుండి ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ బ్యాంకుగా గుర్తింపు పొందింది.

ఈ నివేదిక ప్రకారం, ఉద్యోగార్థులు వేతనం మాత్రమే కాకుండా, పని-జీవిత సమతుల్యత, సమానత్వం మరియు అభివృద్ధి అవకాశాలను కూడా ప్రధానంగా పరిగణిస్తున్నారు. ముఖ్యంగా జెన్ జీ తరం ఉద్యోగ మార్పుల సంఖ్యను పెంచుతున్నది ం వారిలో 38% గత ఆరు నెలల్లో ఉద్యోగం మార్చారు. ఏఐ వాడకం వేగంగా పెరుగుతోంది, ప్రతి 5 మందిలో 3 మంది ఉద్యోగులు దాన్ని ఉపయోగిస్తున్నారు. అయితే, ఉద్యోగాలు కోల్పోయే భయం ఉన్నప్పటికీ, ఏఐ పట్ల ఆశాజనక దృక్పథం పెరుగుతోంది.

భవిష్యత్‌లో టాలెంట్ కోసం పోటీ మరింత తీవ్రమవుతుంది. సంస్థలు ఉద్యోగుల్లో నమ్మకాన్ని పెంపొందించడానికి, స్థిరమైన అభివృద్ధి అవకాశాలను అందించడానికి మరియు శిక్షణలో మౌలికమైన ప్రాధాన్యతను ఇవ్వాలి. జెన్ జీ మరియు మిలీనియల్స్ సమానత్వం, శిక్షణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు, వీరిలో చాలామంది మైనారిటీ గుర్తింపుతో ఉన్నారు. వారిలో సమాన అవకాశాలు పొందడంపై విశ్వాసం పెరుగుతున్నా, కెరీర్ అభివృద్ధిలో ఇంకా అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో, సంస్థలు వారి ఇవిపి (ఉద్యోగి విలువ ప్రతిపాదన) పునర్నిర్మాణం చేసుకొని ఉద్యోగులను ఆకర్షించాల్సిన అవసరం ఉంది.

### మిల్కీ మిస్ట్ డెయిరీ ₹2,035 కోట్ల ఐపీవో కోసం సెబీకి దరఖాస్తు




భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న ప్యాకేజ్డ్ ఫుడ్ కంపెనీల్లో ఒకటైన మిల్కీ మిస్ట్ డెయిరీ ఫుడ్ లిమిటెడ్ రూ. 2,035 కోట్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) కోసం సెబీకి డ్రాఫ్ట్ రెడ్ హేరింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) సమర్పించింది. ఇందులో భాగంగా రూ. 1,785 కోట్ల విలువైన తాజా షేర్లు జారీ చేయగా, ప్రమోటర్లు సతీష్ కుమార్ టి, అనిత ఎస్ కలిసి రూ. 250 కోట్ల షేర్లను విక్రయించనున్నారు.

తమిళనాడులోని ఈరోడ్‌కు కేంద్రంగా ఉన్న మిల్కీ మిస్ట్, పనీర్, చీజ్, యోగర్ట్, పెరుగు, వెన్న, నెయ్యి, ఐస్‌క్రీమ్ వంటి విలువ ఆధారిత డెయిరీ ఉత్పత్తుల తయారీలో దృష్టిసారించింది. సంప్రదాయ డెయిరీ కంపెనీల మాదిరిగా లిక్విడ్ పాలను విక్రయించకపోవడం వల్ల కంపెనీకి అధిక మార్జిన్లు లభిస్తున్నాయి. ఆటోమేటెడ్ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్లు, ఇంటర్నల్ లాజిస్టిక్స్ వ్యవస్థ, నేరుగా రైతుల నుంచి పాల సేకరణ వంటివి మిల్కీ మిస్ట్‌కు ప్రత్యేక బలాలు.

ఈ ఐపీవో ద్వారా లభించే నిధుల్లో ₹750 కోట్లు రుణాల చెల్లింపుకు, ₹414 కోట్లు పెరుందురై ప్లాంట్ విస్తరణకు, ₹129 కోట్లు కూలింగ్ ఎక్విప్‌మెంట్‌కు వినియోగించనున్నారు. ఆర్థిక సంవత్సరం 25లో కంపెనీ ఆదాయం ₹2,349 కోట్లు (30% సీఏజీఆర్ తో), ఇబిఐటిడిఎ ₹310 కోట్లు, మార్జిన్ 13.2%గా నమోదు కాగా, కొత్త ఉత్పత్తులు ₹511 కోట్ల ఆదాయాన్ని సాధించాయి. రోజుకి 150 మెట్రిక్ టన్నుల పనీర్ ఉత్పత్తి సామర్థ్యంతో మిల్కీ మిస్ట్ దేశంలో అగ్రగామిగా ఉంది.

### హ్యుందాయ్ అరైజ్ ప్రోగ్రాం: భావితర నాయకుల తయారీకి కీలక అడుగు



హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ తిరుచిరాపల్లి మరియు మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ గురుగ్రామ్ తో కలిసి 'అరైజ్ కోర్ టాలెంట్ ప్రోగ్రామ్' ప్రారంభించింది. కంపెనీలోని 100 మంది కీలక ప్రతిభావంతుల కోసం రూపొందించిన ఈ రెండు దశల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం, వారిని భావితర నాయకులుగా తీర్చిదిద్దడాన్ని లక్ష్యంగా చేసుకుంది.

అరైజ్ అంటే విజయం మరియు శ్రేష్ఠత కోసం ఆకాంక్షించే, గుర్తించే వ్యక్తులు. మొదటి దశ ఇప్పటికే ఐఐఎం-టి మరియు ఎండీఐ గురుగ్రామ్ క్యాంపస్‌లలో ప్రారంభమైందిగా కంపెనీ పేర్కొంది. ఈ దశలో నాయకత్వ శిక్షణ, వ్యాపార కేసుల అనలసిస్, మరియు సమస్యల పరిష్కారానికి ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహిస్తున్నారు. రెండో దశను ఆర్థిక సంవత్సరం 2026 మూడవ త్రైమాసికంలో ప్రారంభించనున్నారు.

ఈ ప్రోగ్రాం విద్య, బహిర్గతం, అనుభవం అనే మూడు ప్రధాన మూలాల ఆధారంగా రూపొందించబడింది. ఎంపిక ప్రక్రియలో ఉద్యోగుల ప్రస్తుత పాత్ర, పనితీరు, నాయకత్వ సామర్థ్యం, అనుభవం తదితర అంశాలు పరిగణనలోకి తీసుకుంటారు. ఈ ప్రోగ్రాం ద్వారా హ్యుందాయ్ సంస్థ తాము నమ్మిన "ప్రజలే బలమైన భిన్నత్వం కలిగి ఉంటారు." అనే భావనను సమర్థంగా ముందుకు తీసుకెళుతోంది. అరైజ్ ద్వారా ఉద్యోగుల సాఫ్ట్ స్కిల్స్, వ్యూహాత్మక ఆలోచన శక్తి మరియు కెరీర్ పెరుగుదలకి స్పష్టమైన దారి ఏర్పడనుంది.

## లాభాల్లో ప్రారంభమై... ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు



ముంబయి: క్యూ1 ఫలితాల జోష్‌తో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. అయితే, అమెరికాతో ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడం, ట్రంప్ నిర్దేశించిన గడువు ఆగస్టు 1 దగ్గర పడుతుండడంతో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి.

సెన్సెక్స్ ఉదయం 82,527.43 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,200.34) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,110.63-82,538.17 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 13.53 పాయింట్ల నష్టంతో 82,186.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 29.80 పాయింట్ల నష్టంతో 25,060 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.36గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, టైటాన్, బీఈఎల్, మారుతీ సుజుకీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, రిలయన్స్, ఎల్‌అండ్‌టీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.49 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,396 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి కారణంగా మదుపర్లు రిస్క్ తీసుకోవడంలో జంకు చూపుతున్నారు. ముఖ్యంగా అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత లేకపోవడం, ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించిన ఆగస్టు 1 గడువు దగ్గరపడటంతో గ్లోబల్ మార్కెట్లలో కూడా ఒత్తిడిగా ఉంది. దీనివల్ల విదేశీ పెట్టుబడిదారులు నిఫ్టీ మరియు సెన్సెక్స్ స్టాక్స్ విషయంలో సంయమనం పాటిస్తున్నారు. మరోవైపు, ఐటీసీ, టెక్ మహీంద్రా, ఎల్‌టిఐ మైండ్ట్రీ లాంటి షేర్లు పాజిటివ్‌గా ట్రేడవడంతో మార్కెట్‌లో పాక్షిక స్థిరత్వం కనపడింది.

## మారుతీ జిమ్ సోనిపట్‌లో అడ్మిషన్లు ప్రారంభం




న్యూఢిల్లీ, జూలై 22, 2025: మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్ తమ నాల్గవ జిమ్ (జిమ్ %-% జపాన్-ఇండియా ఇన్స్టిట్యూట్ ఫర్ మాన్యుఫ్యాక్చరింగ్) ను హర్యానాలోని సోనిపట్‌లో ప్రారంభించింది. మాస్టర్ అతుల్ గవర్నమెంట్. ఐటీఐ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో, నాలుగు ట్రేడ్స్ (మెకానిక్ మోటార్ వెహికల్, మెషినిస్ట్, వెల్డర్, ఫిట్టర్) కోసం సంవత్సరానికి 100 మందికిపైగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. సెషన్ సెప్టెంబర్ 2025 నుండి ప్రారంభం కానుంది. జిమ్ సోనిపట్ కోసం కంపెనీ రూ. 10 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టింది.ఈ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ జాతీయ వృత్తి శిక్షణ మండలి (ఎన్‌సివిటి)కి అనుబంధంగా, జపాన్ ఎంఈటిఐ (ఆర్థిక, వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ) అంగీకారంతో పనిచేస్తోంది.

### యుఫ్లెక్స్ కు
#### సుస్థిర ప్యాకేజింగ్‌లో భారతీయ పేటెంట్ వాటర్‌బోర్న్ హీట్ సీల్ కోటింగ్




డిల్లీ-ఎన్‌సీఆర్, జూలై 22, 2025: భారతదేశపు అతిపెద్ద మల్టీనేషనల్ ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్ కంపెనీ యుఫ్లెక్స్ కి, "నీటి ద్వారా తయారు చేయబడిన ఉష్ణ సీల్ పూత కూర్పు మరియు దాని తయారీ ప్రక్రియ"పై భారత ప్రభుత్వ పేటెంట్ (నంబర్ 567989) మంజూరైంది. ఇది పర్యావరణ హితం కలిగిన, రీసైకిలబుల్ ప్యాకేజింగ్ కోసం అభివృద్ధి చేసిన తాజా సాంకేతిక నూతనతగా నిలిచింది.ఈ కొత్త కోటింగ్ ఫార్ములేషన్‌కు ప్రధాన లక్షణం %-% ఇది డైల్యూషన్ అవసరం లేకుండా తయారైన ఉపయోగించదగిన ఫార్ములా, తక్కువ హీట్ సీల్ ప్రారంభ ఉష్ణోగ్రత, బలమైన హీట్ సీల్ సామర్థ్యం, మరియు యుఎస్ఎఫ్‌డిఏ ఆమోదించిన ఫుడ్ కాంటాక్ట్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండడం. ంఇది క్రాఫ్ట్ పేపర్‌పై ఆయిల్ మరియు గ్రీస్ రెసిస్టెన్స్‌ను అందిస్తూ, పేపర్, పేపర్‌బోర్డ్‌పై బ్లిస్టర్ ప్యాకేజింగ్‌కు అనుగుణంగా రూపొందించబడింది.ఈ అభివృద్ధి యుఫ్లెక్స్ యొక్క కెమికల్స్ విభాగం నుండి వచ్చింది, ఇది వాటర్‌బేస్డ్, సాల్వెంట్-లెస్, యూవీ/ఎల్ఈడీ స్పెషాలిటీ కోటింగ్స్‌లో నూతనతపై దృష్టిసారిస్తోంది. సంస్థ యొక్క ఎన్ఎబిఎల్-అనువొదిత పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రం భారత ప్రభుత్వం నుండి గుర్తింపు పొందింది. ఈ పేటెంట్‌తో, యుఫ్లెక్స్ తన స్థిరమైన ప్యాకేజింగ్ పరిష్కారాల్లో సాంకేతిక ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేసుకుంది.

యుఫ్లెక్స్ ఈ కొత్త వాటర్‌బోర్న్ హీట్ సీల్ కోటింగ్ ద్వారా ప్యాకేజింగ్ పరిశ్రమలో పర్యావరణ హితతను మరింత పెంచుతూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు కట్టుబడి ఉంది. ఈ కోటింగ్ పర్యావరణాన్ని కలుషితం చేయని విధంగా ఉండటంతో పాటు, పునర్వినియోగం సులభత మరియు పర్యావరణ అనుకూలత కలిగిన ప్యాకేజింగ్ పరిష్కారాలను భారత మార్కెట్‌కు అందించడంలో యుఫ్లెక్స్ కీలక పాత్ర పోషిస్తోంది. అదేవిధంగా, ఈ సాంకేతికత ద్వారాయుఫ్లెక్స్ తన వినియోగదారులకు అధునాతన, ఆహార-సురక్షిత, మరియు ఆర్థికంగా ప్రయోజనకరమైన ప్యాకేజింగ్ ఉత్పత్తులను అందించే దిశగా ప్రయాణం కొనసాగిస్తోంది. ఈ పేటెంట్ నూతనత, భారతీయ ప్యాకేజింగ్ పరిశ్రమలో సుదీర్ఘకాలిక పర్యావరణ మేనేజ్మెంట్ లక్ష్యాలను సాధించడంలో మైలురాయిగా నిలవనున్నది.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి Up to 30.09.2024 & MSGL, SPL 16, One Plus, Guide prepaid, Super value, ADGL and all other 6 months tenure gold loans upto 31.12.2024 and MSGB, SME Suvarna & EMI due upto 30.06.2025. Also those gold loans where interest is due and not paid up to 30.06.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 13-08-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**VIZIANAGARAM DISTRICT - BOBBILI:** 0623000004, 0623000012, 0623000019, 0623000072, 0623000081, 0623000084, 0623000094, 0623000108, 0623000110, 0623000122, 0623000125, 0623000131, 0623000139, 0623000141, 0623000161, [illegible] **CHEEPURUPALLI:** [illegible] **GAJAPATHINAGARAM:** [illegible] **GARIVIDI-VIZIANAGARAM:** [illegible] **KOTHAVALASA:** [illegible] **NELLIMARLA:** [illegible] **PARVATHIPURAM (AP):** [illegible] **POOSAPATIREGA:** [illegible] **RAMABADRAPURAM-VIZIANAGARAM:** [illegible] **SALUR:** [illegible] **VIZIANAGARAM V T AGRAHARAM:** [illegible] **VIZIANAGARAM:** [illegible]

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 26-08-2025 ఉ.10.00 గం.లకు Vizianagaram: First Floor, New Madras Upstairs, 21201, MG Road, Near Clock Tower, Vizianagaram, Andhra Pradesh, 535002. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్



**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి Up to 30.09.2024 & MSGL, SPL 16, One Plus, Guide prepaid, Super value, ADGL and all other 6 months tenure gold loans upto 31.12.2024 and MSGB, SME Suvarna & EMI due upto 30.06.2025. Also those gold loans where interest is due and not paid up to 30.06.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 12-08-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**SRIKAKULAM DISTRICT - AMUDALA VALASA-AP:** [illegible] **GUJARATIPET-SRIKAKULAM:** [illegible] **ICHCHAPURAM:** [illegible] **KOTTURU:** [illegible] **NARSANNAPETA:** [illegible] **PALAKONDA:** [illegible] **PALASA:** [illegible] 044602456, 044602470, 044602481, 044602483, 044602494, 044602531, GL/PLSA/541, GL/PLSA/549, GL/PLSA/608. **PATHAPATNAM:** 1701000002, 1701000007, 1701000024, 1701000034, 1701000040, 1701000050, 1701000059, 1701000075, 1701000086, 1701000095, 1701000096, 1701000101, 1701000103, 1701000118, 1701000122, 1701000125, 1701000126, 1701000135, 1701000143, 1701000185, 1701000198, 1701000226, 1701000228, 1701000231, 1701000232, 1701000238, 1701000250, 1701000262, 1701000282, 1701000285, 1701000289, 1701000290, 1701000295, 1701000298, 1701000308, 1701000316, 1701000329, 1701000335, 1701000338, 1701000348, 1701000364, 1701000365, 1701000372, 1701000374, 170102293, 170102298, 170102305, 170102566, 170102718, 170102841, 170102843, 170102905, 170103006, 170103027, 170103048, 170103073, 170103095, 170103112, 170103146, 170103166, 170103186, 170103218, 170103220, 170103233, 170103267, 170103269, 170103274, 170103280, 170103285, 170103300, 170103301, 170103320, 170103326, 170103328, 170103332, 170103334, 170103338, 170103348, 170103355, 170103360, 170103372. **RAJAM:** 0631000001, 0631000004, 0631000023, 0631000045, 0631000046, 0631000053, 0631000054, 0631000055, 0631000056, 0631000072, 0631000076, 0631000082, 0631000085, 0631000101, 0631000109, 0631000131, 0631000155, 0631000189, 0631000191, 0631000219, 0631000223, 0631000225, 0631000234, 0631000242, 0631000248, 0631000252, 0631000264, 0631000267, 0631000281, 0631000283, 0631000288, 0631000300, 0631000301, 0631000304, 0631000307, 0631000310, 063101869, 063102113, 063102149, 063102155, 063102170, 063102186, 063102361, 063102372, 063102537, 063102564, 063102571, 063102592, 063102593, 063102601, 063102613, 063102641, 063102672, 063102677, 063102678, 063102685, 063102689, 063102718, 063102721, 063102740, 063102741, 063102744, 063102746, 063102760, 063102764, 063102770, 063102782, 063102784, 063102796, 063102815, 063102816, 063102828. **RANASTHALAM-JR PURAM:** 3094000009, 3094000032, 3094000034, 3094000064, 3094000131, 3094000137, 3094000143, 3094000149, 3094000158, 3094000162, 3094000165, 3094000167, 3094000170, 3094000174, 3094000180, 3094000188, 3094000194, 3094000196, 3094000200, 3094000205, 3094000228, 3094000236, 3094000242, 3094000245, 3094000274, 3094000284, 3094000290, 3094000293, 3094000295, 3094000297, 3094000298, 3094000301, 3094000302, 3094000304, 3094000308, 3094000315, 3094000316, 3094000319, 3094000323, 3094000326, 3094000330, 3094000335, 3094000358, 3094000360, 3094000361, 3094000363, 3094000365, 3094000369, 3094000371, 3094000377, 3094000380, 3094000387, 3094000395, 3094000396, 3094000398, 3094000401, 3094000406, 3094000411, 3094000414, 3094000417, 3094000420, 3094000422, 3094000423, 3094000426, 3094000428, 3094000444, 3094000445, 3094000453, 3094000456, 3094000459, 3094000468, 3094000471, 3094000475, 3094000477, 3094000480, 3094000484, 3094000496, 3094000498, 3094000503, 3094000506, 3094000512, 3094000518, 3094000526, 3094000530, 3094000540, 3094000552, 3094000554, 3094000559, 3094000561, 3094000567, 3094000570, 3094000571, 3094000574, 3094000577, 309401740, 309401782, 309402315, 309402320, 309402338, 309402339, 309402342, 309402345, 309402350, 309402355, 309402365, 309402367, 309402369, 309402370, 309402371. **SOMPETA-ANDHRA PRADESH:** 2772000007, 2772000016, 2772000018, 2772000019, 2772000033, 2772000059, 2772000085, 2772000091, 2772000101, 2772000102, 2772000103, 2772000104, 2772000114, 2772000118, 2772000127, 2772000133, 2772000134, 2772000137, 2772000148, 2772000154, 2772000156, 2772000158, 2772000164, 2772000172, 2772000175, 2772000179, 2772000184, 2772000202, 2772000228, 2772000229, 2772000260, 2772000275, 2772000280, 2772000287, 2772000305, 2772000306, 2772000313, 2772000315, 277201255, 277201256, 277201303, 277201482, 277201643, 277201699, 277201718, 277201742, 277201751, 277201756, 277201767, 277201774, 277201775, 277201789. **SRIKAKULAM-NEW BRIDGE ROAD:** 1730000152, 1730000423, 1730000485, 1730000527, 1730000543, 1730000545, 1730000571, 1730000597, 1730000634, 1730000659, 1730000665, 1730000671, 1730000672, 1730000705, 1730000716, 1730000719, 1730000738, 1730000753, 1730000809, 1730000831, 1730000833, 1730000841, 1730000849, 1730000889, 1730000914, 1730000963, 1730000969, 1730000992, 1730000996, 1730001000, 1730001019, 1730001044, 1730001066, 1730001084, 1730001085, 1730001087, 1730001145, 1730001150, 1730001157, 1730001167, 1730001169, 1730001205, 1730001249, 1730001279, 1730001281, 173003077, 173003393, 173003394, 173003420, 173003421, 173003422. **SRIKAKULAM:** 0447000006, 0447000009, 0447000015, 0447000020, 0447000021, 0447000034, 0447000041, 0447000054, 0447000057, 0447000058, 0447000059, 0447000064, 0447000066, 0447000068, 0447000076, 0447000080, 0447000084, 0447000104, 0447000109, 0447000113, 0447000119, 0447000126, 0447000134, 0447000140, 0447000145, 0447000149, 0447000154, 0447000167, 0447000190, 0447000205, 0447000211, 0447000213, 0447000215, 0447000242, 0447000243, 0447000246, 0447000257, 0447000258, 0447000260, 0447000264, 0447000280, 0447000285, 0447000304, 0447000358, 0447000396, 0447000409, 0447000415, 0447000425, 0447000428, 0447000435, 0447000448, 0447000449, 044703414, 044703424, 044703473, 044703785, 044704219, 044704315, 044704318, 044704404, 044704419, 044704488, 044704507, 044704523, 044704585, 044704600, 044704605, 044704608, 044704610, 044704625, 044704626, 044704636, 044704647, 044704648, 044704661, 044704662, 044704666, 044704671, 044704680, 044704682, 044704687, 044704696, 044704701, 044704715, 044704716, 044704738, 044704740, 044704747, 044704748, 044704752, 044704772, 044704775, 044704776, 044704777, 044704783, 044704798, 044704806, 044704807, 044704814, 044704820, 044704827, 044704832, 044704833, 044704838, 044704839, 044704869, 044704874, 044704877, 044704879, 044704882, 044704893, 044704896, 044704904, 044704927, 044704939. **TEKKALI:** 1888000003, 1888000016, 1888000021, 1888000022, 1888000026, 1888000031, 1888000035, 1888000040, 1888000041, 1888000042, 1888000046, 1888000065, 1888000067, 1888000069, 1888000073, 1888000091, 1888000102, 1888000111, 1888000113, 1888000115, 1888000116, 1888000118, 1888000127, 1888000132, 1888000143, 1888000145, 1888000150, 1888000154, 1888000159, 1888000169, 1888000174, 1888000177, 1888000183, 1888000206, 1888000209, 1888000211, 1888000217, 1888000218, 1888000219, 1888000224, 1888000232, 1888000248, 1888000250, 188801065, 188801067, 188801148, 188801155, 188801244, 188801362, 188801365, 188801395, 188801411, 188801414, 188801431, 188801435, 188801447, 188801458, 188801462, 188801472, 188801475, 188801476, 188801479, 188801485, 188801486, 188801487, 188801488.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 25-08-2025 ఉ.10.00 గం.లకు Srikakulam-New Bridge Road: First Floor, Sri Rama Aracade, New Bridge Road, Above ICICI Bank, Srikakulam, Andhra Pradesh, 532001. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

# ట్రంప్ నావైపు అదోలా చూశారు

## అమెరికన్ ఆర్టిస్ట్ ఆరోపణ



వాషింగ్టన్‌: అమెరికా అధ్యక్షుడు రెండోవిడత పాలనలో కూడా ఆయనపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఆగడం లేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు రేపుతున్న జెఫ్రీ ఎప్స్టీన్ సెక్స్ కుంభకోణం ఫైల్స్ విడుదల చేస్తానంటూ ఇచ్చిన హామీ ఆయన మెడకే చుట్టుకుంటోంది. అసలు ఎప్స్టీన్ వ్యవహారంపై కొన్ని దశాబ్దాల క్రితమే దర్యాప్తు కోరిన మారియా ఫార్మర్ అనే అమెరికన్ కళాకారిణి తాజాగా దేశాధ్యక్షుడిపైనా సంచలన ఆరోపణలు చేశారు. ఓ సందర్భంలో ట్రంప్ తనకు ఎదురుపడగా.. అసభ్యకరంగా చూశారని పేర్కొన్నారు.

**ఆ రాత్రి ఏం జరిగిందంటే..** నాటి చేదు అనుభవాన్ని ఇటీవల న్యూయార్క్ టైమ్స్ పత్రికతో మారియా పంచుకొన్నారు. 1995లో తాను ఎప్స్టీన్ కోసం పనిచేయడానికి సిద్ధమవుతున్నానని చెప్పారు. ఒక రోజు బాగా పొద్దుపోయాక ఎప్స్టీన్ ఫోన్ చేసి తనను మాన్హట్టన్లోని ఆఫీసులో కలవాలని ఫోన్ చేసినట్లు తెలిపారు. తాను రన్నింగ్ షార్ట్స్ ధరించే ఆఫీస్కు వెళ్లినట్లు పేర్కొన్నారు.అదే సమయంలో ట్రంప్ బిజినెస్ సూట్ ధరించి అక్కడికి వచ్చారని గుర్తు చేసుకొన్నారు. తనకు సమీపంలోనే ట్రంప్ నిలబడి వేచి చూస్తున్నారని చెప్పారు. ఈక్రమంలో ట్రంప్ తన కాళ్ల వైపు అదేపనిగా చూడటాన్ని గమనించినట్లు వెల్లడించారు. ఆ సమయంలో తనకు భయం వేసినట్లు మారియా పేర్కొన్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ఎప్స్టీన్ " నో..నో.. ఆమె నీకోసం కాదు" అంటూ ట్రంప్ను అక్కడి నుంచి తీసుకెళ్లారన్నారు. ఆ సమయంలో తనకు 16 ఏళ్లు ఉంటాయని అనుకొన్నట్లు ట్రంప్ వ్యాఖ్యానించారన్నారు. వాస్తవానికి అప్పటికే మారియా వయసు 20ల్లో ఉంది. ఈ వ్యాఖ్యలపై శ్వేతసౌధం స్పందించింది. ఎప్స్టీన్తో స్నేహాన్ని ట్రంప్ వదిలేసి చాలాకాలం అవుతోందని పేర్కొంది. దీంతోపాటు అధ్యక్షుడు ఏనాడు ఎప్స్టీన్ ఆఫీస్కు వెళ్లలేదని పేర్కొంది. ఈ మేరకు శ్వేతసౌధం కమ్యూనికేషన్ డైరెక్టర్ స్టీవెన్ వెల్లడించారు. వాస్తవానికి ఎప్స్టీన్ చెత్త ప్రవర్తనతో విసిగిపోయిన ట్రంప్ అతడిని తన క్లబ్ నుంచి వెళ్లగొట్టారన్నారు.మారియా 1996లోనే ఎప్స్టీన్, మ్యాక్స్వెల్ సెక్స్ ట్రాఫికింగ్పై తీవ్ర ఆరోపణలు చేశారు. నాడు ఎఫ్బీఐకు వీరిపై సమాచారం అందించారు. ఆ సందర్భంగా ట్రంప్ పేరును కూడా ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. 2006లో కూడా ఎఫ్బీఐ ఇంటర్వ్యూలో ట్రంప్ పేరును మరోసారి ఆమె ప్రస్తావించారు.

# ఉపరాష్ట్రపతి రాజీనామా

- ఆరోగ్య కారణాలతో నిర్ణయమని జగదీప్ ధన్కడ్ ప్రకటన
- రాజీనామా ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మరో రెండేళ్లు జగదీప్ ధన?డ్ పదవీకాలం
- త్వరగా కోలుకోవాలంటూ ప్రధాని మోడీ ట్వీట్లు
- అభిశంసన ఎదుర్కొన్న మొదటి ఉపరాష్ట్రపతి
- రాజీనామాకు ముందు కీలక వ్యాఖ్యలు చేసిన ధన్కడ్



న్యూఢిల్లీ :ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ (74) తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య సమస్యల నేపథ్యంలో వైద్యుల సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. వైద్యుల సూచనలతో తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాజీనానా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. తన రాజీనామా రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం అమలులోకి వస్తుందని లేఖలో ధన?డ్ రాసుకొచ్చారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటిరోజే ఈ అనూహ్య పరిణామం జరగడం గమనార్హం. వాస్తవానికి తన రాజీనామా లేఖను సోమవారం ఉదయమే రాష్ట్రపతికి పంపాలని అనుకున్నారు. కానీ పార్లమెంట్ సమావేశాల మొదటి రోజు రాజ్యసభలో ఐదుగురు కొత్త సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించడం వల్ల ఆయన సాయంత్రం రాజీనామా లేఖను సమర్పించారు. ఉపరాష్ట్రపతిగా తనకు అచంచలమైన మద్దతు ఇచ్చి సహకరించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, మంత్రిమండలికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జగదీప్ ధన?డ్ తన పదవికి రాజీనామా చేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి సహకారం, మద్దతు అమూల్యమైనవిగా రాజీనామా లేఖలో చెప్పుకొచ్చారు. తన పదవీకాలంలో చాలా నేర్చుకున్నట్లు పేర్కొన్నారు.

**ఆరోగ్య సమస్యలు :** జగదీప్ ధన్కడ్ ఇటీవల పలు సందర్భాల్లో అనారోగ్యానికి గురయ్యారు. ఈ ఏడాది మార్చిలో హృదయ సంబంధిత సమస్యలతో ఎయిమ్స్ దిల్లీలో చికిత్స పొందారు. గత నెలలో ఆయన ఉత్తరాఖండ్లోని కుమాయున్ యూనివర్సిటీలో జరిగిన కా క్రమంలో పాల్గొన్న సమయంలో వేదికపై జారిపడ్డారు.

**మరో రెండేళ్ల పదవీకాలం ఉండగానే :** ఉపరాష్ట్రపతిగా జగదీప్ ధన్కడపదవీకాలం మరో రెండేళ్లు ఉంది. ఉపరాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు పదవీకాలం పూర్తైన తర్వాత 2022లో ధన?డ్ వైస్ ప్రెసిడెంట్గా ఎన్నికయ్యారు. ప్రతిపక్ష అభ్యర్థి మార్గరెట్ ఆల్వాను ఓడించి ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించారు. ఇదిలా ఉండగా, భారత ప్రజాస్వామ్య చరిత్రలో పదవీకాలం ముగియకుండా రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతులు చాలా అరుదు. ఇంతకుముందు కేవలం ఇద్దరు మాత్రమే పదవీకాలం మధ్యలో రాజీనామా చేశారు. తాజా రాజీనామాతో మూడో వైస్ ప్రెసిడెంట్గా జగదీప్ ధన్కడ్ నిలిచారు.

**ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యం :** ధన?డ్ రాజీనామాతో తదుపరి ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయిన ఆరు నెలలలోపు కొత్త ఉపరాష్ట్రపతిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. మరణం, రాజీనామా లేదా తొలగింపు లేదా ఇతర కారణాల వల్ల పదవి ఖాళీ అయితే వీలైనంత త్వరగా భర్తీ చేయాలని నిబంధనలు చెబుతున్నాయని ఉపరాష్ట్రపతి కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి.

**అభిశంసన ఎదుర్కొన్న మొదటి ఉపరాష్ట్రపతి :** భారత పార్లమెంటరీ చరిత్రలో అభిశంసన తీర్మానం ఎదుర్కొన్న మొదటి రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి కావడం గమనార్హం. డిసెంబర్ 2024లో ఆయనపై ప్రవేశపెట్టిన ఈ తీర్మానం తర్వాత సాంకేతిక కారణాలతో తిరస్కరణకు గురైంది. ప్రతిపక్షం ఆయనపై తీవ్రమైన విమర్శలు చేసింది. ప్రతిపక్షాల గొంతును అణచివేస్తున్నారని విరుచుకుపడింది.

**జగదీప్ ధన్కడ్ నేపథ్యం- రాజకీయ ప్రస్థానం :** జగదీప్ ధన?డ్ 1951 మే 18న రాజస్థాన్లోని చిత్తోర్గఢ్ జిల్లా, కిఠానా గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన తన పాఠశాల విద్యను చిత్తోర్గఢ్లోని సైనిక్ స్కూల్ లో పూర్తి చేశారు. ఆ తర్వాత జైపూర్లోని రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి బీ.ఎస్సీ, ఎల్ఎల్బీ పట్టాలను పొందారు. 1979లో సుదేశ్ ధన?డ్ను వివాహం చేసుకున్నారు. వీరికి కామ్నా అనే కుమార్తె ఉంది. న్యాయశాస్త్రంలో పట్టా పొందిన ధన?డ్ సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదిగా సుదీర్ఘకాలం పనిచేశారు. రాజస్థాన్ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా కూడా ఆయన పనిచేశారు. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. 1989-1991: జనతాదళ్ పార్టీ తరపున కిషన్గఢ్ లోక్సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 1990-1991: కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 1993-1998: రాజస్థాన్ శాసనసభ సభ్యుడిగా (ఎమ్మెల్యేగా) ధన?డ్ సేవలందించారు. జగదీప్ ధన?డ్ తన కెరీర్లో మూడు పార్టీల్లో పనిచేశారు. జనతాదళ్లో 1989 నుంచి 1991 వరకు పనిచేశారు. భారత జాతీయ కాంగ్రెస్ లో 1991 నుంచి 2003 వరకు సేవలు అందించారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో 2003లో చేరారు. అప్పటి నుంచి బీజేపీలోనే కొనసాగారు. 2019-2022: పశ్చిమ బెంగాల్ గవర్నర్గా పనిచేశారు. ఈ పదవిలో ఉన్నప్పుడు పశ్చిమబంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ- ధన్కడ్ మధ్య నిత్యం మాటల యుద్ధం నడిచేది. వీరిద్దరి ఆరోపణలు, ప్రత్యారోపణలు నిత్యం వార్తల్లో నిలిచేవి. 2022 ఆగస్టు 11: భారత 14వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలలో ఆయన యూపీఏ అభ్యర్థి మార్గరెట్ ఆల్వాపై 346 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆమోదించారు. ఈ మేరకు రాష్ట్రభవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసేందుకు వీలుగా రాష్ట్రపతి భవన్ ఉప రాష్ట్రపతి రాజీనామా లేఖను కేంద్ర హోంశాఖకు పంపింది. అనంతరం దీనిని హోం శాఖ నోటిఫై చేసి ఈ నిర్ణయం ఇప్పటి నుంచే అమల్లోకి వస్తుందని రాజ్యసభకు తెలిపింది. 12గంటలకు రాజ్యసభ ప్రారంభం కాగానే సభను నిర్వహిస్తున్న ఘనశ్యామ్ తివారీ నోటిఫికేషన్ను సభ్యులకు వివరించారు. కాగా, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్ సోమవారం రాత్రి రాజీనామా చేశారు.

**స్పందించిన మోదీ :** మరోవైపు జగదీప్ ధన్కడ్ రాజీనామా చేయడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. జగదీప్ ధన?డ్ దేశానికి అనేక సేవలందించారని, ఉపరాష్ట్రపతి సహా అనేక పదవుల ద్వారా సేవలందించారని కొనియాడారు.

**రాజీనామాకు ముందు ధన్కడ్ కీలక వ్యాఖ్యలు :** అయితే, అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్ 11రోజులక్రితం జేఎన్యూలో ఆయన చేసిన ప్రసంగం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. 2027 ఆగస్టులో సరైన సమయంలో పదవీ విరమణ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే అది దైవ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. జులై 10న జేఎన్యూలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన?డ్, తాను 2027 ఆగస్టులో పదవీ విరమణ చేయనున్నట్లు తెలిపారు. అయితే దైవ నిర్ణయానికి లోబడి పదవీ విరమణ చేస్తానని అన్నారు. ఆ మాటలు అన్న 11 రోజులకే అనారోగ్య కారణాలతో ఉపరాష్ట్రపతి పదవి నుంచి వైదొలుగుతున్నట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు రాజీనామా లేఖ పంపారు. ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్రపతికి పంపిన లేఖలో ఆయన పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరూ ఊహించని విధంగా ఆయన రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# దేశానికి జగదీప్ ధన్కడ్ సేవలు ఎనలేనివి

## ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాని మోదీ కీలక ట్వీట్



న్యూఢిల్లీః ఉపరాష్ట్రపతి జగదీప్ధన్కడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. తక్షణమే అమల్లోకి వస్తుందని రాజ్యసభలో ఘన్శ్యామ్ తివారీ ప్రకటన చేశారు. ఉపరాష్ట్రపతి రాజీ నామాపై హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. అనారోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్కడ్ లేఖలో వివరించారు. ధన్కడ్ రాజీనామా అనంతరం.. దానిని ఆమోదించినట్లు రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం ప్రకటించింది. ఇదిలాఉంటే.. విదేశీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన?డ్ రాజీనామాపై ఎక్స్ వేదికగా స్పందించారు. వివిధ హోదాల్లో ధన్కడ్ దేశానికి ఎనలేని సేవలు అందిం చారంటూ ప్రధాని మోదీ ఆయన్ను ప్రశంసించారు. జగదీప్ ధన?డ్ ఆరోగ్యంగా ఉం డాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు."జగదీప్ ధన్కడ్ కి భారత ఉపరాష్ట్రపతిగా సహా వివిధ హోదాల్లో మన దేశానికి సేవ చేయడానికి అనేక అవకాశాలు లభిం చాయి. ఆయనకు మంచి ఆరోగ్యం చేకూరాలని కోరుకుంటున్నాను" అని ప్రధాన మంత్రి మోదీ ఎక్స్ వేదికగా.. హిందీ, ఆంగ్ల భాషలలో పోస్ట్ చేసిన సందేశంలో పేర్కొన్నారు.

# భారత ఆర్థిక వ్యవస్థ అంతు చూస్తాం..

## రష్యా చమురు కొనడంపై యూఎస్ సెనెటర్ ఆగ్రహం..

## భారత్, చైనా, బ్రెజిల్ లకు వార్నింగ్..



వాషింగ్టన్ : రష్యాతో స్నేహంపై భారత్, చైనాలను భయపెడుతూ ఇటీవల అమెరి కాలో కీలక స్థానాల్లో ఉన్న వారు హెచ్చరికలు చేస్తున్నారు. ఇటీవల నాటో చీఫ్ మా ట్లాడుతూ.. రష్యాతో చెలిమి భారత్ని దెబ్బతిస్తుందని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, తాజాగా అమెరికాకు చెందిన రిపబ్లికన్ సెనెటర్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ఉక్రెయిన్ రష్యా యుద్ధం నేపథ్యంలో రష్యా చమురు కొనుగోలు ఆపకపోతే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్తో పాటు చైనాతో సహా అధిక సుంకాలను విధిస్తాడని సెనేటర్ లిండ్సే గ్రాహం హెచ్చరించారు. ట్రంప్ పరిపాలన చమురు సంబంధిత దిగుమతులపై 100 శాతం సుంకాలను విధించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. భారతదేశం, చైనాతో సహా రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్న దేశాల వస్తువులపై 500 శాతం సుంకాలను విధించాలని కోరుతూ గ్రాహం గతంలో ఒక బిల్లును ప్రతిపాదించారు. ఈ యుద్ధం కొనసాగేలా మీరు రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తే భారత్, చైనా, బ్రెజిల్లను కూల్చేస్తాము, మీ ఆర్థిక వ్యవస్థలను అణిచివేస్తామని హెచ్చరించారు. రష్యా ముడి చమురు ఎగుమ తుల్లో ఈ మూడు దేశాలు 80 శాతం వాటా కలిగి ఉన్నాయని, పుతిన్ యుద్ధాన్ని కొనసాగించేందుకు సహకరిస్తున్నాయని అన్నారు. భారత్, చైనా, బ్రెజిల్ చేస్తున్నది రక్తపాతం, ఎవరైనా అతడిని ఆపేలా చేసే వరకు పుతిన్ ఆగడు అని అన్నారు. తమకు చెందని దేశాలను ఆక్రమించడం ద్వారా పుతిన్ మాజీ సోవియట్ యూనియన్ను తిరిగి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాడని గ్రాహం ఆరోపించారు. దీనికి ముందు నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే మాట్లాడుతూ.. బ్రెజిల్, చైనా, ఇండియా వంటి దేశాలు రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే ఆంక్షలు విధిస్తామని బెదిరించాడు. దీనికి ప్రతిగా భారత్ తీవ్రంగా స్పందించింది. ప్రజల ఇంధన అవసరాలను తీర్చడం మా బాధ్యత అని ఇండియా స్పష్టం చేసింది.

# ధన్కడ్ రాజీనామాపై విపక్షాల అనుమానాలు

- 'అనారోగ్య కారణాలు నమ్మలేం' అంటూ పోస్టులు
- జగదీప్ ధన్కడ్ రాజీనామా పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసిన కాంగ్రెస్
- పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజునే రాజీనామా వెనుక ఏదో జరిగిందని ఆగ్రహం



న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఆకస్మిక రాజీనామా అంశం దేశ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజున వైస్ ప్రెసిడెంట్ రాజీనామాపై ప్రతిపక్షాలు అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నాయి. అనూహ్యంగా రాజీనామా చేయడంతో అన్ని పార్టీల నేతలు ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. తన రాజీనామాకు ఆరోగ్య కారణాలను జగదీప్ ధన్కడ్ పేర్కొన్నప్పటికీ ప్రతిపక్షాలు దీని వెనుక ఇతర బలమైన కారణాలు ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. జగదీప్ ధన్కడ్రాజీనామా పట్ల కాంగ్రెస్ శ్చర్యం వ్యక్తం చేసింది. ఆయన తన నిర్ణయాన్ని పునఃపరిశీలించు కోవాలని కోరింది. ప్రధాని మోదీ ఆయన్ను ఈ విషయమై ఒప్పించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఉపరాష్ట్రపతి ఆకస్మిక రాజీనామా ఊహించలేదన్నారు. సోమవారం సాయంత్రం దాదాపు 5 గంటల వంకు తాను ఆయనతోనే ఉన్నానని, అక్కడ ఇతర పార్లమెంటు సభ్యులు కూడా చాలా మంది ఉన్నారని చెప్పుకొచ్చారు. సాయంత్రం ఏడున్నర గంటలకు కూడా ఆయనతో ఫోన్లో మాట్లాడినట్లు చెప్పారు.

అలాగే, జగదీప్ కచ్చితంగా తన ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జైరామ్ అన్నారు. ఇది ఊహాగానాలు చేసే సమయం కాదని, కానీ రాజీనామా చేయడానికి ముందు ఏదో జరిగిందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అలాగే, జగదీప్ ప్రభుత్వం, ప్రతిపక్షం రెండింటినీ సమానంగా చూశారని జైరామ్ పేర్కొనడం గమనార్హం. పార్లమెంట్ సమావేశాల్లో చర్చించే అంశాలపై ఆయన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. న్యాయవ్యవస్థపై కీలక ప్రకటనలు చేయబోతున్నారని ఆ సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఉపరాష్ట్రపతి రాజీనామా చేయడంపై కాంగ్రెస్ అనుమానాలు మరింత పెరుగుతున్నాయి.

"ఉపరాష్ట్రపతి ఆరోగ్య కారణాల వల్ల రాజీనామా చేయడం బాధాకరం. అయితే వర్షాకాల సమావేశాల మొదటి రోజు ఆయన రాజీనామా చేయడం ఆశ్చర్యకరంగా ఉంది. ఈ ప్రభుత్వంలో ఏమి జరుగుతోంది? రాజీమానాకు ఆరోగ్యమే కారణం అయితే వర్షాకాల సమావేశానికి కొన్ని రోజుల ముందు లేదా తర్వాత రాజీనామా ఇవ్వవచ్చు" అని శివసేన (యూటీబీ) నాయకుడు ఆనంద్ దూబే అన్నారు. "ఈ పరిణామం పూర్తిగా ఊహించనిది. భారత రాష్ట్రపతి దీనిని అంగీకరిస్తారని నేను అనుకోను. కొన్ని పరిణామాల పట్ల ఆయన అసంతృప్తిగా ఉండవచ్చు" అని సీపీఐ ఎంపీ - పి.సంతోష్ కుమార్, అన్నారు

**నాకు వ్యక్తిగతంగా నచ్చలేదు: సిబల్**

రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ ధన?డ్ను దేశభక్తుడిగా అభివర్ణించారు. రాజీనామా చేయడానికి ధన?డ్ ఆరోగ్య కారణాలను చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. ఆరోగ్య కారణాలు నిజమైతే కచ్చితంగా దాన్ని ఆమోదించి ముందుకు సాగాలని, దీనిపై తదుపరి చర్చ ఉండకూడదన్నారు. అయితే ఆయన రాజీనామాతో తాను వ్యక్తిగతంగా సంతోషంగా లేనన్నారు. ఎందుకంటే ఇప్పుడు తాను పార్లమెంటుకు వెళ్ళినప్పుడు ఆయన్ను కలవలేను అన్నారు. వ్యక్తిగతంగా ఆయన రాజీనామా నచ్చలేదని చెప్పుకొచ్చారు. 'నాకు ఆయనతో చాలా మంచి సంబంధం ఉంది. ఆయన తన అభిప్రాయాన్నినిక్కచ్చిగా చెప్పేవారు. రాజ్యసభలో మాట్లాడటానికి నేను ఎక్కువ సమయం కోరుకున్నప్పుడు, ఆయన నాకు ఇచ్చేవారు' అని సిబల్ అన్నారు.

# ఐఎంఎఫ్ నుంచి తప్పుకుంటున్న గీతా గోపీనాథ్



న్యూఢిల్లీః అంతర్జాతీయ ద్రవ్య నిధిలో నెంబర్ 2 స్థానంలో ఉన్న గీతా గోపీనాథ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టులో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు గీతా గోపీనాథ్ వెల్లడించారు. ఈ మేరకు గోపీనాథ్ ఎక్స్లో పోస్టు చేసింది. తిరిగి హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్గా వెళ్తున్నట్లు ప్రకటించారు. ఐఎంఎఫ్లో దాదాపు 7 సంవత్సరాలు పని చేశారు. అయితే తన సొంత గూటికే వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. గీతా గోపీనాథ్.. భారతీయ-అమెరికన్ ఆర్థికవేత్త. గోపీనాథ్ 2019లో ఐఎంఎఫ్లో చీఫ్ ఎకనామిస్ట్గా చేరారు. ఐఎంఎఫ్లో మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్గా పని చేయక ముందు ఐఎంఎఫ్లో ముఖ్య ఆర్థికవేత్తగా పని చేశారు. 2022లో మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్గా పదోన్నతి పొందారు. ఐఎంఎఫ్ చరిత్రలో తొలి మహిళా చీఫ్ ఎకనామిస్ట్గా గీతా గోపీనాథ్ హిస్టరీ సృష్టించారు. అనూహ్యంగా ఐఎంఎఫ్ నుంచి నిష్క్రమిస్తున్నారు. సెప్టెంబర్ 1 నుంచి హార్వర్డ్ ఎకనామిక్స్ విభాగంలో ప్రొఫెసర్గా పని చేయనున్నారు. ఇక గోపీనాథ్ ఐఎంఎఫ్లో చేరకముందు హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో 2005-22 వరకు ఆర్థిక శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్గా పని చేశారు. అలాగే చికాగో విశ్వవిద్యాలయంలోని బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్లో (2001-05) ఆర్థిక శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్గా కూడా పనిచేశారు. గోపీనాథ్ యొక్క సేవలను ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా కొనియాడారు. అసాధారణ సహోద్యోగి.. అసాధారణమైన మేధో నాయకురాలు. అంకితభావం, అద్భుతమైన మేనేజర్. వృత్తిపట్ల నిజమైన శ్రద్ధ చూపిస్తారంటూ ప్రశంసించారు. త్వరలోనే గోపీనాథ్ వారసుడి పేరు ప్రకటిస్తామని ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టాలిన్ జార్జివా తెలిపారు.

# నిరసనలతో దద్దరిల్లిన పార్లమెంట్

- నేటికి ఉభయ సభలు వాయిదా..
- ఓటర్ల జాబితాను సవరణల పై విపక్షాల ఆందోళన
- ధన?డ్ రాజీనామా, ఆపరేషన్ సింధూర్, ట్రంప్ వ్యాఖ్యలపై చర్చించాలని పట్టు
- చర్చకు సిద్ధమని అధికార పక్షం చెప్పినా నిరసన వదలని విపక్ష సభ్యులు
- వాయిదా తరువాత పార్లమెంట్ ఆవరణలో విపక్షాల నిరసనల హోరు



న్యూఢిల్లీః పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా రెండో రోజు కూడా ఎలాంటి చర్చలు జరగకుండా రద్దయిపోయాయి. బిహార్లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితాను సవరించడం పై ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళనలు కొనసాగిస్తున్నాయి. లోక్సభలో,రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఎస్ఐఆర్కు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. లోక్సభలో స్పీకర్, రాజ్యసభలో డిప్యూటీ ఛైర్మన్ చర్చలకు అవకాశం కల్పించేందుకు ప్రయత్నించినప్పటికీ సభ్యులు వినిపించుకోలేదు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన నినాదాలు చేయడంతో సభలు గందరగోళంగా మారాయి. ఈ కారణంగా ఉభయసభలు మొదట మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం సభలు మళ్లీ ప్రారంభమైనప్పటికీ అదే పరిస్థితి కొనసాగింది. చివరికి ఉభయసభలను బుధవారానికి వాయిదా వేశారు. ఈ ఆందోళనల నడుమ, రాజ్యసభలో షిప్పింగ్ డాక్యుమెంటేషన్ చట్టాలను ఆధునీకరించే లాడింగ్ బిల్లు ఆమోదం పొందినప్పటికీ, లోక్సభలో వాయిదా తీర్మానాలపై చర్చ జరగలేదు.

**రాజ్యసభలోనూ అదే సీన్:** ప్రతిపక్ష పార్టీల ఆందోళనల మధ్య రాజ్యసభ కార్యకలాపాలు మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడ్డాయి. రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్ సోమవారం రాత్రి ఆకస్మిక రాజీనామా చేయడంపై ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల మధ్య ఎగువ సభ ఉదయం కార్యకలాపాలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. తరువాత కూడా నిరసనలు కొనసాగడంతో మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా వేశారు. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ సమావేశాలకు అధ్యక్షత వహించారు. ధన?డ్ రాజీనామా, బీహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ అంశాలపై చర్చ చేపట్టడానికి ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీసులను హరివంశ్ తిరస్కరించారు. దీంతో సభ్యులు సభలోనే ఆందోళన చేపట్టారు..

**నెల రోజులు వర్షాకాల సమావేశాలు :** జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. ఆగస్టు 12 నుండి ఆగస్టు 17 వరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల విరామం ఉంటుంది. ఆగస్టు 18న తిరిగి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇదిలా ఉండగా తాజాగా జస్టిస్ యశ్వంత్ వర్మపై మోపిన అభిశంసన తీర్మానంపై ఐయూఎంఎల్ ఎంపీ ఈటీ మహమ్మద్ బషీర్ మాట్లాడుతూ, ఈ అభిశంసన చాలా ముఖ్యమైనది. ఆ న్యాయమూర్తి వ్యవహారాల కారణంగా భారత న్యాయవ్యవస్థ స్థితి మరింత దిగజారింది. అందుకే తాము దీనిపై మెమోరాండంను స్పీకర్కు సమర్పించామన్నారు. ప్రభుత్వం దీనిపై స్పందిస్తుందని ఆశిస్తున్నామని బషీర్ పేర్కొన్నారు.

**పార్లమెంట్ ఆవరణలో విపక్షాల నిరసనల హోరు :** బీహార్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ పేరుతో ఓటర్ల జాబితాను సవరించడానికి వ్యతిరేకంగా పార్లమెంట్ భవనం ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. లోక్సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్గాంధీ , సమాజ్వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సహా ప్రతిపక్ష ఎంపీలంతా ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎంపీలు నినాదాలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ పేరుతో ఎన్నికల సంఘం అధికార బీజేపీ వ్యతిరేక ఓటర్లను జాబితా నుంచి తొలగించిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.



# స్కూళ్లలో హై-రిజల్యూషన్ సీసీ కెమెరాలు

## ఏర్పాటు చేయాలని సిబిఎస్ సి బోర్డు కీలక ఆదేశాలు



న్యూఢిల్లీ, : పాఠశాలల్లో విద్యార్థుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు సీబీఎస్సీ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా సీబీఎస్సీ పరిధిలోని అన్ని పాఠశాలల్లో హై రిజల్యూషన్తో కూడిన సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, లాబీలు, కారిడార్లు, మెట్లు, అన్ని తరగతి గదులు, ల్యాబ్లు, లైబ్రరీ, క్యాంటీన్ ప్రాంతం, స్టోర్ రూమ్, ఆట స్థలాల్లో హై-రిజల్యూషన్ ససరశ కెమేరాలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో సీబీఎస్సీ పేర్కొంది. ఈ మేరకు గత నిబంధనలను సవరిస్తూ సీబీఎస్ఈ కార్యదర్శి హిమాన్షు గుప్తా లేఖ రాశారు. టాయిలెట్లు, వాష్రూమ్లు మినహా దాదాపు అన్ని చోట్లా సీసీటీవీలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సీసీటీవీ రికార్డింగ్లు కనీసం 15 రోజుల డేటా భద్రపరిచి ఉంచాలని అందంలో పేర్కొన్నారు. ఈ మేరకు అఫిలియేషన్ బై-లాస్లో చాప్టర్-4లో సవరణలు సిబిఎస్ సి బోర్డు తీసుకొచ్చింది. కొత్తగా ఏర్పాటు చేసే ఈ సీసీటీవీ కెమెరాలు హై రిజలూ్యషన్తో ఆడియో విజువల్ సౌకర్యంతో ఉండాలని సీబీఎస్సీ బోర్డు స్పష్టం చేసింది. రియల్ టైమ్ ఆడియో-విజువల్ రికార్డింగ్తో కనీసం 15 రోజుల ఫుటేజీ బ్యాకప్ యాక్సెస్ ఉండేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొంది. తాజా నిర్ణయం 2021 సెప్టెంబర్లో వచ్చిన జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ 'పాఠశాలల్లో పిల్లల భద్రత, భద్రతపై మాన్యువల్'తో సమానంగా ఉంటుందని బోర్డు తెలిపింది. ఇది విద్యార్థుల భావోద్వేగ, శారీరక భద్రత, బెదిరింపుల నుంచి రక్షణ, వారి సమగ్ర అభివృద్ధికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పిస్తుందని తెలిపింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా ఇటువంటి సంభావ్యతలన్నింటినీ నివారించవచ్చని సిబిఎస్ సి కార్యదర్శి హిమాన్షు గుప్తా తన ప్రకటనలో పేర్కొన్నారు.

# నీతీశ్ ను సాగనంపేందుకు కుట్ర

## రాష్ట్రీయ జనతాదళ్ ఆరోపణలు



పాట్నా: బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ను అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే మార్చేందుకు వీలుగా ధన?డ్తో భాజపా రాజీనామా చేయించిందని ప్రతిపక్ష ఆర్జేడీ (రాష్ట్రీయజనతాదళ్) ఆరోపిచింది. నీతీశ్ను తప్పించి సొంత పార్టీ వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేయాలని భాజపా ఎదురు చూస్తోందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఖాయం కావడంతో.. వారిలో నిరాశ పెరిగిపోయిందని అసెంబ్లీలో ఆర్జేడీ చీఫ్ విప్ అక్తారుల్ ఇస్లాం షహిన్ పేర్కొన్నారు. ఆంగ్లవార్తా సంస్థ పీటీఐతో మాటల్లాడుతూ "చాలా కాలం క్రితం ఓ సీనియర్ భాజపా నాయకుడు నీతీశ్ ను తప్పించే అంశానికి మద్దతుగా మాట్లాడారు. ఇక కేంద్ర మాజీ మంత్రి అశ్వినీకుమార్ చౌబే మరో అడుగు ముందుకేసి.. నీతీశ్ను ఉప ప్రధాని చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో తాజాగా ఉపరాష్ట్రపతి ధన్ ఖడ్ రాజీనామాలో భాజపా కుట్ర ఉందని తేలింది. ఉపరాష్ట్రపతి వంటి రాజకీయ అప్రాధాన్య పోస్టు ఇచ్చి నీతీశ్ను తప్పించాలని ఆ పార్టీ భావిస్తోంది. మరోవైపు ఈ ఆరోపణలను ఆ రాష్ట్ర మంత్రి శ్రవణ్ కుమార్ తోసిపుచ్చారు. "నీతీశ్ కుమార్ బిహార్ ను వీడే ప్రశ్నే లేదు. ఆయన ఇక్కడే ఉంటారు. ఆయన ఎన్డీఏ కూటమిని విజయబాటలో నడిపించి రాష్ట్ర ప్రజలకు సేవ అందిస్తారు. మరోసారి సీఎంగా పాలిస్తారు" అని తెలిపారు. నీతీశ్ సన్నిహిత వర్గంలో ఒకరిగా ఆయనకు పేరుంది. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ ముఖ్యమంత్రి అభ్యర్థుల్లో బలంగా ఆయన పేరు వినిపిస్తోంది. చాలా కాలం క్రితం దివంగత భాజపా నేత సుశీల్ కుమార్ మోదీ ఓ సందర్భంలో మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి పదవి కోసం నీతీశ్ తీవ్రంగా ప్రయత్నించారని పేర్కొన్నారు. నాడు భాజపాకు లోక్సభలో మెజార్టీ ఉండటంతో ఆయన మాట చెల్లలేదు.. దీంతో ఎన్డీఏను వీడారని ఆరోపించారు. 2022లో భాజపా-నీతీశ్ మధ్య విభేదాలు వచ్చాయి. నాడు తమ పార్టీని భాజపా ముక్కలు చేసేందుకు యత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కానీ, 2024 లోక్సభ ఎన్నికలకు ముందు తిరిగి ఎన్డీఏలోకి వచ్చారు.

## 24న సుప్రీంలో 2006 ముంబయి

# రైలు పేలుళ్ల కేసు వాదనలు



న్యూఢిల్లీ: దాదాపు రెండు దశాబ్దాల క్రితం 2006లో జరిగిన ముంబయి రైలు పేలుళ్ల కేసులో నిందితులుగా ఉన్న 12 మందిని బాంబే హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా హైకోర్టు తీర్పును మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ (ఏటీసీ) అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. ఏటీసీ తరపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా దీనిపై అత్యవసర విచారణ జరపాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. దీంతో 24న విచారణ జరిపేందుకు అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, ఎన్వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం దీనిపై విచారణ జరపనుంది.

**12 మందీ నిర్దోషులే**

**19 ఏళ్ల మా నిరీక్షణకు అర్థం లేదా..?**

పేలుళ్ల ఘటనలో నిందితులను బాంబే హైకోర్టు నిర్దోషులుగా తేల్చడంపై బాధిత కుటుంబాలు తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నాయి. 19 ఏళ్ల తమ నిరీక్షణకు అర్థం లేదని ఈ తీర్పు చెబుతుందని ఘటనలో తన కుమార్తెను కోల్పోయిన శ్రీనాయక్ వాపోయారు. ఇన్నేళ్లు జైల్లో ఉన్నవారు నేరస్థులు కాకపోతే.. ఆ ఘటనకు మరెవరు కారకులని ఈసందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

2006 జూలై 11న ఏడుచోట్ల ముంబయి లోకల్ రైళ్లలో దుండగులు వరుస బాంబు పేలుళ్లకు పాల్పడ్డారు. ఈ ఘటనలో 180 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వందలమంది గాయపడ్డారు. 2015లో ప్రత్యేక కోర్టు.. ఐదుగురికి ఉరిశిక్ష, ఏడుగురికి జీవితఖైదు విధించింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన బాంబే హైకోర్టు వారిని నిర్దోషులుగా తేల్చింది. వారిపై ఉన్న అభియోగాలను నిర్ధరించడంలో ప్రాసిక్యూషన్ ఘోరంగా విఫలమైందని పేర్కొంది. ఎలాంటి పేలుడు పదార్థాలు వాడారన్నది నిరూపించలేకపోయారని తెలిపింది. దీంతో వారిని విడుదల చేయాలని ఆదేశించింది.



## శ్రీ సత్య సాయిబాబా జయంతి ఏర్పాట్లు అక్టోబర్ 15 కు పూర్తి చేయాలి..

శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల ను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఇందు కు అవసరమైన ఏర్పాట్లను అక్టోబర్ 15 నాటి కి పూర్తి చేయాలని అధికారులను స్పెషల్ చీఫ్ సెక్రటరీ , టూరిజం, కల్చర్ అజయ్ జైన్ ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల నిర్వహణ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తో కలిసి ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, టూరిజం, కల్చర్ అజయ్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అజయ్ జైన్ మాట్లాడుతూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. రాష్ట్రం గర్వపడే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, రోజుకు కనీసం 10,000 మంది, ముఖ్యమైన రోజుల్లో గరిష్ఠంగా 60,000 నుండి 70,000 మందివరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఈ మేరకు ఒకేసారి గరిష్టంగ ఎంత మంది భక్తులు రానున్నారో అంచనా వేసి అవసరమైన వసతులు కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించాలన్నారు. భక్తులు స్థానికంగా, ఉమ్మడి జిల్లాలు, మన రాష్ట్రం నుండే కాకుండా బెంగళూరు, హైదరాబాద్ వంటి ఇతర నగరాల నుంచీ, దేశ, విదేశాల నుండి కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు తగ్గట్లు రవాణా ఏర్పాట్లు, వసతుల కల్పన అన్ని అభివృద్ధి పనులు అక్టోబర్ 15 నాటికే పూర్తవ్వాలని ,అన్ని శాఖలూ తగిన ముందుచూపుతో పథకాలు చేపట్టి, సెప్టెంబర్ 30 నాటికి కనీసం 90 శాతం పనులను పూర్తిచేయాలన్నారు. ప్రాతిపదికన అభివృద్ధి చేయాలన్నారు. ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా ఇంటర్నల్ రింగ్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని,ట్రాఫిక్ మేనేజ్మెంట్, పార్కింగ్ సౌకర్యాలు జరిపి అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సెక్యూరిటీ ప్లాన్ను సమగ్రంగా సిద్ధం చేస్తామన్నారు. భక్తుల రాకపోకలు, ముఖ్య ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పటిష్టమైన పహారా ఏర్పాట్లపై స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

# అయ్యా... ఎస్వీయూ స్నాతకోత్సవం నిర్వహించండి

● రెండేళ్లయిన వేడుక చేయరా.? సార్ ● ఇంచార్జి పాలనలో అస్తవస్తంగా ఎస్వీయూ

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజ ర్ న్యూస్ జూలై 22రాయలసీమ లో అత్యున్నత విద్యాలయమైన శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ కి రెండేళ్ళ గడుస్తున్న స్నాతకోత్సవాన్ని నిర్వహించే వారే కలువయ్యారా.? అంతటి దుస్థితిలో ఎస్వీ యూనివర్సిటీ కొనసాగుతుండడం అత్యంత దారుణం. యూనివర్సిటీ అంతా ఇన్చార్జి పాలనలోనే అస్తవ్యస్తంగా మారుతుంది. విశ్వవిద్యాలయం మాజీ వీసీ రాజారెడ్డి కాలంలో 2020-21, 22 రెండు ఏళ్ళు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ తర్వాత వచ్చిన విసి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర రాజకీయాల సమీకరణలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో కొన్ని కారణాలవల్ల ఆయన రాజీనామాతో స్వల్ప కాలంలో వైదొలిగారు. అనంతరం ఇంచార్జి విసిగా సీనియర్ ఆచార్యులు అప్పారావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అయితే గత ఏడాది కాలంగా ఎస్వీయూలో పాలన అస్తవ్యస్తంగా తయారయిందని మేధావులు, పరిశోధకులు, సిబ్బంది బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. 2020, 21, 22 కాలంలో డిగ్రీ పూర్తయిన విద్యార్థులు పిజి పూర్తి అయిన కూడా స్నాతకోత్సవ డిగ్రీ ఇవ్వకపోవడం దారుణమని విద్యార్థి సంఘాల నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన వర్సిటీ ఇన్చార్జి పాలనలో స్నాతకోత్సవం నిర్వహించడానికి ఎటువంటి చర్యలు తీసుకుపోవడం దారుణం. దీనిని సాకుగా చూపి యూనివర్సిటీలో కొంతమంది వ్యక్తులు సిబ్బంది స్నాతకోత్సవ డిగ్రీలను ఐదు నుంచి 50 వేలు వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని యూనివర్సిటీలో విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు కూడా సిలబస్ పూర్తికాకుండానే నిర్వహించడం, కొన్ని పరీక్షల్లో క్యూస్షన్ పేపర్లు తార్మారు కావడం, హాల్ టికెట్స్ లలో పేర్లు, ఫొటోలు తారుమారు కావడం, పరీక్షల మూల్యాంకనంలో తప్పులు తడాఖా చోటుచేసుకున్నాయి. ఎస్వీయూ పరిధిలో రాయలసీమ జిల్లాలే కాకుండా ఇటీవల కాలంలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు చాలామంది విద్యార్థులు డిగ్రీలు చేశారు. సుదూర ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చి విద్యార్థులు కాన్వకేషన్ డిగ్రీని తీసుకోవాలంటే రోజులు కాదు సంవత్సరాలు కూడా పడుతుంది. అలా కాకుండా సర్టిఫికెట్ ఒక రోజులోనే విద్యార్థులకు అందాలు అంటే 5000 నుంచి 50 వేల రూపాయల వరకు మధ్యవర్తులు ద్వారా ముడుపులు చెల్లించుకోవాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పలుమార్లు విద్యార్థి సంఘాల నేతలు వర్సిటీ ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన తగిన చర్యలు తీసుకోలేదని మండిపడుతున్నారు. వర్సిటీలో పరీక్షల కేంద్రాన్ని పరీక్షల విభాగాన్ని సంస్కరిస్తామని ఆన్లైన్ పద్ధతిలో తీసుకువస్తామని వర్సిటీ ఉన్నతాధికారులు చెబుతున్న ఉపక్రమించకపోవడం దారుణం. అంతేకాకుండా ఉద్యోగుల బదిలీలో భాగంగా తమకు అనుకూలమైన వారిని ఏడి బిల్డింగ్ లోనే మార్చుతూ అనుకూలం లేని వారిని ఇతర విభాగాలకు బదిలీ చేస్తూ పారదర్శకతకు పాతర వేశారు. ఎడి బిల్డింగ్ లో అన్ని విభాగాలను సమూలంగా ప్రక్షాళన చేసి అక్కడ పనిచేస్తున్న ఏళ్ల తరబడి అక్కడ పనిచేస్తున్న వారిని తక్షణమే ఇతర విభాగాలకు బదిలీలు చేయాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి స్నాతకోత్సవ డిగ్రీ కోసం వచ్చే విద్యార్థులకు వెంటనే రెండు రోజుల్లో ఇన్అడ్వాన్స్ సర్టిఫికెట్లు విద్యార్థులకు అందేలా ఎటువంటి అవినీతి, మధ్య దళారి చేతుల వ్యవహారం లేకుండా చూడాలని విద్యార్థి సంఘాల నేతలు కోరుతున్నారు. అయితే ఇప్పటికే రెండు సంవత్సరాలకు పైగా స్నాతకోత్సవ డిగ్రీ కార్యక్రమాన్ని నిర్వహించకపోవడం దారుణమని విద్యార్థి సంఘాల



నేతలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఇంచార్జి విసి పాలనలో ఎన్నో వర్సిటీలో ఎన్నో దొంగతనాలు, దోపిడీలు, విద్యార్థి వ్యతిరేక కార్యక్రమాలు బయట వ్యక్తులు చేస్తున్న వర్సిటీలో తగిన భద్రతా సిబ్బంది లేకపోవడం పరిపాలనలో ముఖ్యంగా అకాడమిక్ అంశాలలో కావచ్చు బోధన, పరిశోధన రంగాల్లో కూడా వర్సిటీ 20 సంవత్సరాలు వెనుకకు పడిపోయిందని వర్సిటీ మేధావులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా కూటమీ ప్రభుత్వం మేల్కొని వెంటనే వర్సిటీకి శాశ్వత విసిని సమర్థవంతమైన ఎటువంటి అవినీతి ఆరోపణలు లేని వ్యక్తిత్వం కలిగిన అకడమిక్ అంశాలలో మంచి ప్రావీణ్యం కలిగిన, పరిపాలనలో చాతుర్యం కలిగిన ఐఐటీకి చెందిన ఆచార్యులను ఉపకులపతిగా నియమించి వర్సిటీని దేశంలో ఉన్న స్థాయిలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేయాలని మేధావులు, పరిశోధకులు విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. మరి ఏం జరుగుతుంది అన్న విషయం .

## పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి
# నిర్వాసితులకు న్యాయం.

● ఇద్దరి పిటిషన్ల తో తుని మండలంలోని బాధితులందరికీ సాయం ● ండు పిటిషన్లు వేసిన ఇరివురి పిటిషన్ దారులకు రూ.6.36 లక్షల సాయం ● తుని మండలంలోని బాధితులందరికీ రూ.9.50 కోట్ల సాయ ● కీలకపాత్ర వహించిన లోకాయుక్త



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి పోలవరం ప్రాజెక్టు పునః నిర్మాణ ప్యాకేజీ కింది నిర్వాసితులకు సరైన పరిహారం అందజేయడం ద్వారా పౌరుల హక్కులను పరిరక్షించడంలో లోకాయుక్త, ఉప-లోకాయుక్త సంస్థ మరోసారి కీలక పాత్ర వహించింది.పోలవరం ప్రాజెక్టు క్రింద ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ప్రయోజనాల నుండి తమను మినహా ఇంచటంపై నల్లాల వెంకట రమణమ్మ, నల్లాల శేషగిరిలు 2019లో పిటిషన్ దాఖలు చేశారు. తమ నివాసాలు పోలవరం ప్రాజెక్టు ప్రభావిత ముంపు ప్రాంతంలో ఉన్నప్పటికీ లబ్దిదారుల జాబితాలో చేర్చకపోవడంతో వారు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. సంస్థ జోక్యం తరువాత ప్రాజెక్టు నిర్వాహకుడు, జాయింట్ కలెక్టర్ ఫిర్యాదిదారులకు ఇంటిస్థలం కేటాయింపుతో పాటు రూ.6,36,000/- లు, రూ.25,000/- ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి క్రింద చెల్లించారు. దీని వలన కుమ్మరిలోవ గ్రామం (తుని మండలం)లోని అన్ని ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల ప్రయోజనం కోసం ప్రభుత్వం రూ.9.50 కోట్లు మంజూరు చేసింది. ఈ ఫిర్యాదు వలన ఫిర్యాదిదారులతో పాటు ఇతర ప్రభావిత కుటుంబాలకు కూడా లబ్ది చేకూరింది. ఫిర్యాదిదారుల సమస్య పరిష్కరించడంలో లోకాయక్త క్రియాశీలకంగా వ్యవహరించింది.రాష్ట్రంలో బలహీన వర్గాల హక్కులను కాపాడటంలో, పునరావాస విధానాల పారదర్శకతను అధికారులు అమలు చేయటంలో లోకాయుక్త మరియు ఉప-లోకాయుక్త సంస్థ కీలక ప్రభావాన్ని ఈ కేసు స్పష్టం చేస్తుంది.



# విజయవాడ పోలీసులపై బార్ అసోసియేషన్ ప్రైవేట్ కేసు

● మిధున్ రెడ్డి అరెస్టు సమయంలో పోలీసులు, న్యాయవాదుల మధ్య ఘర్షణ వాతావరణం

● కోర్టుల ఆవరణలోకి వెళ్లకుండా నిలువరించిన పోలీసులపై మానవ హక్కుల కమిషన్, బార్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయనున్న న్యాయవాదులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :
గత కొంతకాలంగా విజయవాడలో పోలీసులు, న్యాయవాదుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నది. ముఖ్యంగా వైసీపీకి చెందిన పలువురు నాయకుల అరెస్టు సమయంలో కోర్టుల వద్ద ఈ వాతావరణం ఏర్పడుతుంది. వైసీపీ నాయకులకు అనుకూ లంగా కేసును తీసుకున్న న్యాయవాదులకు పోలీసులు పలు రకాలుగా ఆటంకాలు కలిగించడంతో ఈ పరిస్థితి తరుచూ ఏర్పడుతోంది. వైసీపీ నేత, పార్లమెంట్ సభ్యులు మిధున్ రెడ్డి అరెస్టు సమయంలో కోర్టుల ఆవరణలో పోలీసుల కు, న్యాయవాదులకు మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదనలు చోటుచేసుకున్నాయి.మిధున్ రెడ్డి అరెస్టు ఆదివారం చోటుచేసుకున్నది. ఆయన్ను న్యాయమూర్తి ముందుకు తీసుకువచ్చిన సమయంలో పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు కోర్టులకు నాలుగు వైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. మరీ ముఖ్యంగా చిత్తూరు, కడప జిల్లాల నుంచి మిధున్ రెడ్డి అనుకూల వర్గం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కోర్టు వద్దకు తరలివచ్చారు. ఎటువంటి గొడవలు, వివాదాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు కోర్టుల ఆవరణలోకి కూడా ఎవరినీ వెళ్లనీయకుండా నిలవరించారు. వీరిలో న్యాయవాదులకు కూడా మినహాయింపు ఇవ్వకుండా నిలువరించడంతో ఇరువర్గాల మధ్య వివాదం చోటు చేసుకున్నది. మిధున్ కు అనుకూలంగా వాదించే న్యాయవాదులను మినహా ఎవరినీ కోర్టుల ఆవరణలోకి పోలీసులు అనుమతించలేదు. ఆ రోజు ఆదివారం అయినప్పటికీ పలువురు న్యాయవాదులు తమ క్లయింట్లను కోర్టుల ఆవరణలోని తమ కార్యాలయాలకు రావాలని ముందుగా సమాచారం ఇచ్చారు. అటువంటి వారినీ కూడా పోలీసులు లోపలకి అనుమతించలేదు.

**బార్ అసోసియేషన్ కార్యాలయంలోకి అనుమతి నిరాకరణ**

అయితే కోర్టుల ఆవరణలో బర్ అసోసియేషన్ కార్యాలయం ఉంది. ఆ కార్యాలయంలోకి బార్ అసోసియేషన్ ప్రతినిధులను కూడా వెళ్లకుండా పోలీసులు నిలువరించారు. దీనితో పలువురు న్యాయవాదులు పోలీసుల వైఖరి పట్ల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమ విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించిన పోలీసులపై మానవ హక్కుల కమిషన్ కి ఫిర్యాదు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా బార్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేయనున్నారు. సోమవారం విజయవాడలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా ప్రైవేట్ కేసు వేయడానికి నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం పోలీసులు వ్యవహరించిన తీరుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను న్యాయవాదులు సేకరిస్తున్నారు. వీటిని ఆధారంగా చేసుకుని రిట్ పిటిషన్ వేయడంతోపాటు బార్ కౌన్సిల్, మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నారు.

## తిరుపతికి స్వచ్ఛ సర్వేక్షన్-2025అవార్డు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిదేశవ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్ -2025 అవార్డు తిరుపతి కి రావడం ఎంతో సంతోషదాయకం అని రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి పరియు జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్ అన్నారు.మంగళవారం స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు స్వచ్ఛత విజయోత్సవ సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, ఎం.ఎల్.ఏ లు ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుదీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి పరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్..జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ...తిరుపతి జిల్లాకు వివిధ హోదాలలో ఉన్నటువంటి కార్మికులకు అధికారులకు మరి మీ అందరితో కూడా సమయానికి పని చేయించడంతో పాటు అంత మంచి రిజల్ట్ రావడానికి కారణమైన మున్సిపల్ కమిషనర్ మౌర్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ప్రతి మూడవ శనివారం ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద కార్యక్రమంలో భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ అందరికీ పరిశుభ్రత పై అవగాహన ఉండేలా ఒక సమాచారాన్ని చేరవేసిన నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ముఖ్యమంత్ర ఒక ఆలోచన వస్తే దానిని ఆచరణలో పెట్టి కార్యరూపం దాల్చేలా నిత్యం కృషి చేస్తారని తెలిపారు. మన పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. మన భావితరాలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ స్వచ్ఛభారత్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 2004కు ముందు కూడా ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు గారు పారిశుద్ధ కార్మికులు బాగుండాలని, వారు ఆరోగ్యంగా ఉండేలా ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి గారు ప్రపంచ దేశాల పర్యటనలకు వెళ్ళినప్పుడు అక్కడున్నటువంటి పారిశుద్ధ నిర్వహణను గమనించి అదేవిధంగా మన రాష్ట్రం కూడా పరిశుభ్రతను పాటించేలా పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. దేశంలోనే స్వచ్ఛత లో భాగంగా రాష్ట్రానికి విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి మునిసిపాలిటీలకు స్వచ్ఛా సర్వేక్షన్ - 2025 అవార్డు రావడానికి శానిటరీ వర్కర్స్ చాలా కష్టపడ్డారని అందుకు నిదర్శనమే ఈ అవార్డు అని తెలిపారు. ప్రజాప్రతినిధులందరూ ముఖ్యమంత్రి గారి అడుగుజాడల్లోనే నడుస్తూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారని తెలిపారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు గారు తూకివాకం దగ్గర ఏర్పాటుచేసిన వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను పరిశీలించి దానిని ఇంకా మెరుగుపడేల చేయాలని చెత్త నుండి సంపద తయారు చేసే మార్గాలను అన్వేషించి పలు సూచనలు ఇచ్చారనీ అన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మెరుగ్గా పనిచేసి తిరుపతి జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకురావాలని కమిషనర్ మౌర్యాకి సూచించారు. ఈరోజు తిరుపతి నగరపాలక సంస్థకి ఈ అవార్డు రావడం,ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా గర్వంగా ఉందని అన్నారు. సానిటరీ వర్కర్లు అందరూ కూడా చాలా కష్టపడుతున్నారని వారి పిల్లల భవిష్యత్తు కూడా ఈ ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. పేదరికం లేని సమాజం ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం గా నారా చంద్రబాబు నాయుడు పి-4 కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఈ కార్యక్రమం అమలు దిశగా బాటమ్ 20% లో ఉన్న బంగారు కుటుంబాలకు మొదటి 10 శాతం లో ఉన్న ధనవంతులైన మార్గదర్శలను ఎన్నుకొని బంగారు కుటుంబాలకు చేయూతనివ్వాలని అన్నారు.తిరుపతి నగరపాలక కమిషనర్ మాట్లాడుతూ.. దేశంలోనే పుణ్యక్షేత్రమైన తిరుపతిని ఉత్తమ స్థానంలో నిలపడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. సూపర్ స్వచ్ఛ లీగ్ లో తిరుపతి రావడం గర్వకారణంగా ఉందని అన్నారు. పారిశుద్ధ్యం పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అన్నారు. ఒక్కో వార్డుకు ప్రత్యేకంగా సచివాలయ సిబ్బందిని ఏర్పాటు చేసి చెత్త నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. స్వచాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలోని సుమారు 25 ప్రాంతాల్లో ఎక్కువగా చెత్త కుప్పలను పూర్తిగా తొలగించి మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. సఫాయి మిత్ర సురక్ష కింద పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు, వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. పారిశుద్ధ్యం పై ప్రజల్లో మంచి అవగాహన కల్పించామని అన్నారు. తిరుపతి నగరంలో ఉత్పత్తి అయ్యే 250 టన్నుల చెత్త నిర్వహణ చేసి జీరో వేస్ట్ సిటీ గా మార్చుతామని అన్నారు. గార్బేజ్ ఫ్రీ సిటీ లో 7 స్టార్ రేటింగ్ సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు. తూకివాకం వద్ద ఉన్న ఇంటిగ్రేటెడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ నుండి మరింత బాగా నిర్వహిస్తామని అన్నారు. రానున్న కాలంలో తిరుపతిని దేశంలోనే ఉత్తమ స్థాయిలో ఉంచేలా కృషి చేస్తామని అన్నారు. ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరి సహకారంతోనే అవార్డు సాధించామని అన్నారు. ఇదే స్ఫూర్తి తో స్వచ్ఛ తిరుపతి నీ సాధించేందుకు మరింత కృషి చేస్తామని అన్నారు.తిరుపతి ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ ... స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డు కార్పోరేషన్ కు దక్కడం తిరుపతి తొలిగించి ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు అంకిత భావంతో పని చేయాలని ఆయన కోరారు. ప్రజలు కూడా తమవంతు బాధ్యతతో వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ .. స్వచ్ఛ లీగ్ అవార్డు తిరుపతి నగర పాలక సంస్థ కి రావడం కమిషనర్ మరియు సానిటరీ వర్కర్స్ యొక్క కృషి ఫలితమే అని వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తి తో శ్రీ కాళహస్తి మునిసిపాలిటి ని కూడా పరిశుభ్రత లో ప్రథమ స్థానం లో నిలిపేల కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజా ప్రతినిధులు సభనుద్దేశించి ప్రసంగిస్తూ తిరుపతి నగరపాలక సంస్థ కి ప్రతిష్టాత్మక అవార్డు రావడం చాల శుభదాయకం అని అన్నారు. ఈ అవార్డు రావడానికి నగరపాలక కమిషనర్ కి మరియు కారణమైన పారిశుధ్య కార్మికులకు ధన్యవాదాలు తెలియజేసారు.కార్యక్రమానంతరం తిరుపతి నగరపాలక సంస్థకు ఈ అవార్డు రావడానికి ప్రధాన కారణమై,అహర్నిశలు శ్రమించినటువంటి సానిటరీ వర్కర్స్ కు జిల్లా ఇన్చార్జి మంత్రి చేతులమీదుగా మొమెంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి ముని కృష్ణ, గ్రీన్ అండ్ బ్యుటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహా యాదవ్, హస్త కళా అభివృద్ధి కార్పోరేష న్ శానిటరీ వర్కర్స్ లు, పాల్గొన్నారు.

# సిజేరియన్ ప్రసవాల తగ్గింపుపై దృష్టి

● సహజ ప్రసవాల పెంపునకు ప్రత్యేక పథకం ● పలు దశల్లో ప్రసూతి సేవల్ని అందించడానికి 1264 మంది సుశిక్షిత ప్రసూతి సహాయకులు

● ప్రసవాల సంఖ్య ఎక్కువగా ఉన్న 86 ఆసుపత్రుల్లో ప్రారంభం కానున్న పథకం ● మంత్రి సత్యకుమార్ యాదవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో సిజేరియన్ ప్రసవాల తగ్గింపుపై వైద్యారోగ్య శాఖ ప్రత్యేక దృష్టిని సారించింది. ఈ దిశగా సుశిక్షితులైన మిడ్‌వైవ్స్ (ప్రసూతి సహాయకులు) ద్వారా సహజ ప్రసవాల్ని ప్రోత్సహించే పథకానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు.ప్రస్తుతం ప్రసవ సమయాల్లో ప్రభుత్వాసుపత్రుల్లోని స్టాఫ్ నర్సులే ప్రసూతి సేవల్ని అందిస్తున్నారు. వీరికి వివిధ అంశాలపై తగిన పరిజ్ఞానం, శిక్షణ కొరవడడంతో సిజేరియన్ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈలోటును తీర్చేందుకు ఎంపిక చేసిన స్టాఫ్ నర్సులకు 18 నెలల పాటు ప్రసవానికి ముందు, ప్రసవ సమయం, ప్రసవానంతర సేవలకు సంబంధించిన అంశాలపై సమగ్ర శిక్షణ అందించి మహిళలు సహజ ప్రసవాల పట్ల మొగ్గు చూపేలా ఈ ప్రత్యేక పథకాన్ని రూపొందించారు. తొలి విడతలో సంవత్సరానికి 600 నుంచి 6000 పైగా ప్రసవాలు జరుగుతున్న 86 ప్రభుత్వాసుపత్రుల్లో సుశిక్షితులైన 1264 మంది ప్రసూతి సహాయకుల్ని(మిడ్‌వైవ్స్) నియమిస్తారు. వీరు వివిధ సమయాల్లో అందించాల్సిన సేవలు, విధులపై సమగ్ర జాబ్ చార్టును రూపొందించి ప్రసూతి సేవల నాణ్యతను ఈ పథకం కింద పెంచుతారు. ఔట్ పేషెంట్(ఓపీ) సర్వీసుల్లో భాగంగా గర్భవతుల పూర్వ ఆరోగ్య వివరాలు, ప్రస్తుత స్థితి, ప్రసవ విషయ పరిజ్ఞానం, సరైన పోషణ, వ్యాయామ అవసరాలు, సహజ ప్రసవాల వల్ల కలిగే లాభాలను శిక్షణ పొందిన మిడ్‌వైవ్స్ అందిస్తారు. లేబర్ రూముల్లో ప్రసవ నొప్పులకు సంబంధించిన విషయ పరిజ్ఞానం మరియు వాటిని భరించే విధానం, సహజ ప్రసవానికి అవసరమైన సలహాలు, ఏవైనా క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యే అవకాశాల గుర్తింపు మరియు చేపట్టాల్సిన చర్యలపై వీరు తగు సలహాలిస్తూ అప్రమత్తంగా ఉంటారు. ప్రసవానంతరం తల్లి మరియు బిడ్డ ఆరోగ్య పరిస్థితి అంచనా, తల్లిపాల విశిష్టతను వివరించడంతో పాటు తల్లీబిడ్డల మధ్య మానసిక అనుబంధాన్ని పెంచడం, ప్రసవానంతరం ఎదురయ్యే సమస్యల పై దృష్టి పెడతారు. ప్రస్తుత స్టాఫ్ నర్సుల విషయ పరిజ్ఞానం, శిక్షణా రాహిత్యాల వలన ప్రసవ సమయాల్లో డాక్టర్ల పాత్ర ఎక్కువగా ఉండడంతో...సిజేరియన్ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఒక అంచనా.
కేంద్ర ప్రభుత్వ సాయంతో జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్ హెచ్ ఎం) కింద అమలయ్యే ఈ పథకానికి సంబంధించిన పలు అంశాల్ని లోతుగా చర్చించి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ఈ పథకం విస్తృతిని పెంచాలని, గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల్లో ప్రసవాలు నిర్వహించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి కేంద్రంలోనూ ఒక సుశిక్షిత ప్రసూతి సహాయకురాలు(మిడ్‌వైఫ్) ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.
ఈ పథకం కింద ఎంపిక చేసిన ప్రతి స్టాఫ్ నర్సుకు 18 నెలల పాటు సమగ్రమైన శిక్షణ అందించడానికి స్టైపెండ్‌తో కలిపి రూ.2.50 లక్షలు ఖర్చవుతుందని అంచనా.
2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మొత్తం ప్రసవాల్లో 56.12 శాతం సిజేరియన్ ప్రసవాలు జరిగినట్లు సమాచారం. ఇందులో ప్రభుత్వాసుపత్రుల్లో జరిగిన ప్రసవాల్లో 41.40 శాతం సిజేరియన్లు కాగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో 67.71 శాతం మేరకు సిజేరియన్ ప్రసవాలు జరిగాయి.

# అద్దంకి పరిధిలోనే రూ.110 కోట్లతో రోడ్ల నిర్మాణం

● అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ కూటమి ప్రభుత్వం ● స్కాముల వైసీపీ... చేసేవన్నీ దుష్ప్రచారాలే

● ప్రజల్లో చెడ్డ పేరుతో చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నం ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్




అద్దంకి: అద్దంకి నియోజకవర్గ పరిధిలో రూ.110 కోట్లతో రహదారులు నిర్మించినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల కనీసం మరమత్తులకు కూడా నోచుకోలేదని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కనీసం తట్ట మట్టి వేసిన పాపాన కూడా పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. రూ.5.10 కోట్లతో నిర్మించనున్న వెంపరాల - మైలవరం బీటీ రోడ్డుతో పాటు రూ.55 లక్షల జల్ జీవన్ మిషన్ కు ముందుగా మంత్రి శంకుస్థాపన చేశారు. వెంపరాల-మైలవరం తారు రోడ్డును ఐదు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.
పంచాయితీరాజ్, నాబార్డ్, ఆర్ అండ్ బీ నిధులతో ఈ రోడ్లను నిర్మించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కిలోమీటర్ రోడ్డును కూడా వేయలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. రోడ్ల వ్యవస్థను కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ చర్యలతో ప్రస్తుతం రోడ్లు వేయాలన్నా కష్టంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. పట్టణాలు, నగరాలతో సమానంగా గ్రామాలు, మారుమూల పల్లెలకూ మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.
వైసీపీ నాయకులు లిక్కర్ స్కామ్ తో పాటు అన్ని రకాల స్కాముల్లో ఇరుక్కుని కొట్టుమిట్టాడుతున్నారని మంత్రి గొట్టిపాటి వివరించారు. స్కాముల పేరుతో ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకున్న వైసీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై బురద జల్లే కార్యక్రమం చేపట్టారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. దొంగ కార్యక్రమాలు పెట్టి ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. ప్రజలకు మంచి చేసిన వారిని, ఏ విధమైనా మంచీ చెయ్యని వారిని ప్రజలు ఒకే విధంగా చూడకూడదన్నారు. వైసీపీ వికృత చర్యలను ప్రజలు కూడా ఖండించాలన్నారు. మోసం పేరుతో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు తమ ఉనికిని కాపాడుకునేందుకు డ్రామాలాడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. సుమారు 65 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ఏడాదికి రూ.33 వేల కోట్లను పింఛన్లుగా అందిస్తున్నామని, తల్లికి వందనం ద్వారా ఒకే రోజు రూ.10,000 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. వీటితో పాటు ఉచిత గ్యాస్ అందిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిందన్నారు. వైసీపీ చర్యలతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందిస్తున్నామని ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేవుడి పేరుతో ముంబయి మాఫియా రూ. కోట్లు దోపిడీ

● అయోధ్య రాముడి పేరు చెప్పి భక్తులకు కుచ్చు టోపీ ● స్టాల్స్, స్పాన్సర్ షిప్‌ల పేరిట రూ. కోట్లు వసూలు ● ఊరూ పేరూ లేని సంస్థల పేర్లు చెప్పి మీడియా పార్టనర్స్ అంటూ బుకాయింపు

విశాఖపట్నం అంటేనే ప్రశాంతతకు, భక్తికి, ఆతిథ్యానికి పెట్టింది పేరు. దీన్ని కొంత మంది స్వార్థ పరులు భక్తి ముసుగులో కోట్ల రూపాయలను కొల్ల గొట్టేందుకు పథకం రచించారు. ఇందు కోసం అయోధ్య రామాలయ నమూనాన్ని బీచ్ రోడ్డులో భారీ ఎత్తున సెట్స్ వేసి భక్తుల నుంచి టికెట్ల రూపంలో కోట్ల రూపాయల వసూలుకు తెర లేపారు. అయోధ్య రాముడుతోపాటు బద్రాద్రి రామున్ని కూడా ఇందులో పొందుపరిచారు. ఇక్కడ పూజలు, కళ్యాణాలు నిర్వహిస్తే అయోధ్య, భద్రాద్రిలో చేసిన పుణ్యం వస్తుందంటూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంతటితో ఆగకుండా సోషల్ మీడియాలో మీమ్స్, రీల్స్, స్టాండప్ న్యూస్‌ల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి హిందువులను బురిడీ కొట్టించారు. అసలు విషయంలోకి వస్తే విశాఖ బీచ్ రోడ్డు దరి పార్క్ హొటల్ పక్కన కేటీ రాయుడి అనే వ్యక్తికి చెందిన అనుమోలు అనే పేరుతో ఓపెన్ ఫంక్షన్ హాల్ ఉంది. సాధారణంగా ఈ ఫంక్షన్‌లో ఉన్నత వర్గాలకు చెందిన వ్యక్తులు పెళ్లిళ్ళకు తదితర కార్యక్రమాలకు అద్దెకు తీసుకుంటుంటారు. మధ్యతరగతి వారికి ఈ ఫంక్షన్ హాలు అందుబాటులో ఉండదనేది బహిరంగ సత్యమే. ఇదిలా ఉండగా ముంబయికి చెందిన ఓ ఈవెంట్ మేనేజర్ దత్త అనే వ్యక్తి 'అయోధ్య రెప్లికా టెంపుల్' కు రూపకల్పన చేశాడు. ఇందుకు స్థానికుల సహాయం కావాలి కాబట్టి తునికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి సహాయం కోరాడు. స్థానికంగా ప్రసాద్‌కు పలుకుబడి ఉండటంతో ఈవెంట్ మేనేజర్ ఇతన్ని భాగస్వామిగా చేసుకున్నాడు. ప్రసాద్ రాజా కుసునం, దుర్గాప్రసాద్‌ల సహాయంతో గత మే నెల 22 హనుమాన్ జయంతి రోజు నుంచి ఆగస్టు 2వ తేదీ వరకూ నిర్వహించేందుకు ఫంక్షన్ హాల్ యజమాని రాయుడుతో ఒప్పందం కుదుర్చుకున్నారు. 'అయోధ్య రెప్లికా టెంపుల్' అంటూ సెట్స్ వేసి భక్తులకు పూజలకు అవకాశం కల్పించారు. ప్రవేశ రుసుం కింద రూ. 50 రూపాయలు, పూజలు, ప్రత్యేక పూజల కింద 300, 500, సీతారాముల కళ్యాణం అంటూ 2999 రూపాయలుగా టికెట్ల ధరలు నిర్ణయించి వసూళ్ళ కు పాల్పడ్డారు. అంతేగాకుండా లోపల భక్తి సాహిత్యం, హనుమాన్ తాయత్తులు, సీతారాముల కళ్యాణం అక్షింతలు విక్రయాల కోసం స్టాల్స్ నిర్వహించి ఒక్కొక్క స్టాల్ నుంచి లక్షలాది రూపాయలు దండుకున్నారు. నగరంలోని బడా వ్యాపార వేత్తలు ఆధ్యాత్మిక చింత కలిగిన పారిశ్రామిక వేత్తల నుంచి కోట్లాది రూపాయలు డొనేషన్స్ రూపంలో వసూలు




చేశారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ దోపిడీ వాస్తవాలను బయటకు పొక్కకుండా ఊరూ పేరూ లేని మీడియా సంస్థలను పార్టనర్స్‌గా చూపించి వాస్తవ ఇదిలా ఉండగా సీతారాముల కల్యాణం జరిపేందుకు సాక్ష్యాత్తూ బధ్రాచలం ఆలయ ఆస్థాన పండితులు వస్తున్నారంటూ తప్పుడు ప్రచారం నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు. దీంతో తండోపతండాలుగా కల్యాణ టికెట్లకు భక్తులు ఎగబడ్డారు. అయితే ఆస్థాన పండితులు రాక పోవడంతో భక్తులు అనుమానం వ్యక్తం చేస్తూ విషయాన్ని భద్రాద్రి ఆలయ అధికారులను విషయం పై సంప్రదించారు. దీంతో భద్రాద్రి ఈవో రమాదేవి రంగంలోకి దిగి విచారణ జరిపి భక్తులను మోసగించారన్న విషయం గ్రహించి విశాఖ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు.




# కమలంలో కుమ్ములాటలు..

## బిజెపిలో డిష్యుం... డిష్యుం...
## అగ్గి రాజేస్తున్న ఈటల, బండి కామెంట్స్
## రాజాసింగ్ వర్సెస్ మాధవి లత

**తెలంగాణలో కాషాయ పార్టీ ఎలాగైనా పవర్లోకి రావాలని లెక్కలు వేసుకుంటోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లోనే అధికారం కోసం ప్రయత్నించిన బీజేపీ.. ఎన్నికల సమయంలో సెల్ఫోల్ వేసుకోవడంతో కేవలం 8 సీట్లకే పరిమితం అయ్యింది. ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం పుంజుకుని ఏకంగా 8 ఎంపీ సీట్లను గెలుచుకుంది. అయితే గతంలో కంటే ఆ పార్టీకి ఓట్ల శాతం గణనీయంగా పెగిరింది.. కానీ నేతల మధ్య మాత్రం ఐక్యత లేదని అనేకసార్లు ఋజువు అయింది. తాజాగా తెలంగాణ బీజేపీలో నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గ పోరు మరోసారి బయటపడింది. అటు బండి ఇటు ఈటెల మధ్య పోరు తారాస్థాయికి చేరగా రాజాసింగ్ , మాధవీ లతల హడావిడి అంతా ఇంతా కాదు. ఈ తరుణంలో కార్యకర్తలలో కూడా విభేధాలు విస్పష్టంగా కనిపిస్తుండటంతో అధికారంలోకి వస్తామంటు నేతలు పలుకుతున్న మాటలు బీరాలేనా? అన్న అనుమానాలు వ్యక్తం మవుతున్నాయి. త్వరలో స్దానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ కుమ్ములాటలు పార్టీని ఏ పుట్టి ముంచుతాయన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**



సైతాంతిక సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తామని చెప్పే భారతీయ జనతా పార్టీ తెలంగాణలో నాయకుల కొమ్ములాట కొనసాగుతోంది. చిన్న ప్రకటనలు కాస్త చిలికి చిలికి గాలి వానగా మరి అగ్గి రాజేస్తుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మధ్య జరిగిన గొడవ ఢిల్లీని తాకింది. ఇక పార్టీ అధ్యక్షుడు పోటీలో తానున్నానని ప్రకటించి నామినేషన్ వేసేందుకు వెళ్లిన ఎమ్మెల్యే రాజేష్ సింగ్ ను అడ్డుకోవడం రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్ రామచందర్ రావు కు కేటాయించడంతో ఆయన భారతీయ జనతా పార్టీకి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి సంచలన ఆరోపణలు చేశారు. రాజా సింగ్ కౌంటర్ గా హైదరాబాద్ ఎంపీగా పోటీ చేసిన మాధవి లత ఘాటైన విమర్శలు చేశారు. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని, గత ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నిస్తామని తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ప్రకటించే నేతలకు రాష్ట్ర పార్టీలో జరుగుతున్న కుమ్ములాటలు అటు ఢిల్లీ నేతలకు ఇటు బిజెపి అసలు సిసలైన కార్యకర్తలకు నచ్చడం లేదు.

భారతీయ జనతా పార్టీలో ఇద్దరు కీలకనేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బిజేపి నేత బండిసంజయ్ హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే, మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్ ల మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటుంది. తాజాగా ఈ ఇద్దరూ నేతలు మీడియా ముందుకు వచ్చి ఒకరిపై ఒకరు అసంతృప్తిని వెళ్ళగక్కుతుండటం చర్చగా మారింది. మొన్నటి వరకు అంతర్గతంగా ఉన్న విభేధాలు ఇప్పుడు బహిర్గతమవ్వడంతో ఈ ఎపిసోడ్ ఏటు దారి తీస్తుందోనని కార్యకర్తలలో అందోళన వ్యక్తం అవుతోంది.

### హుజురాబాద్ను బేస్ చేసుకుని ఈటల, బండిమాటల యుద్ధం

తెలంగాణ బీజేపీ నేతల దృష్టి అంతా హుజరాబాద్ పై ఫోకస్ అవుతుంది. ఒకేసారి బండి సంజయ్. ఈటల రాజేందర్, హుజురాబాద్ను బేసె చేసుకుని ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటు ఉండటంతో నేటి రాజకీయాలే కేంద్ర సర్కిల్స్ లో ఉత్కంట రేపుతున్నాయి. కేంద్ర శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సైకిళ్ల పంపిణిలో భాగంగా హుజురాబాద్ కు వెళ్లారు అక్కడే గ్రూపు రాజకీయాల గురించి మాట్లాడారు ఏవరైన గ్రూపులను ప్రోత్సహిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ రాదని కరాకండిగా చేప్పారు.

### హుజురాబాద్ బీజేపీ ఇన్ ఛార్జ్ గా ఈటల వర్గీయుడి రాజీనామా

సంజయ్ మాట్లాడిన కొన్ని గంటల్లోనే ఈటల వర్గీయుడి హుజురాబాద్ బీజేపీ గో కన్వినర్ గౌతమ్ రెడ్డి పార్టికి రాజీనామా చేశారు. తర్వాత మరో 24 గంటల్లో సమావేశం నిర్వహించుకోని పార్టీల వర్గీయుల శామీర్ పేటలోని ఈటల నివాసానికి తరలి వెళ్లారు. హుజురాబాద్ పరిణామాలు దృష్టిలో పెట్టుకోని బండి సంజయ్ పై ఈటలపై పరోక్షంగా తీవ్ర విమర్శలు చేశారు. 2002లో జిల్లాకు వచ్చారు. మంత్రిగా పనిచేశారు. అడుగుపెట్టని గ్రామం లేదంటూ విమర్శలు గుప్పించారు.

### ఈటల వర్గీయులకు ప్రాధాన్యత ఇచ్చామంటున్న సంజయ్ వర్గం

ఈ విమర్శలు తర్వాత సంజయ్ వర్గీయులు ఎలాంటి కామెంట్ చేయలేదు. అయితే హుజురాబాద్ నియోజకవర్గంలో ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చింది ఈటల అనుచరులకే అంటూ కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మనసులో ఏదో పెట్టుకుని తమను బదానం చేయడం తగదని సంజయ్ తెగ ఫీలైపోతున్నారు. ఈ క్రమంలోనే ఈటల మాట్లాడిన వీడియో టేప్స్ హుజురాబాద్లో ఈటల వర్గీయులకు ఎక్కడెక్కడ పార్టీ పదవుల దక్కయో అన్న విషయాన్ని కూడా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాడానికి రెడి అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఈలాంటి పరిణామాలు ట్రోల్ చేసుకుంటు ఉండటం కాశాయ శ్రేణులను గందోరగోళ పరుస్తుందట.

### ఈ వ్యవహారంపై మాట్లాడవద్దని రాష్ట్ర నాయకత్వంఆదేశాలు

ఇద్దరు ముఖ్యనేతల రాజకీయ విమర్శలు ఎటూ దారితీస్తాయోనని కార్యకర్తాల్లో ఆందోళన






వ్యక్తమవుతుంది. ఇప్పటికే ఈ వ్యవహారంపై మాట్లడవద్దని రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పుడిప్పుడే తెలంగాణలో బీజేపీకి పాజిటివ్ వాతావరణం వస్తుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తున్న తరణంలో బండి, ఈటల మధ్య ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనని పార్టీ పెద్దలు కూడా ఆందోళన చెందుతున్నారట. గత కొన్నాళ్లుగా ఈ ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నప్పటికి ఇంత బహిరంగంగా బయట పడకపోవటం చర్చనీయాంశంగా మారింది.

### ఉప ఎన్నిక తర్వాత ఈటల, బండిసంజయ్ ల మధ్య గ్యాప్

హుజురాబాద్ ఉప ఎన్నికల తర్వాత నుంచి రాజేందర్కి బండి సంజయ్ గ్యాప్ పెరిగిందంటారు. ఆ క్రమంలో సంజయ్ ను రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి తొలగించడంలో రాజేందర్ పాత్ర కీలకంగా ఉందని ప్రచారం సాగింది. అప్పటి నుంచి ఈ ఇద్దరు నేతలు ఎడమోహం... పెడమోహం గానే ఉన్నారు. ఇటీవల రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవుల ఎంపిక సమయంలో రాజేందర్ కు పదవి దక్కకుండా అడ్డుకున్నారనే ప్రచారం సాగింది. కొన్ని రోజుల పాటు ఈ ఇద్దరు నేతల అనుచరుల పాటు సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే నడిచింది. సైలెంట్గా ఉండి.. ఉండి.. ఒక్కసారిగా ఇద్దరు నేతలు నోరు విప్పారు. ఈ ఎపీసోడ్ పై అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకంటుందో వేచి చూడాలి.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో 9391618181**

## జి కిషన్ రెడ్డి పై రాజాసింగ్ విమర్శలు



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖలో జూనియర్ల శకం నడుస్తుందని దానికి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి మద్దతు ఇస్తున్నారని బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ఘాటైన విమర్శలు చేశారు. ఆరోపించారు. తాను ఎప్పటినుండో పార్టీలో ఉంటే తనకు ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని, పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్తే అక్కడ కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి అనుచరులు తనను అడ్డుకున్నారని ఆరోపణ చేశారు. తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే రాజాసింగ్ తన ఎమ్మెల్యే పదవికి భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి రాజీనామా పంపించారు. అధ్యక్షుడిగా ఉన్న అధ్యక్షుడుగా ఉన్న జి కిషన్ రెడ్డి పార్టీ అధిష్టానానికి పంపడంతో రాజాసింగ్ రాజీనామా ఆమోదించారు. ఎమ్మెల్యే పదవి విషయంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. ఒకవేళ రాజా సింగ్ ఎమ్మెల్యే పదవి రాజీనామాను ఆమోదిస్తే మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది.

## రాజాసింగ్ పై పోటీకి సిద్ధం: మాధవీలత



ఇటీవల బీజేపీ పార్టీకి గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తన రాజీనామా పత్రాన్ని అప్పటి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు పంపించారు. ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను ఆ పార్టీ జాతీయ నాయకత్వం ఆమోదించింది కూడా. ఇటీవల బీజేపీ తరపున హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా బరిలోకి దిగి డిపాజిట్ కోల్పోయిన మాధవీలత రాజా సింగ్ పై సంచలన వ్యాఖ్యలు చేసింది. త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్, గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాజాసింగ్ ఎక్కడ నుంచి పోటి చేసిన తాను అతనిపై పోటీకి సిద్ధం అని ప్రకటించారు. రాజాసింగ్ రాజీనామాను భూతద్ధంతో చూడనక్కర్లేదని, పార్టీలో తనకు సహకారం లేదని రాజాసింగ్ అన్నారు. మరి.. ఎంపీ ఎలక్షన్ లో నాకేందుకు ఆయన సహకరించలేదని ఆమె ప్రశ్నించారు. కార్పొరేటర్ గా ఉన్న రాజాసింగ్ ను తీసుకొచ్చి ఎమ్మెల్యేగా చేసింది బిజెపి పార్టీ. మహిళల గురించి అమర్యాదగా మాట్లాడటం, వేరే మతాలను నోటికొచ్చినట్లు బూతులు తిట్టడం సనాతన ధర్మం కాదు అని మాదవీ లత అన్నారు. పార్టీ ఆదేశిస్తే రాజాసింగ్ పై పోటీ చేయడానికి సిద్ధమని ప్రకటించారు.

# ఆఫ్ఘనిస్తాన్ ఆల్రౌండర్ మొహమ్మద్ నబీ బౌలింగ్‌ను ఉతికి పారేసిన కొడుకు



ఆఫ్ఘనిస్తాన్ ఆల్‌టైమ్ గ్రేట్ ఆల్‌రౌండర్ మొహమ్మద్ నబీ, అతని పెద్ద కొడుకు హసన్ ఐసాఖిల్ (18) ష్పగీజా క్రికెట్ లీగ్ 2025లో ప్రత్యర్థులుగా తలపడ్డారు. ఈ లీగ్‌లో జరిగిన ఓ మ్యాచ్‌లో తండ్రి నబీ బౌలింగ్‌ను కొడుకు హసన్ ఐసాఖిల్ చెడుగుడు ఆడుకున్నాడు. తండ్రి బౌలింగ్‌లో ఎదుర్కొన్న తొలి బంతినే హసన్ ఐసాఖిల్ భారీ సిక్సర్‌గా మలిచాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తుంది. ఈ వీడియోకు నెటిజన్లను నుంచి విపరీతమైన స్పందన వస్తుంది. 40 ఏళ్ల నబీ కొడుకు హసన్ ఐసాఖిల్‌తో కలిసి అంతర్జాతీయ క్రికెట్ ఆడాలని ఆరాటపడుతున్నాడు. హసన్ గతేడాది అండర్-19 వరల్డ్‌కప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌కు ప్రాతినిథ్యం వహించి జాతీయ జట్టు నుంచి పిలుపు కోసం ఎదురుచూస్తున్నాడు. హసన్ రైట్ హ్యాండ్ ఓపెనింగ్ బ్యాటింగ్ చేస్తాడు. హసన్ ఆఫ్ఘనిస్తాన్-ఏ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తాడు. హసన్ విధ్వంసకర శతకం హసన్ గతేడాది తొలిసారి వార్తల్లో నిలిచాడు. కాబుల్ ప్రీమియర్ లీగ్ 2024లో 45 బంతుల్లో 150 పరుగులు చేసి రాత్రికిరాత్రి హీరో అయిపోయాడు. ఈ ఇన్నింగ్స్‌లో హసన్ రికార్డు స్థాయిలో 19 సిక్సర్లు కొట్టాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో మరో శతకం హసన్ ఇదే ఏడాది స్వదేశంలో జరిగిన ఓ ఇంటర్ రీజియన్ టోర్నీలో (మెర్విస్ నికా రీజినల్ 3-డే ట్రోఫీ) భారీ సెంచరీతో కదంతొక్కాడు. ఆ టోర్నీలో హసన్.. బాంద్-ఎ-అమీర్‌తో జరిగిన మ్యాచ్‌లో 235 బంతుల్లో 143 పరుగులు చేశాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో హసన్‌కు ఇది తొలి సెంచరీ.కొడుకు కోసం ఇంకా కొనసాగుతున్న నబీ 40 ఏళ్ల నబీ వయసు పైబడినా కొడుకు కోసం అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంకా కొనసాగుతున్నాడు. టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన నబీ.. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో ఆడుతూనే ఉన్నాడు. 2009లో వన్డేల్లో, 2010లో టీ20ల్లోకి అరంగేట్రం చేసిన నబీ.. 173 వన్డేలు, 132 టీ20లు ఆడి 2 సెంచరీలు, 23 అర్ధ సెంచరీల సాయంతో దాదాపు 6000 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 273 వికెట్లు తీసి ఆఫ్ఘనిస్తాన్ ఆల్‌టైమ్ గ్రేట్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం నబీకి జాతీయ జట్టు తరఫున పెద్దగా అవకాశాలు రాకపోయిన ప్రపంచవాప్తంగా జరుగుతున్న ప్రైవేట్ టీ20 లీగ్‌ల్లో బిజీగా ఉన్నాడు. నబీ 2017 నుంచి గతేడాది వరకు ఐపీఎల్‌లోనూ అలరించాడు.

# అప్డేటెడ్ వన్డే ర్యాంకింగ్స్ కెప్టెన్ స్మృతి మంధన అగ్రస్థానం నిలబెట్టుకుంది

ఐసీసీ ఇవాళ (జులై 22) అప్‌డేటెడ్ వన్డే ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో (బ్యాటింగ్) టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధన అ?గ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. మంధన 727 రేటింగ్ పాయింట్లతో టాప్ ప్లేస్‌లో కొనసాగుతుంది. గత వారం రోజుల్లో మంధన ఇంగ్లండ్‌పై తొలి రెండు వన్డేల్లో (28, 42) కీలక ఇన్నింగ్స్‌లు ఆడింది. తద్వారా ఆమె తన టాప్ ర్యాంక్‌ను పదిలంగా కాపాడుకుంది. మంధన దక్షిణాఫ్రికా బ్యాటర్ లారా వోల్వార్ట్ కంటే కేవలం రెండు పాయింట్లు అధిక్యంలో ఉంది. మంధన, వోల్వార్ట్ తర్వాత నాట్ సీవర్ బ్రంట్, ఎల్లిస్ పెర్రీ, అమీ జోన్స్, అలైసా హీలీ, హేలీ మాథ్యూస్, చమారీ ఆటపట్టు, బెత్ మూనీ, యాష్ గార్డ్‌నర్ టాప్-10 బ్యాటర్ల జాబితాలో ఉన్నారు. భారత్ నుంచి మంధన మినహా టాప్-10లో ఎవరూ లేరు. జెమీమా రోడ్రిగెజ్ 15వ స్థానాన్ని నిలబెట్టుకోగా.. హర్మన్‌ప్రీత్ కౌర్ ఐదు స్థానాలు కోల్పోయి 21వ స్థానానికి పడిపోయింది. ఈ వారం ర్యాంకింగ్స్‌లో గణనీయంగా లబ్ది పొందిన బ్యాటర్లలో దీప్తి శర్మ, సోఫీ డంక్లీ ముందువరుసలో ఉన్నారు. ఇంగ్లండ్‌తో తొలి వన్డేలో మ్యాచ్ విన్నింగ్ హాఫ్ సెంచరీ చేసిన దీప్తి.. ఆతర్వాత జరిగిన రెండో వన్డేలోనూ ఓ మోస్తరు ఇన్నింగ్స్‌తో (30 నాటౌట్) ఆకట్టుకుంది. ఫలితంగా ఆమె 10 స్థానాలు ఎగబాకి 23 స్థానానికి చేరుకుంది. భారత్‌తో జరిగిన తొలి వన్డేలో 83 పరుగులు చేసిన ఇంగ్లండ్ బ్యాటర్ డంక్లీ 24 స్థానాలు మెరుగుపర్చుకొని 52వ స్థానానికి ఎగబాకింది. భారత్‌తో జరిగిన తొలి వన్డేలో 53 పరుగులతో రాణించిన మరో ఇంగ్లీష్ బ్యాటర్ అలైస్ డేవిడ్‌సన్ రిచర్డ్స్ 40 స్థానాలు మెరుగుపర్చుకొని 118 స్థానానికి చేరింది.బౌలింగ్ విభాగానికొస్తే.. ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లెస్టోన్ టాప్ ర్యాంక్‌ను కాపాడుకోగా.. యాష్ గార్డ్‌నర్, మెగాన్ షట్, దీప్తి శర్మ, కిమ్ గార్త్ టాప్-5 బౌలర్లుగా కొనసాగుతున్నారు. ఇంగ్లండ్ బౌలర్ చార్లీ డీన్ రెండు స్థానాలు మెరుగుపర్చుకొని టాప్-10లోకి (9వ స్థానం) చేరింది. విండీస్ ఆల్‌రౌండర్ హేలీ మాథ్యూస్ ఓ స్థానం మెరుగుపర్చుకొని 8వ స్థానానికి ఎగబాకింది.ఇంగ్లండ్‌తో జరిగిన తొలి రెండు వన్డేల్లో అద్భుతంగా రాణించిన భారత వెటరన్ స్పిన్నర్ స్నేహ్ రాణా 12 స్థానాలు మెరుగుపర్చుకొని కెరీర్ అత్యుత్తమ ర్యాంకింగ్ అయిన 21వ స్థానానికి చేరింది. ఆల్‌రౌండర్ల విషయానికొస్తే.. ఆష్లే గార్డ్‌నర్, హేలీ మాథ్యూస్, మారిజన్ కాప్ టాప్-3లో కొనసాగుతున్నారు.



# రిషభ్ పంత్ బ్యాట్ పడితే.. ఫీల్డర్లుకు చుక్కలే



ఇంటర్నెట్ డెస్క్: రిషభ్ పంత్ . భారత జట్టుకు ఎంతో కీలకమైన ఆటగాడని, టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సురేశ్‌రైనా అన్నాడు. ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడుతూ అతడు ఈ వ్యాఖ్యలు చేశాడు. 'రిషభ్ పంత్ భారతజట్టుకు వెన్నెముకలాంటోడు. అతడు స్టంప్స్ వెనక నుంచి ప్రత్యర్థి బ్యాటర్లను గందరగోళానికి గురి చేస్తుంటాడు. అలాగే రవీంద్ర జడేజా వాషింగ్టన్ సుందర్‌కు బౌలింగ్ వేళ సాయం చేస్తాడు. ఇక పంత్ బ్యాటింగ్‌కు వచ్చాడే అనుకోండి. అప్పటి వరకు పరిస్థితి ఎలా ఉన్నా.. అతడు స్వేచ్ఛగా తన ఆట తాను ఆడగలడు. ప్రత్యర్థి ఫీల్డర్లు కూడా పంత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఒక అడుగు వెనక్కు వేస్తారు. ఎందుకంటే అతణ్ని ఎవరూ ఆపలేరు కాబట్టి..' అని సురేశ్ రైనా కొనియాడాడు. అలాగే రోహిత్ శర్మ కెప్టెన్సీలో పంత్‌కు అందిన సహకారం గురించి కూడా రైనా మాట్లాడాడు. 'రోహిత్ శర్మ కెప్టెన్సీలో పంత్‌కు చాలా మద్దతు లభించింది. దీంతో రిషభ్ తన సహజసిద్ధమైన ఆటను కొనసాగించగలిగాడు. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో రిషభ్‌పంత్ తనదైన ముద్ర వేశాడు. అతడు గ్రౌండ్ నలుమూలలా స్వేచ్ఛగా ఆడే షాట్లు, అన్నింటికన్నా ప్రధానంగా సింగిల్ హ్యాండెడ్ సిక్స్‌లు, ఆఫ్ స్టంప్ వైపు ఆట, అలాగే అద్భుతమైన డిఫెన్స్.. అతడి స్పష్టమైన గేమ్‌ప్లాన్‌కు అద్దం పడతాయి' అని రైనా విశ్లేషించాడు.పంత్ ప్రస్తుత ఫామ్‌పైనా అతడు చర్చించాడు. 'ప్రస్తుతం రిషభ్ పంత్ అద్భుతంగా ఆడుతున్నాడు. బౌలింగ్ కఠినంగా ఉంటున్నప్పుడు కూడా చక్కటి షాట్లతో విరుచుకుపడుతున్నాడు. తాజాగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో బ్రైడన్ కార్స్ బెన్ స్టోక్స్‌ను ఎలా ఎదుర్కొంటున్నాడో మనం చూస్తూనే ఉన్నాం' అని సురేశ్‌రైనా పేర్కొన్నాడు.

# అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వోజ్సీచ్ స్జెస్నీ తిరిగి వచ్చే అవకాశం

వోజ్సీచ్ స్జెస్నీ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు తిరిగి వస్తాడనే ఊహాగానాలపై పోలాండ్ జాతీయ జట్టు కొత్త ప్రధాన కోచ్ జాన్ అర్బన్ స్పందించారు.స్జెస్నీ ఒక సంవత్సరం క్రితం ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ నుండి రిటైర్ అయ్యాడు, కానీ స్పెయిన్‌లో అతని అద్భుతమైన ప్రదర్శనలు తిరిగి రావడం గురించి చర్చను మళ్ళీ రేకెత్తించాయి.ఇటీవలి నెలల్లో అతని ప్రయాణం ఊహించని మలుపులు తీసుకుంది. గత సంవత్సరం జూలై 25న యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌లో పోలాండ్ జాతీయ జట్టు తరపున తన చివరి మ్యాచ్ ఆడిన తర్వాత, జాతీయ జట్టుతో తన అధ్యాయం ముగిసిందని అతను నమ్మాడు.అతను ఊహించనిది ఏమిటంటే, తరువాత బార్సిలోనా తరపున సంతకం చేస్తాడు, క్యాంప్ నౌలో కొత్త గోల్ కీపర్‌గా తన కెరీర్‌లో అత్యంత సవాలుతో కూడిన పాత్రలలో ఒకదానిలోకి అడుగుపెడతాడు.ఇప్పుడు, రాబోయే సీజన్ కోసం బార్కా జట్టులో తన స్థానాన్ని సంపాదించుకున్న తర్వాత, అతను పోలిష్ జాతీయ జట్టుకు కూడా తిరిగి వస్తాడా అనేది ప్రశ్న.ఇటీవల ప్రధాన కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన జాన్ అర్బన్, రాబోయే రోజుల్లో బార్సిలోనాను సందర్శించాలని యోచిస్తున్నాడు. అతని ప్రాథమిక లక్ష్యం రాబర్ట్ లెవాండోవ్స్కీని కలవడం, కానీ స్జెస్నీ పరిస్థితి కూడా అజెండాలో భాగం. ప్రజెగ్లాడ్ స్పోర్టోవీతో మాట్లాడుతూ, అర్బన్ స్జెస్నీ అంశాన్ని హాస్యం మరియు వాస్తవికత కలగలిసి ప్రసంగించారు.జీవితం మనకు విభిన్న దృశ్యాలను తెస్తుంది, కాబట్టి మనం ప్రతిదానికీ సిద్ధంగా ఉండాలి" అని అర్బన్ ఫుట్‌బాల్ కెరీర్‌ల అనూహ్య స్వభావాన్ని అంగీకరిస్తూ అన్నారు.అయితే, అతని విశాల దృక్పథం ఉన్న వ్యాఖ్యలు ఉన్నప్పటికీ, స్జెస్నీ తిరిగి రావడం చాలా అసంభవం అనిపిస్తుంది.గత సంవత్సరం పదవీ విరమణ చేసిన తర్వాత, స్జెస్నీని పోలిష్ అభిమానులు భావోద్వేగ వీడ్కోలులో సత్కరించారు, ఇది అతని అంతర్జాతీయ కెరీర్ ముగింపును సూచిస్తుంది.ఈ సంవత్సరం ప్రారంభంలో, మాజీ కోచ్ మిచల్ ప్రోబియర్జ్ కూడా స్జెస్నీని తిరిగి రావాలని ఒప్పించడానికి ప్రయత్నించాడు, కానీ గోల్ కీపర్ నిరాకరించాడు. అతను జాతీయ జట్టుకు తిరిగి రావాలనుకుంటే నేను అతనికి ప్రపోజ్ చేసాను, అవును... కానీ అతను నాకు నో చెప్పాడు" అని ప్రోబియర్జ్ జనవరిలో వెల్లడించాడు.స్జెస్నీ ఇప్పుడు పూర్తిగా బార్సిలోనాలో తన పాత్రపై దృష్టి పెట్టాడు, అక్కడ అతనికి ఈ సీజన్‌లో కొత్త సవాలు ఎదురుకానుంది.



# భారత్ నిర్వహణలో ప్రపంచకప్ చెస్ టోర్నీ



న్యూఢిల్లీ: ఈ ఏడాది భారత్‌లో పురుషుల ప్రపంచకప్ చెస్ టోర్నమెంట్ జరుగనుంది. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 27 వరకు ఈ టోర్నీని నిర్వహిస్తారు. అయితే వేదికను ఖరారు చేయాల్సి ఉంది. 23 ఏళ్ల తర్వాత ఈ మెగా ఈవెంట్‌కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. చివరిసారి 2002లో హైదరాబాద్ వేదికగా ప్రపంచకప్ జరగ్గా... భారత దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ విజేతగా నిలిచాడు. అయితే ఈసారి జరగబోయేది క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించే ప్రపంచకప్ ఈవెంట్.ఇందులో ప్రపంచవ్యాప్తంగా 206 మంది ఆటగాళ్లు తలపడతారు. ఇది నాకౌట్ టోర్నీ. ప్రతీ రౌండ్‌లో ఓడిన ఆటగాడు నిష్క్రమిస్తాడు. 'కొన్నేళ్లపాటు చెస్ టోర్నీ వివిధ ఫార్మాట్లుగా జరిగింది. కానీ 2021 నుంచి నాకౌట్ పద్ధతిలోనే ప్రపంచకప్ నిర్వహిస్తున్నాం. ఒక రౌండ్ మూడు రోజుల పాటు జరుగుతుంది. రెండు క్లాసికల్ గేమ్‌లను నిర్వహిస్తారు. సమమైతే మూడో రోజు టైబ్రేక్ పోటీ ఉంటుంది' అని అంతర్జాతీయ చెస్ సమాఖ్య తెలిపింది. 2023లో అజర్‌బైజాన్‌లో జరిగిన ప్రపంచకప్‌లో కార్ల్‌సన్ (నార్వే) విజేతగా... ప్రజ్ఞానంద (భారత్) రన్నరప్‌గా నిలిచారు.

# చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో సింధు, లక్ష్య సేన్, ప్రణయ్లు మెరుపులు చూడొచ్చా ?



చాంగ్జౌ: ఈ సీజన్‌లో నిరాశాజనక ప్రదర్శన కనబరుస్తున్న భారత స్టార్ షట్లర్ పీవీ సింధు మరో టోర్నమెంట్‌కు సిద్ధమైంది. నేడు మొదలయ్యే చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీలో సింధు తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. బుధవారం జరిగే మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో జపాన్ ప్లేయర్, ప్రపంచ ఆరో ర్యాంకర్ టొమాకా మియజాకితో సింధు తలపడుతుంది. ముఖాముఖి రికార్డులో సింధు 0-1తో వెనుకబడి ఉంది. గత ఏడాది స్విస్ ఓపెన్ ప్రిక్వార్టర్ ఫైనల్లో మియజాకి చేతిలో సింధు ఓడిపోయింది. చైనా ఓపెన్‌లో సింధు తొలి రౌండ్ అడ్డంకిని దాటితే ప్రిక్వార్టర్ ఫైనల్లో ఉన్నతి హుడా (భారత్) లేదా క్రిస్టీ గిల్మోర్ (స్కాట్లాండ్)లలో ఒకరితో ఆడాల్సి ఉంటుంది. ప్రిక్వార్టర్ ఫైనల్లోనూ సింధు గెలిస్తే క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ మాజీ చాంపియన్ అకానె యామగుచి (జపాన్) లేదా బుసానన్ ఒంగ్‌బమ్‌రుంగ్‌ఫన్ (థాయ్‌లాండ్)లలో ఒకరితో ఆడవచ్చు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 16వ స్థానంలో ఉన్న సింధు ఈ ఏడాది ఇండియా ఓపెన్, ఇండోనేసియా మాస్టర్స్, ఆల్ ఇంగ్లండ్ ఓపెన్, స్విస్ ఓపెన్, మలేసియా మాస్టర్స్, సింగపూర్ ఓపెన్, ఇండోనేసియా ఓపెన్, జపాన్ ఓపెన్‌లతోపాటు ఆసియా చాంపియన్‌ప్, సుదిర్మన్ కప్ టోర్నీలలోఆడింది. ఇండియా ఓపెన్‌లో క్వార్టర్ ఫైనల్ చేరడమే ఈ సీజన్‌లో సింధు అత్యుత్తమ ప్రదర్శన కావడం గమనార్హం. చైనా ఓపెన్‌లో భారత్ నుంచి సింధు, ఉన్నతిలతోపాటు అనుపమ కూడా బరిలో ఉంది. మంగళవారం జరిగే తొలి రౌండ్‌లో చైనీస్ తైపీ ప్లేయర్ లిన్ సియాంగ్ టితో అనుపమ ఆడుతుంది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో భారత్ నుంచి లక్ష్య సేన్, ప్రణయ్ మాత్రమే బరిలో ఉన్నారు. బుధవారం జరిగే తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో ఐదో సీడ్ లీ షి ఫెంగ్ (చైనా)తో లక్ష్య సేన్‌బీ కోకి వతనాబె (జపాన్)తో ప్రణయ్ పోటీపడతారు. ముఖాముఖి రికార్డులో లీ షి ఫెంగ్‌పై లక్ష్య సేన్ 7-5తో ఆధిక్యంలో ఉండగా... వతనాబెతో ఒకేసారి తలపడ్డ ప్రణయ్ ఓడిపోయాడు. పురుషుల డబుల్స్‌లో భారత్ నుంచి సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ మాత్రమే ఈ టోర్నీలో ఆడనుంది. తొలి రౌండ్‌లో కెన్యా మిత్సుహా-హిరోకి ఒకమురా (జపాన్)లతో సాత్విక్-చిరాగ్ తలపడతారు. మహిళల డబుల్స్‌లో భారత్ నుంచి సెల్వం కవిప్రియ-సిమ్రన్‌బీ రుతపర్ణ-శ్వేతాపర్ణ పాండా, అమృత-సోనాలీ సింగ్ జోడీలు ఆడుతున్నాయి. తొలి రౌండ్‌లో యియుంగ్ ఎన్గా టింగ్-యియుంగ్ పుయ్ లామ్‌లతో రుతపర్ణ-శ్వేతాపర్ణబీ సియె పె షాన్-హుంగ్ ఎన్ జులతో అమృత-సోనాలీబీ లౌరెన్ లామ్-అలీసన్ లీ (అమెరికా)లతో కవిప్రియ-సిమ్రన్ పోటీపడతారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలంగాణ అమ్మాయి గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ (భారత్) జంటబీ అశిత్ సూర్య-అమృత జోడీలు బరిలో ఉన్నాయి. తొలి రౌండ్‌లో వోంగ్ టియెన్ సి-లిమ్ చియె సియెన్ (మలేసియా)లతో రుత్విక-రోహన్‌బీ రెహాన్-గ్లోరియా (ఇండోనేసియా)లతో అశిత్-అమృత తలపడతారు. చైనా ఓపెన్ టోర్నమెంట్ చరిత్రలో భారత్ నుంచి ఇప్పటి వరకు ముగ్గురు చాంపియన్స్‌గా నిలిచారు. 2014లో కిడాంబి శ్రీకాంత్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సాధించాడు. 2014లో సైనా నెహ్వాల్, 2016లో సింధు మహిళల సింగిల్స్‌లో టైటిల్‌ను సొంతం చేసుకున్నారు.చైనా ఓపెన్ టోర్నమెంట్‌లో చైనా క్రీడాకారులు సాధించిన టైటిల్స్. 1986 నుంచి నిర్వహిస్తున్న ఈ టోర్నీలో చైనా నుంచి పురుషుల సింగిల్స్‌లో 19 మంది... మహిళల సింగిల్స్‌లో 25 మంది విజేతగా నిలిచారు. పురుషుల డబుల్స్‌లో చైనా నుంచి 9 జోడీలు... మహిళల డబుల్స్‌లో 29 జోడీలు .

# మా హాకీ జట్టును భారత్‌లో ఆడించం :పాక్

కరాచీ: భారత్, పాకిస్తాన్ మధ్య ప్రస్తుతం నెలకొని ఉన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆసియా కప్‌లో ఆడేందుకు తమ జట్టుకు భారత్‌కు పంపించడం లేదని పాక్ హాకీ సమాఖ్య (పీహెచ్‌ఎఫ్) ప్రకటించింది. ఈ విషయాన్ని ఇప్పటికే అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్‌ఐహెచ్)కు దీనికి సంబంధించి సమాచారం అందించినట్లు పీహెచ్‌ఎఫ్ పేర్కొంది. 'ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌లో ఆడితే మా జట్టుకు భద్రతాపరమైన సమస్యలు ఎదురు కావచ్చు. అక్కడ జరిగే ఆసియా కప్‌లో పాల్గొనేందుకు మా ఆటగాళు కూడా వెనుకంజ వేస్తున్నారు. మా భద్రతపై హామీ ఇస్తేనే మేం టోర్నీపై దృష్టి పెట్టగలం. ఇదే విషయాన్ని ఎఫ్‌ఐహెచ్‌కు వెల్లడించాం' అని పీహెచ్‌ఎఫ్ అధ్యక్షుడు తారిఖ్ బుగ్తీ స్పష్టం చేశారు.



# నాకు చాలా ఇష్టమైన సబ్జెక్టు 'హరి హర వీరమల్లు'



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్‌రావు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషించారు.

ఈ సందర్భంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, "లక్షలాది అభిమానుల మధ్య ఈ వేడుకను భారీగా నిర్వహించాలని ప్లాన్ చేసినా.. వర్షాలు, ఇతరత్రా కారణాల వల్ల తక్కువమందితో నిర్వహిస్తున్నాము. అభిమానుల క్షేమం గురించి కూడా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ వేడుకకు అనుమతి ఇచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి, డీజీపీ జితేందర్ గారికి, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. సినిమాల్లోకి వచ్చి మీ అభిమానాన్ని ఎలా సంపాదించుకున్నానో, అలాగే రాజకీయాల్లోకి వచ్చి ఈశ్వర్ ఖండ్రే గారి లాంటి మంచి స్నేహితుడిని సంపాదించుకున్నాను. బిజీ షెడ్యూల్ లో కూడా ఆయన ఇక్కడికి వచ్చినందుకు కృతజ్ఞతలు. అలాగే ఈ వేడుకకు విచ్చేసిన కందుల దుర్గేష్ గారు, రఘురామకృష్ణ రాజు గారికి కూడా నా ధన్యవాదాలు. రెండు సంవత్సరాల క్రితం 'భీమ్లా నాయక్' విడుదలైనప్పుడు.. అన్ని సినిమాలకు వందల్లో ఉంటే, ఆ సినిమాకి 10, 20 రూపాయలు టికెట్ రేట్లు చేశారు. నేను అప్పుడు ఒక మాట చెప్పను 'మనల్ని ఎవడ్రా ఆపేది' అని. ఇది డబ్బు గురించి కాదు, రికార్డుల గురించి కాదు. మనం ధైర్యంగా నిలబడితే న్యాయం జరిగి తీరుతుంది. పవన్ కళ్యాణ్ ఎప్పుడూ రికార్డుల కోసం ప్రయత్నం చేయలేదు. నేను అసలు నటుడు అవ్వాలని కూడా కోరుకోలేదు. సగటు మనిషిగా బ్రతకాలన్న ఆలోచన తప్ప ఏంలేదు. నన్ను ఇంతటి వాడిని చేసింది అభిమానులే. పడినా, లేచినా, ఎలా ఉన్నా.. అన్నా నీ వెంట మేమున్నాం అన్నారు. నా దగ్గర ఆయుధాలు లేవు, గూండాలు లేరు.. గుండెల్లో ఉండే అభిమానులు తప్ప ఎవరూ లేరు. నేను సినీ పరిశ్రమకు వచ్చి 29 ఏళ్ళు. కొంచెం వయసు పెరిగిందేమో కానీ, గుండెల్లో చావ ఇంకా బ్రతికే ఉంది. వరుస హిట్స్ ఇచ్చిన నేను.. జానీతో పరాజయం చూశాను. ఆ సమయంలో అర్థమైంది.. ఇక్కడ బంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని. కానీ నేను ఒకటే నమ్మాను.. హిట్లు ఫ్లాప్‌లతో సంబంధం లేదు, నన్ను ప్రేమించే నా అభిమానులు ఉన్నారని. చాలా కష్టాల్లో ఈ సినిమా చేశాను. పేరుంది, ప్రధాన మంత్రి గారి దగ్గర నుంచి అందరూ తెలుసు. కానీ, దాని వల్ల డబ్బులు రావు. సినిమా చేసే డబ్బులు సంపాదించాలి. నాతో ఖుషి సినిమా తీసిన రత్నం గారు ఈ సినిమా చేయడానికి ముందుకు వచ్చారు. నేను పరాజయాల్లో ఉన్నప్పుడు నా పక్కన నిలబడింది త్రివిక్రమ్‌గారు. అపజయాల్లో ఉన్న నన్ను వెతుక్కొని వచ్చిన నా మిత్రుడు, నా ఆత్మ బంధువు త్రివిక్రమ్.. అప్పుడు నాతో జల్సా సినిమా తీశారు. మనం కష్టాల్లో ఉన్నప్పుడు వచ్చేవాడే నిజమైన స్నేహితుడు. నాకు అలాంటి స్నేహితుడు త్రివిక్రమ్‌గారు. నేను రీమేక్ సినిమాలు చేయడం మీకు నచ్చకపోవచ్చు. కానీ, నా కుటుంబాన్ని పోషించడానికి, పార్టీని నడపడానికి తక్కువ సమయంలో డబ్బులు కావాలంటే రీమేక్ సినిమాలు చేయక తప్పలేదు. నాకు దేశం పిచ్చి, సమాజ బాధ్యత పిచ్చి. అలాంటి నేను ఒక మంచి సినిమా చేయాలనుకుంటే.. అది ఎ.ఎం. రత్నం గారి ద్వారా వచ్చింది. మొదట రత్నంగారు కూడా రీమేక్ చేయాలనుకున్నారు. కానీ, క్రిష్ గారు ఈ కథ చెప్పారు. ఈ సినిమాకి పునాది వేసింది ఆయనే. నాటు నాటు పాటతో ప్రపంచాన్ని ఉర్రుతలూగించి ఆస్కార్ గెలిచారు కీరవాణి గారు. కరోనా వంటి కారణాల సినిమా ఆలస్యమవ్వడంతో నిరుత్సాహం వచ్చేది. కానీ, కీరవాణి గారి సంగీతం విన్న వెంటనే మళ్ళీ ఉత్సాహం కలిగేది. కీరవాణి గారి సంగీతం లేకుండా హరి హర వీరమల్లు లేదు. తండ్రిని కోల్పోయిన బాధలో ఉండి కూడా.. అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. నేను ఖుషి సినిమా చేస్తున్న సమయంలో జ్యోతికృష్ణ లండన్ లో ఫిల్మ్ మేకింగ్ కోర్స్ చేశారు. ఆయన ఈ సినిమాని బాగా హ్యాండిల్ చేశారు. తండ్రికి ఉన్న విజన్ కి కొడుకు సారథ్యం వహించారు. తండ్రీకొడుకుల ఎఫర్ట్ ఈ సినిమా. రత్నం గారికి, జ్యోతికృష్ణ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. నేను మంత్రి అయిన తర్వాత.. పాలనా సమయానికి ఇబ్బంది కలగకుండా, నా వ్యక్తిగత సమయాన్ని ప్రతి రోజూ రెండు గంటలు కేటాయించాను. అందుకు తగ్గట్టుగా జ్యోతికృష్ణ, పరమహంస గారు షూట్ ని ప్లాన్ చేసి.. అద్భుతమైన అవుట్ పుట్ తీసుకొచ్చారు. ఈ సినిమాని ఒంటి చేత్తో నెల రోజులుగా ప్రమోట్ చేసిన నిధి అగర్వాల్ గారికి అభినందనలు. ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ అద్భుతంగా నటించారు. హరి హర వీరమల్లు నాకు చాలా ఇష్టమైన సబ్జెక్టు. మన భారతదేశం ఎవరి మీద దాడి చేయలేదు, ఎవరినీ ఆక్రమించుకోలేదు. మనం చదువుకున్న పుస్తకాల్లో మొఘల్ తాలూకు గొప్పతనాన్ని చెప్పారు తప్ప.. వారి అరాచకాన్ని చెప్పలేదు. ఔరంగజేబు సమయంలో నువ్వు హిందువుగా బ్రతకాలంటే టాక్స్ కట్టాలి అన్నారు. అలాంటి సమయంలో ఛత్రపతి శివాజీ ప్రజల పక్షాన నిలబడ్డారు. ఇలాంటి నేపథ్యంలో వీరమల్లు అనే కల్పిత పాత్రతో ఒక సగటు మనిషి ఏం చేసి ఉండొచ్చు అనేది ఈ సినిమాలో చూపించబోతున్నాం. కృష్ణా నది తీరంలో కొల్లూరులో దొరికిన కోహినూర్ వజ్రం ఎన్నో చేతులు మారుతూ ఇప్పుడు లండన్ లో ఉంది. కోహినూర్ నేపథ్యంలో క్రిష్ గారు కథ చెప్పినప్పుడు ఆసక్తికరంగా అనిపించి సినిమా చేయడానికి అంగీకరించాను. ఈ సినిమా కోసం మేము మా బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టాము. నాకు తెలిసిన వివిధ రకాల మార్షల్ ఆర్ట్స్ తో 18 నిమిషాల క్లైమాక్స్ ను నేను కొరియోగ్రఫీ చేశాను. మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను" అన్నారు.

## జూలై 25న 'వార్ 2' ట్రైలర్



వార్ 2 మూవీకి సంబంధించి 25వ నెంబర్‌కి ఓ ప్రత్యేకత ఉంది. భారతీయ సినీ ఇండస్ట్రీలో ఇద్దరు గొప్ప స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను ఒకే సినిమాలో నటింపజేసే అపూర్వ అవకాశాన్ని నిర్మాత ఆదిత్య చోప్రా సాధించారు. యశ్ రాజ్ ఫిల్మ్స్ రూపొందిస్తోన్న ప్రెస్టీజియస్ స్పై యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కుతున్న వార్ 2ను అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ఇద్దరూ ఈ సంవత్సరం తమ సినీ ప్రయాణంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నారన్నది ఒక అద్భుతమైన విషయం. ఇది యాదృచ్ఛికంగా జరిగినప్పటికీ ఈ ప్రత్యేక సందర్భాన్ని సెలబ్రేట్ చేసుకోవటానికి యశ్ రాజ్ ఫిల్మ్స్ ఈ ఏడాది అత్యంత ప్రతిష్టాత్మకమైన సినిమా వార్ 2 ట్రైలర్‌ను జూలై 25న విడుదల చేస్తుంది. ఇండియన్ సినీ ఇండస్ట్రీకి హృతిక్ రోషన్, ఎన్టీఆర్ చేసిన గొప్ప సేవలను అభినందిస్తూ యశ్ రాజ్ ఫిల్మ్స్ వార్ 2 మూవీ ట్రైలర్ లాంచ్ ప్రకటనను విడుదల చేసింది. "2025లో ఇండియన్ సినీ ఇండస్ట్రీకి చెందిన ఇద్దరు గొప్ప స్టార్స్, వీరు తమ సినీ ప్రయాణంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నారు. ఇదొక లైఫ్ టైమ్ మూమెంట్స్. ఈ అరుదైన క్షణాలను మరింత గొప్పగా సెలబ్రేట్ చేసుకోవటానికి జూలై 25న వార్ 2 ట్రైలర్ విడుదల చేస్తున్నట్లు యశ్ రాజ్ ఫిల్మ్స్ తెలియజేస్తోంది. ఇది ఇద్దరి గొప్ప స్టార్స్ మధ్య జరిగే అద్భుత పోరాటం! జూలై 25 తేదీని మీ క్యాలెండర్‌లో ప్రత్యేకంగా మార్క్ చేసుకోండి" అని సంస్థ పేర్కొంది.

## "గుర్రం పాపిరెడ్డి" పోస్టర్ రిలీజ్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సడ్డి, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తు



న్నారు. త్వరలో "గుర్రం పాపిరెడ్డి" సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. "గుర్రం పాపిరెడ్డి" సినిమా నుంచి ప్రముఖ నటుడు యోగిబాబుకు బర్త్ డే విశెస్ తో స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో యోగిబాబు ఉడ్రాజు అనే పాత్రలో సందడి చేయబోతున్నారు. ఆయన పర్ ఫార్మెన్స్ ఈ చిత్రానికి అదనపు ఆకర్షణగా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. పర్ఫెక్ట్ డార్క్ కామెడీ మూవీగా "గుర్రం పాపిరెడ్డి" సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలో డిఫరెంట్‌గా డిజైన్ చేసిన క్యారెక్టర్స్ ను హైదరాబాద్ సిటీ బ్యాక్ డ్రాప్ లో కాంటెంపరరీగా, స్టైలిష్ గా ప్రెజెంట్ చేస్తున్నారు దర్శకుడు మురళీ మనోహర్.

## 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌తో 'భైరవం'

ఎప్పటికప్పుడు వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకుల హృదయాల్లో తనదైన స్థానాన్ని సంపాదించుకున్న జీ5 ..దేశంలోని ఓటీటీ మాధ్యమాల్లో ప్రత్యేకతను చాటుకుంటూనే ఉంది. దేశంలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఓటీటీ మాధ్యమాల్లో ఒకటైన జీ5 ఇప్పుడు భైరవం సినిమాతో ఆకట్టుకుంటోంది. మే 30న థియేటర్స్‌లో విడుదలై ప్రేక్షకులను మెప్పించిన 'భైరవం' మూవీ జీ5లో జూలై 18 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. సిల్వర్




స్క్రీన్‌పై అలరించిన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలోనూ రికార్డ్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌తో భైరవం సినిమా ఆడియెన్స్‌ను అలరిస్తోంది. బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఆనంది శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది కీలక పాత్రల్లో మెప్పించారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించారు. ఓ గ్రామంలోని ముగ్గురు స్నేహితుల మధ్య నడిచే కథ. గ్రామానికి చెందిన ఆలయ భూములపై ఓ రాజకీయ నాయకుడు కన్నేస్తాడు. అతను వాటి కోసం ఏం చేశాడు. ముగ్గురి స్నేహితుల జీవితాలు ఎలా మలుపు తిరిగాయనేదే భైరవం కథ. స్నేహం, లవ్, ఎమోషన్స్ ప్రధాన అంశాలుగా తెరకెక్కిన ఈ సినిమా వంద మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ సాధించటం విశేషం. ఈ చిత్రానికి హరి కె వేదాంతం సినిమాటోగ్రఫర్‌గా, శ్రీ చరణ్ పాకాల సంగీత దర్శకుడిగా, చోటా కె.ప్రసాద్ ఎడిటర్‌గా పని చేశారు. జూలై 18 జీ5లో స్ట్రీమింగ్ అవుతున్న 'భైరవం' చిత్రాన్ని తప్పక చూడండి.

## ఎల్లీ అవ్‌రామ్ చిలిపితనం



ఉత్తరాదిన బుల్లితెర వీక్షకులకు ఎల్లీ అవ్‌రామ్ నిరంతరం ట్రీటిస్తోంది. టెలివిజన్ రియాలిటీ షోలతో బిజీగా ఉన్న ఎల్లీ అవ్‌రామ్ ఇటీవలే ఓ సింగిల్ ఆల్బమ్‌లోను నటించింది. ఇంతలోనే ఎల్లీ తన సోషల్ మీడియా ఫ్యాన్స్ కోసం స్పెషల్ ఫోటోషూట్‌తో దూసుకొచ్చింది. ఈ ఫోటోషూట్ సంథింగ్ స్పెషల్ అనేంతగా అద్భుతమైన ఎక్స్‌ప్రెషన్స్‌తో ఎల్లీ కట్టిపడేసింది. ఇది ఆహ్లాదకరమైన బెడ్ రూమ్‌లో అవ్ రామ్ స్టైలీ రూపాన్ని ఎలివేట్ చేసిన ఫోటో షూట్. పడక గదిలో బెడ్ పై ఎల్లీ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. స్టైలిస్తూ, చిలిపిగా అల్లరిగా, కొంటెగా రకరకాలుగా ముఖ కవలికల్ని మారుస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారుతోంది. చిలిపి అల్లరి ఎల్లీ మనసులు గెలుచుకుంది అంటూ అభిమానులు ఈ ఫోటోషూట్‌ని ప్రశంసిస్తున్నారు. తన తాజా ఆల్బమ్ చందానియా.. ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న ఎల్లీ ఇలా ఫోటోషూట్లతోను అభిమానులకు స్పెషల్ ట్రీటిస్తోంది. ప్రముఖ యూట్యూబర్, కంటెంట్ సృష్టికర్త అయిన ఆశిష్ చంచలా నీతో ఎల్లీ అవ్‌రామ్ ప్రేమలో ఉందంటూ ప్రచారం సాగుతోంది. అతడితో ఎల్లీ అత్యంత సన్నిహితంగా ఉన్న ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. కానీ ఆ తర్వాత ఈ జంట ఓ సింగిల్ ఆల్బమ్ కోసం కలిసి పని చేసారని తెలిసింది. ఇంతకుముందే ఆశిష్ - ఎల్లీ కలిసి తమ మ్యూజిక్ వీడియో క్లిప్‌ను ఇన్‌స్టాలో విడుదల చేయగా వారి మధ్య స్నేహం గురించి నెటిజనుల్లో గుస గుస మొదలైంది. కానీ ఇది కేవలం వృత్తి గతమైన స్నేహం మాత్రమేనని అర్థం చేసుకున్నారు. ఈ జంట నటించిన చందానియా మాస్టర్ ఆఫ్ మెలోడీ ఆల్బమ్‌లో భాగం. దీనిని విశాల్ మిశ్రా పాడారు, మిథూన్ స్వర పరిచారు.

## 'త్రిముఖ' ఐటెం సాంగ్



అఖీరా డ్రీమ్ క్రియేషన్స్ బ్యానర్ పై కృష్ణ మోహన్ మరియు శ్రీవల్లి సమర్పణలో యోగేష్ కల్లే, సన్నీ లియోన్, ఆకృతి అగర్వాల్, మొట్ట రాజేంద్రన్, ప్రవీణ్, ఆశు రెడ్డి, చిత్రం శ్రీను, షకలక శంకర్ ముఖ్య తారాగణం తో రాజేష్ నాయుడు దర్శకత్వంలో డాక్టర్ శ్రీదేవి మద్దాలి మరియు డాక్టర్ రమేష్ మద్దాలి నిర్మాణంలో భారీ అంచనాలతో రాబోతున్న చిత్రం 'త్రిముఖ'. అయితే ఇటీవలే ఈ చిత్రం లోని "గిప్పా గిప్పా" అనే ఐటెం సాంగ్ షూటింగ్ విజయవ ంతంగా పూర్తయింది. యోగేష్ కల్లే, సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ పాట, సినిమా ప్రపంచంలో ట్రేండింగ్ అవటానికి సిద్ధం అవుతుంది. భారీ బడ్జెట్‌తో రూపొందించిన ఈ పాట తెలుగు ప్రేక్షకులకి సరికొత్తగా ఉంటుంది కనుల పండుగగా ఉంటుంది. ఈ పాటలో సన్నీ లియోన్‌తో పాటు సాహితీ దాసరి (పొలిమేర ఫేమ్) మరియు ఆకృతి అగర్వాల్ వంటి అద్భుతమైన నటీమణులు తమ అందచందాలతో అద్భుతమైన డాన్స్ తో ప్రేక్షకులను రంజింప చేస్తారు. సన్నీ లియోన్‌తో పాటు 10 మందికి పైగా సినీ ప్రముఖులు నృత్యం చేయడంతో ఇది ఒక స్టార్-డస్టడ్ ఎక్స్‌ట్రావగాంజాగా మారింది. నిర్మాతలు ఈ నెల చివర్లో అధికారిక విడుదల తేదీని ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారు, మరియు 'త్రిముఖ' త్వరలోనే థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధం అవుతుంది.

## కోట శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన డా. మంచు మోహన్ బాబు

టాలీవుడ్ సీనియర్ నటుడు స్వర్గీయ కోట శ్రీనివాసరావు కుటుంబాన్ని డా. మంచు మోహన్ బాబు పరామర్శించారు. కోట శ్రీనివాసరావుతో తనకున్న అనుబంధాన్ని, ఆత్మీయతను, నాటి రోజుల్ని తలుచుకున్నారు. ఆయన అకాల మరణం చెందిన రోజున తాను హైదరాబాద్‌లో లేను అని మోహన్ బాబు తెలిపారు. అందుకే ఈ రోజు ఇలా ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చానని అన్నారు. ఈ మేరకు డా. ఎం. మోహన్ బాబు గారు మీడియాతో మాట్లాడుతూ..లి 'కోట శ్రీనివాసరావు నాకు అత్యంత ఆప్తుడు. ఆయన అకాల మరణం రోజు నేను హైదరాబాద్‌లో లేను. ఆయన మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. కన్నప్ప రిలీజ్ రోజు ఫోన్ చేసి.. సినిమా చాలా బాగుంది.. విష్ణుకు మంచి పేరు వచ్చింది అని నాతో చెప్పారు. 1987 సంవత్సరంలో "వీరప్రతాప్" అనే సినిమాలో మాంత్రికుడుగా మెయిన్ విలన్‌గా నా బ్యానర్‌లో అవకాశం ఇచ్చాను. మా బ్యానర్‌లో, బయట బ్యానర్‌లలో మేం కలిసి చాలా సినిమాల్లో నటించాం. ఏ పాత్రనైనా అవలీలగా పోషించగలిగిన గొప్ప నటుడు కోట. విలన్‌గా, కమెడియన్‌గా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా డిఫరెంట్ టైప్ ఆఫ్ మాడ్యులేషన్‌లో ఏ డైలాగ్ అయినా చెప్పగలిగే గొప్ప నటుడు. కోట శ్రీనివాసరావు మా ఫ్యామిలీకి అత్యంత సన్నిహితులు. ఆయన మరణం నా కుటుంబానికే కాకుండా సినిమా పరిశ్రమకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి, వారి కుటుంబానికి మనశ్శాంతి కలగాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044